
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 179, పేజీలు :12 వెల : 6.50

అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ముందడుగు 5లో

నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి బృందం

# వరద బాధితులకు పూర్తి సాయం



## ముంపు ప్రాంతాల వారిని సురక్షితంగా తరలింపు

## కచ్చా ఇళ్లు దెబ్బతింటే రూ.10 వేలు

## సహాయక చర్యలకు రూ.12 కోట్లు: సిఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గోదావరి,కృష్ణా నదులకు భారీ వచ్చిన చేరుతున్న వరదలు వచ్చిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎంజగన్మోహనరెడ్డి ఆదేశించారు.తీవ్ర వర్షాలు, వరదలతో ప్రభావితమైన గోదావరి జిల్లాలకు అత్యవసర సహాయక చర్యలు నిమిత్తం రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాకు రూ.మూడు కోట్లు చొప్పున, పశ్చిమగోదావరికి రూ.రెండుకోట్లు, తూర్పుగోదావరి జిల్లాకు రూ.కోటి కేటాయించామన్నారు. సహాయక చర్యలు నిమిత్తం ఈ నిధులు కేటా యించినట్లు తెలిపారు.గోదావరి నదితో పాటు, కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతున్నందున ఆ తీరవాసులను విషయంలో పూర్తి శ్రద్దను పెట్టాలన్నారు. వరదల వలన ప్రాణనష్టం జరుగకూడదన్నారు. ఎక్కడిక్కడి అక్కడ ఆశ్రిత ప్రాంతాలను ఏర్పాటు చేసి,అన్ని సదుపాయాలు బాధితులకు కల్పించాలన్నారు. భారీ వర్షాలు,ప్రభావిత జిల్లాల్లో తాజా పరిస్థితులపైన,అధికారులు తీసుకుంటున్న సహాయక చర్యలపైన సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో వర్చువల్ విధానంలో అన్ని జిల్లా కలెక్టరులతో సమీక్షలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల వరద పరిస్థితులను,వానలకు దెబ్బతిన్న రోడ్లు,పొలాలు,ఇతర ఆస్తినష్టం వివరాలు తెలుసుకుంటున్నారరు.గోదావరి వరదల విషయంలో అప్రమత్తంగా ఉండాలనాన్నరు.దాదాపు 15లక్షలకుపైగా కూసెక్కుల నీరు నదిలో చేరుతున్నందున లోతట్టు గ్రామాలకు ముంపు అవకాశం ఉన్నందున వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అధికారులు అంత బాధ్యతగా బాధితులకు రక్షణ కల్పించాలన్నారు. ఎన్టీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయన్నారు.లైన్ డిపార్ట్‌మెంట్లు ప్రత్యామ్నాయాలతో సిద్దంగా ఉండాలన్నారు.కంట్రోల్ రూమ్స సమర్థవంతంగా పనిచేయాలన్నారు.ఇవి 24గంటలు పనిచేయాలన్నారు.ముంపు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలను సురక్షితంగా తరలించాలన్నారు.సహాయక శిబిరాల్లో మంచి నీరు, మంచి ఆహారం,ఇతర సౌకర్యాలతో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బాధితుల పట్ల మావనతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.సహాయక శిబిరాల్లో ఆరోగ్యకార్యకర్తలు అన్ని మందులతో సిద్దంగా ఉండి వైద్యసేవలు అందించాలన్నారు.ప్రతి విలేజీ క్లినిక్,పీహెచ్‌సీ.సీహెచ్‌సీల్లో అన్ని మందులు ఉండాలన్నారు.నిత్యావసర సరుకులు సంబంధించి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన సరుకులు నిల్వ ఉంచేలా చూసుకోవాలన్నారు.పారిశుద్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కరెంటు సరఫరాకు అంతరాయం వచ్చిన నేపథ్యంలో అత్యవసర సర్వీసులు నడిచేందుకు వీలుగా జనరేటర్లను అందుబాటులో ఉంచుకొండి,మంచినీటి కోసం ట్యాంకర్లును సిద్దం చేసుకోవాలన్నారు.శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు,ఇరిగేషన్ కాల్వలు ఎక్కడ బలహీనంగా గమనించి వాటిని ≫2

## వర్షాలు తగ్గుముఖం

### పలు జిల్లాల్లో పొడి వాతావరణం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటంతో ఏపీలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం రాష్ట్రంలో పలుజిల్లాల్లో పొడి వాతావరణం నెలకొంది.అక్కడక్కడ తెలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.విజయవాడ(అమరావతి) వాతావరణం కేంద్రం తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఉత్తరాంధ్రకు అనుకుని దక్షిణ ఒడిశా, దాని పొరుగు ప్రాంతాలపై విస్తరించిన అల్పపీడనం క్రమంగా బలహీనపడుతుంది.ఇది ప్రస్తుతందక్షిణ ఒడిశా,దానికి అనుకుని ఉన్న ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రీకృతమైంది.దీని ప్రభావంతో తేలికపాటి వానలు పడే అవకాశాలున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రాష్ట్రంలో క్రమంగా వాగులు,వంకలు,ఉపనదులు నిండుగా ప్రవహిస్తున్నా,వరద ఉధృతి బాగా తగ్గాయి. గత ఐదురోజుల పాటు కురిసిన వర్షాలకు గోదావరినది సమీప ప్రజలు ఇబ్బందులు పడ్డారు,బహ్యాప్రపంచంతో సంబంధాలు లేని స్థితిలో కొన్ని గ్రామాలు జలదిగ్బంధనమయ్యాయి. క్రమంలో ఆ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎన్టీఆర్, కృష్ణా, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదా వరి,ఏలూరు,కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 42 మండలాల్లో పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.వర్షాలు తగ్గుముఖం పట్టి,వరద నీరు తీసివేయడంతోఈ గ్రామాలకు తిరిగి సంబంధాలను పునరుద్దరిచే ప్రయత్నాలను ఈ గ్రామాలకు విద్యుత్తు సరఫరాను పునరుద్దరించే ప్రయత్నం ≫2



శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌చే ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

### ఘనంగా సన్మానించిన సిఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజే)గా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేసారు. విజయవాడలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి ముందు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.ప్రమాణం చేసిన అనంతరం జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ బాధ్యతల పత్రాలపై సంతకం చేసారు. ఆపై సీఎం జగన్ నూతన సీజెగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చం ద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, హోంమంత్రి తానేటి వనిత, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషన్‌రాజు,డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం హైటీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లతో జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రత్యేకంగా ముచ్చటించారు,ఏపీ హైకోర్టు నూతన సిజెగా బాధ్యతలను స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ జమ్మూ కాశ్మీరుకు చెందిన వారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సీజెగా ఏపీ హైకోర్టుకు వచ్చారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ ఠాకేర్‌కు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ తమ్ముడు.ఆయన 1964 ఏప్రిల్ 25న జన్మించారు.1989 అక్టోబరు 18న ఢిల్లీ జమ్ము కాశ్మీరు బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.2011లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు.2013 మార్చి8న జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.2022 జూన్10న బాంబే హైకోర్టుకు బదిలీ అయ్యారు. అక్కడ ఆయన సేవలను అందించారు. ఏపీ హైకోర్టులో నిబంధనలను అనుసరించి 37మంది న్యాయమూర్తులుఉండవచ్చు.సీజెగాజస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాగూర్ రాకతో న్యాయమూర్తుల ≫2



అయితవరం వద్ద రోడ్డుపైకి మున్నేరు వరద చేరిన కారణంగా నిలిచిన రాకపోకలు

# జాతీయ రహదారిపై ఇంకా వరద

### హైదరాబాద్-విజయవాడ నడుమ నిలిచిన వాహనాల రాకపోకలు

### నందిగామశివారు అయితవరం వద్ద బారులు తీరిన వాహనాలు

**విజయవాడ,జూలై28, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ,హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు రెండురోజులుగా నిలిచిపోయాయి.మున్నేరు జాతీయరహదారిపై పొంగి ప్రవహించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.ఎగువ ప్రాంతాలను భారీగా వస్తున్న వాన నీటితో కృష్ణ ఉపనది మున్నేరు ఉప్పొంగుతుంది. మున్నేరు వరద ఉధృతిభారీగా పెరిగడంతో ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ఈ ప్రాంతంలో మున్నేరు పొంగేంత వర్షాలు లేనప్పటికి ఎగువ ప్రాంతాల్లో వానలకు ఉపనదికి నీటి వెల్లువగా భారీగా వస్తుంది.వత్సవాయి.పెనుగంచిప్రోలు,నందిగామల దగ్గర మున్నేరు వరద ఉధృతి అధికంగా ఉంది.నిన్న వరద ఉధృతి తగ్గుతుందనుకుంటున్న నేపథ్యంలో మధ్యాహ్నం నుంచి వరద ఉధృతి బాగా పెరిగింది. కీసర దగ్గర వంతెన దిగువన భారీగా వరద నీరు చేరి,కృష్ణానది వైపుకు వెళ్తుతుంది.మున్నేరు వరద అంతంతకు పెరిగి అయితవరం వద్ద వరద నీరు మూడు అడుగులకుపైగా ప్రవహిస్తుంది.సమీప పంటపొలాలు ముంపునకు గురయ్యాయి.ఈ క్రమంలో ప్రమాదాన్ని పసిగట్టిన ఇరిగే షన్ అధికారులు,జిల్లా కలెక్టరు ఆదేశాలను అనుసరించి దిగువన ప్రకాశం బ్యారేజీ వద్ద ≫2

# ఆధ్యాత్మిక నగరానికి వరద ముప్పు తప్పదా?



## ఆక్రమణల్లో కాలువలు, గుంటల్లో కాలనీలు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురిస్తే తిరుపతిలో వరదనీరు ప్రవహించలేని దుస్థితి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త.ప్లాస్టిక్ కవర్లతో ప్రధాన మురికికాలువలు పేరుకుపోవడం, కాలనీల్లో మురికినీటి కాల్వలు చాలావరకు వెడల్పులేకపోవడం వంటి ప్రధాన సమస్యలు నేటికీ ఎదురవుతున్నాయి. కుచించికుపోయినకాల్వలు, ప్లాస్టిక్‌తో పేరుకుపోయిన కాల్వలతో ప్రమాదం తప్పదనే సంకేతాలు,హెచ్చరికలు ఉన్నాయి. ఈ విషయం ఇప్పుడు అటు నగరవాసులను, ఇటు నగరపాలక అధికారులను కలవరపరుస్తోంది. తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ నగరంలో వరదలకు నీరు రోడ్లపై మనిషిలోతులో నిల్వతో ఇళ్ళన్నీ నీళ్ళలోనే ఉండటం వింటున్నాం. ఈ నేపథ్యంలో తిరుపతిపుణ్యక్షేత్రంలో కూడా వరదనీటితో ముప్పు తప్పదనే ఆందోళన సీనియర్ సిటిజన్లు, పర్యావరణ ≫2

## వరదలకు భారీగా పంట నష్టం


2లో

## 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి

### రివర్స్ పోకడలతో 'పోలవరం' సర్వనాశనం

### ముంపు బాధితులను ముంచేసిన ప్రభుత్వం

### మీడియా సమావేశంలో చంద్రబాబు ధ్వజం



**అమరావతి, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలు, రివర్స్ పోకడల కారణంగా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సర్వనాశనం అయ్యిందని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు జగనే శని అని ఆయన ఆరోపించారు. రివర్స్ టెండర్లు అంటూ ప్రాజెక్టులను, రాష్ట్రాని రివర్స్ చేశారని చంద్రబాబు మండిపడ్డారు.శుక్రవారం పార్టీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవటానికి జగన్ మూర్ఖపు నిర్ణయాలే కారణమని, రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను అన్ని వ్యవస్థలు తప్పుపట్టాయని ఆధారాలతో సహా వివరిం చారు. పోలవరం విధ్వంసంపై మా ప్రశ్నలకు ఎదురుదాడి చేయటం కాదని, సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టు రూ.11,537 కోట్లు ఖర్చు చేస్తే, వైకాపా ప్రభుత్వం రూ.4611 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. ప్రతిపక్ష నేతగా పోలవరం ముంపు బాధితులకు పరిహారంపై ప్రగల్బాలు పలికిన జగన్ నేడు ముందపు బాధితులను ముంచేశారని మండిపడ్డారు. నదుల నుసంధానంతో రాష్ట్రం మెడలో మణిహారం వేద్దాం అని తాను భావిస్తే ఆ కలను జగన్ నాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో నాటి నుంచి నేటి వరకు జరిగిన సంఘటనలను, ప్రోగ్రెస్‌ను చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2020కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టు ఎందుకు ఆలస్యం అవుతోంది.. సాంకేతికంగా జరిగిన తప్పులకు కారకులు ఎవరు.. ≫2





హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను సన్మానిస్తున్న సీఎం జగన్

# హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

>>సంఖ్య 28కి చేరింది. ఏపీ హైకోర్టు సిజెగా వ్యవహరించిన ప్రశాంతకుమార్ మిశ్రా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన స్థానంలో యాక్టింగ్ సిజెగా నిన్నటి వరకు ఆకుల వెంకట శేషసాయి వ్యవహరించారు. పూర్తిస్థాయి సిజెగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేటి నుంచి వ్యవహరిస్తారు.

# వరద బాధితులకు పూర్తి సాయం

>>పటిష్టం చేయాలన్నారు. వరద కారణంగా జరిగే నష్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. నది తీరాల్లో, ముంపు ప్రాంతాల్లో పడవలు అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయంలో ప్రకృతి విపత్తుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. కృష్ణానది వరద విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్నేరు వరద ఉధృతి జాతీయ రహదారిపై ఏర్పడిన పరిస్థితులపై అధికారులు తీవ్ర స్థాయిలో స్పందించాలన్నారు. మున్నేటి తీరంలోని కంచల గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అవసరాన్ని అనుసరించి తరలించాలన్నారు. కృష్ణానది తీర ప్రాంతాలను అప్రమత్తం చేయాలన్నారు. గోదావరి, కృష్ణా వరద ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు, వారికి నిత్యావసర వస్తువులు, ఆర్థికసహకారాన్ని అందించాలని సీఎం జగన్ ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను అవసరమైతే హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ ఆదేశించారు. నిత్యావసరాలు అందరికీ అందజేయాలన్నారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇళ్ళుఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు వెళ్ళి పంపించాలన్నారు. అవసరం అనుకుంటే పరిస్థితిని అంచనా వేసుకొని మిగిలిన ప్రజలను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ తెలిపారు. సహాయ శిబిరాలనుంచి తిరిగిఇళ్ళకు పంపించేటప్పుడు కుటుంబానికి రూ. 2వేలు, వ్యక్తులైతే వారికి రూ. 1000లు ఇవ్వాలన్నారు. కచ్చా ఇళ్ల విషయంలో కలెక్టర్లు మానవీయ దృక్పథంతో ఉండాలన్నారు. కచ్చా ఇళ్ళు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 10వేలు ఇవ్వాలన్నారు. హోంమం త్రి తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, టీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి, సాయి ప్రసాద్, పురపాల పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై. శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ ఎస్‌సీఎస్ గోపాలకృష్ణదివ్వేది, ఇంధనశాఖ ఎస్‌సీఎస్ కె, విజయానంద్, పౌరసరఫరాల కమిషనర్ హెచ్, అరుణ్‌కుమార్, అండ్అండ్‌బీ కార్యదర్శిసీఎస్ ప్రధ్యుమ్న తదితరులుసమావేశంలో పాల్గొన్నారు.

# 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి

>>ప్రాజెక్టు విషయంలో జగన్ ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలతో నష్టాలు జరిగాయని వివరిస్తూ ప్రభుత్వాన్నిప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల తరతరాల ఆకాంక్ష పోలవరం అని అన్నారు. బ్రిటీష్ పాలకులు 1941లో పోలవరం నిర్మాణంపై ఆలోచన చేశారని అన్నారు. ఎక్కువ ఖర్చు అవుతుందని కొన్ని కారణాలతో విరమించుకున్నారని అన్నారు. దేశంలోని పుణ్య నదుల్లో పవిత్ర గోదావరి ముఖ్యమైందని, గంగా, కావేరి అనుసంధానంతో దేశానికి మంచి జరుగుతుందని వాజ్‌పేయ్ ప్రభుత్వానికి చెప్పానని అన్నారు. దానిపై ఎన్డీఏ ప్రభుత్వం సురేష్ ప్రభు అధ్యక్షతలో ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసిందన్నారు. ఏ పైనా శ్రద్ధ పెట్టివేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేయాలన్న ప్రగాఢ ఆకాంక్షతోనే పోలవరం నిర్మాణానికి సిద్ధపడ్డానని అన్నారు. అలాంటి ప్రాజెక్టును దుర్మార్గులు అహంకారంతో చేజేతులా నాశనం చేశారన్నారు.. 194 టీఎంసీల నీటి సామర్థ్యంతో పోలవరం నిర్మాణం మొదలు పెట్టామన్నారు. మరో 200 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 28.50 లక్షల మంది జనాభాకు మంచినీరు అందుతుందన్నారు. 23.50 లక్షల ఎకరాలను ఆయకట్టును స్థిరీకరించవచ్చన్నారు. 960 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలకు సమృద్ధిగా నీరు అందించటంతోపాటు, వాటర్ టూరిజం, అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లకు నీళ్లు అందించవచ్చన్నారు. ఎపికి పోలవరం లైఫ్‌లైన్‌ని.. పెద్దఆస్తి అన్నారు. 5కోట్లప్రజల కలని ఆకల సాకార మయ్యే వేళ దుర్మార్గుల చేతిలో బలైపోయిందని అన్నారు.

**టిడిపి హయాంలోనే పోలవరం పురోగతి:** తాను సిఎం అవుతూనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆలోచించానని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని కలిసి ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత కీలమైన 7 ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఎపిలో కలపాలని కేంద్రప్రభుత్వాన్నికోరారని అన్నారు. ఆ 7 మండలాలు రాకపోతే ప్రాజెక్టు పూర్తికాదని, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయలేను అని భావించానని అన్నారు. అందుకే ముంపు మండలాలను విలీనం చేస్తే తప్ప సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనని చెప్పానన్నారు. 7 మండలాలను ఎపిలో కలుపుతూ ఆర్డినెన్స్ జారీచేశారన్నారు. తెదేపా చిత్తశుద్ధికి, ఎన్డీఏ సహకారానికి ఇదే నిదర్శనమన్నారు. పాలనా పగ్గాలు చేపట్టాక అనేక సమస్యలున్నాయని, కానీ వాటిని అధిగమించి ప్రాజెక్టు పనులను 72శాతం పూర్తిచేశామన్నారు. రూ. 11,537 కోట్లు ఖర్చుపెట్టామన్నారు. డిపిఆర్ -2 రూ. 55,548 కోట్లకు సాంకేతిక కమిటీ ఆమోదం పొందేలా చేశామన్నారు. నెలకు రెండు పర్యాయాలు ప్రాజెక్టును తాను సందర్శించానని అన్నారు.

**వైఎస్ నిర్వాకంతో ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యం:** 2004లోరాజశేఖర్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రాజెక్టు నిర్మాణ పనులను మధుకాన్, శీనయ్య అండ్ కంపెనీకి కట్టబెట్టారని, 2009లో రెండు సంస్థల్ని రద్దు చేశారని, ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులు నిర్లక్ష్యం చేశారన్నారు.. కేవలం కాలువల తవ్వకంపై దృష్టిపెట్టారన్నారు. రైతులకు, నిర్వాసితులకు రూపాయి పరిహారం ఇవ్వలేదన్నారు. పొరుగు రాష్ట్రాలతో ఏర్పడ్డ వివాదాలను పరిష్కరించలేదన్నారు. 2004 నుంచి 2014 వరకు కేవలం 5శాతం పనులే జరిగాయన్నారు.

**జగన్ అడుగుపెట్టాక పోలవరంకు దుర్గతి:** ఈ సిఎం వచ్చీరాగానే రివర్స్ టెండరింగ్ అంటూ ప్రాజెక్టు వ్యయం తగ్గిస్తానని ఇన్ని వందల కోట్లు తగ్గాయని ప్రగల్భాలు పలికారని, అలా చేయవద్దని చెప్పినా వినలేదన్నారు.. పాత అనుభవాలను దృష్టిలోపెట్టుకుని ఆలోచించాలని చెప్పినా ఖాతరు చేయకుండా, మూర్ఖత్వంతో ముందుకెళ్లారని అన్నారు. పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని మార్చవద్దని 2019 ఆగస్టు 13న పోలవరం ప్రాజెక్టు అథారిటీ పిపిఏ చెప్పిందన్నారు. 2009లో వైఎస్ కాంట్రాక్టు సంస్థను మార్చటం వల్ల పనులు నిలిచిపోయాయని చెప్పిం దన్నారు. చివరకు ఒక దుర్మార్గుడి మూర్ఖత్వానికి పోలవరం బలైందన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వచ్చి చేరుతున్న వరద

**విజయవాడ, జూలై28, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. బ్యారేజ్ వద్ద 12 అడుగుల నీటి మట్టాన్ని నిలువ చేస్తూ అదనపు నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు, డెల్టా కాలువలకు పూర్తిగా నీటి సరఫరాని అధికారులు నిలిపివేసారు. అధికారులు ప్రకాశం బ్యారేజీ 50 గేట్లు ఆరు అడుగులు మేరకు ఎత్తివేసారు. 20గేట్లను 5 అడుగులు మేరకు ఎత్తి 2,50,000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసారు. ప్రకాశం బ్యారేజీ దిగువన ఉన్న లంకభూములను నదీ పరివాహక ప్రాంత అధికారులను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి నీరు విడుదలవుతున్న నేపథ్యంలో దిగువ లోతట్టు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం భద్రతా చర్యలు తీసుకుంది. ఇక కృష్ణా నది ఉప నది మున్నేరు వరద పెరుగుతూనే ఉందని సీడబ్ల్యుసీ అధికారులు తెలిపారు. కృష్ణకు వరద వస్తున్న నేపథ్యంలో నదీ ఘాట్‌ల్లోకి ప్రజలను అనుమతించడం లేదు. భవానీ ఐ ల్యాండ్‌కు పర్యాటకులను అనుమతించడం లేదు. కృష్ణనది బ్యారేజీ ఎగువన ఏటూరు, కోడవటికల్లు, కాసర బాదా, రామన్నపేట సమీపంలో పొంగి ప్రవహిస్తుంది. ఈ తీరాలకు ప్రజలను అనుమతించడంలేదు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 823175
2nd Prize Rs.7000/- 38328
3rd Prize Rs.3500/-
08301 08880 24614 29641 42396
44076 47962 55208 85482 99151
4th Prize Rs.200/-
1543 1833 1990 2382 6559 6577 6662
7421 8552 8949
5th Prize Rs.100/-
3356 3652 4863 5152 5439 6721 8056
9134 9382 9444
6th Prize Rs.50/-
0098 1704 2435 5053 6278 7852 9152
0228 1791 2573 5261 6289 7980 9164
0247 1804 2577 5391 6536 8019 9494
0274 1831 2701 5495 6805 8037 9521
0550 1877 2989 5506 6822 8050 9597
0566 1883 3097 5626 6831 8213 9721
0638 1959 3147 5759 6951 8262 9746
0648 2004 3998 5764 6957 8420 9974
0652 2050 4125 5812 7075 8465 9982
0895 2124 4141 5883 7250 8486 9998
0909 2175 4166 5939 7362 8488
1013 2177 4335 5990 7375 8513
1073 2304 4439 6003 7467 8699
1398 2320 4492 6046 7725 8963
1650 2370 4892 6132 7832 9147

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 184759
2nd Prize Rs.7000/- 27162
3rd Prize Rs.3500/-
00108 05405 09952 34206 41698
53620 63421 63832 70640 82930
4th Prize Rs.200/-
0027 1801 2099 4287 4625 6037 7496
8309 8966 9695
5th Prize Rs.100/-
0002 1453 1745 2533 4533 5387 6969
7328 7406 7579
6th Prize Rs.50/-
0001 1105 3130 4860 5860 7172 9397
0082 1146 3290 4862 5921 7295 9428
0208 1158 3365 4871 6019 7653 9429
0256 1180 3430 4873 6085 7744 9465
0337 1230 3674 4894 6201 7789 9488
0411 1324 3810 4939 6205 7945 9585
0659 1436 3983 5136 6288 7976 9689
0786 1489 4149 5154 6459 8095 9691
0788 1531 4214 5170 6518 8428 9751
0789 1533 4217 5307 6548 8600 9886
0923 1908 4239 5325 6773 8812
0930 2536 4340 5379 6852 8983
1035 2665 4366 5428 6869 9064
1040 2969 4391 5489 6925 9344
1066 3071 4580 5711 7054 9345

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 549131
2nd Prize Rs.7000/- 52416
3rd Prize Rs.3500/-
12902 31568 31852 45671 48867
56686 56986 57036 64571 97153
4th Prize Rs.200/-
0267 0316 2145 3532 3808 7233 7490
7983 8088 9890
5th Prize Rs.100/-
0585 1514 1565 2150 3451 3466 3685
8569 9566 9923
6th Prize Rs.50/-
0182 1622 3048 4961 6285 7511 9040
0201 1650 3235 5102 6347 7574 9086
0362 1676 3385 5149 6370 7658 9127
0381 1928 3519 5368 6551 7682 9198
0392 2280 3783 5442 6591 7707 9319
0402 2303 3809 5545 6810 7744 9324
0588 2365 3896 5622 6881 7771 9462
0752 2443 4092 5674 6888 7945 9500
0809 2500 4272 5930 6910 7981 9662
1043 2580 4474 5976 6983 8072 9700
1095 2652 4737 6093 7015 8157
1262 2666 4766 6112 7033 8458
1271 2842 4807 6133 7120 8472
1455 2876 4880 6235 7279 8486
1605 2998 4919 6242 7439 8645

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 722786
2nd Prize Rs.7000/- 86702
3rd Prize Rs.3500/-
26489 36133 50955 51186 60111
66026 83502 87847 88743 98580
4th Prize Rs.200/-
0659 1188 1213 2909 3941 4746 6902
6934 7360 7619
5th Prize Rs.100/-
0091 0261 0292 2014 2361 3202 5871
5923 8776 9784
6th Prize Rs.50/-
0274 1130 2602 4546 5846 6987 8835
0328 1144 2661 4654 6003 7158 9176
0339 1236 2683 4698 6164 7187 9309
0419 1326 2740 4721 6169 7588 9347
0424 1387 2795 4836 6188 7668 9379
0538 1436 2821 4861 6252 7903 9540
0540 1503 2970 4907 6311 8000 9626
0550 1722 3099 5088 6390 8041 9840
0601 1852 3233 5313 6391 8142 9900
0610 1904 3273 5426 6484 8305 9917
0644 2088 3338 5482 6545 8499
0762 2111 3392 5655 6564 8508
1032 2330 3473 5666 6688 8710
1058 2416 3527 5687 6771 8734
1067 2583 3530 5712 6954 8811

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 239540
2nd Prize Rs.7000/- 91846
3rd Prize Rs.3500/-
05728 08343 29840 57515 60485
71705 72004 78530 98936 99370
4th Prize Rs.200/-
0458 1763 2778 3171 3855 5304 6355
6777 9065 9492
5th Prize Rs.100/-
0079 1417 1505 3632 4061 5460 6274
6723 8814 9132
6th Prize Rs.50/-
0054 1166 2492 4671 6205 7755 9283
0069 1320 2516 4706 6250 7872 9387
0178 1539 2634 4717 6276 7899 9445
0250 1810 2876 5311 6788 8183 9528
0432 1910 2990 5343 6849 8202 9694
0532 1928 3279 5350 6897 8223 9701
0594 2073 3483 5445 6941 8327 9716
0628 2093 3666 5566 6958 8407 9908
0631 2166 3727 5698 7000 8646 9926
0690 2251 3777 5705 7027 8647 9956
0725 2264 3899 5724 7306 8669
0760 2312 4082 5856 7326 8681
0787 2320 4091 5929 7410 8761
0975 2417 4284 5999 7620 8941
1022 2474 4542 6043 7668 9280

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 718462
2nd Prize Rs.7000/- 41687
3rd Prize Rs.3500/-
05850 12722 20427 36060 47748
49239 55203 69884 78309 91881
4th Prize Rs.200/-
3475 3668 5405 6054 6428 8206 9423
9524 9939 9963
5th Prize Rs.100/-
0797 2931 3205 4270 5189 5767 7151
7240 7270 8023
6th Prize Rs.50/-
0185 1783 3584 4920 6332 7500 8977
0248 1835 3594 5122 6338 7611 9402
0293 1886 3748 5523 6452 7676 9417
0548 2226 3795 5534 6586 7693 9565
0609 2232 3963 5695 7005 7826 9609
0772 2466 4314 5714 7070 8178 9653
1124 2498 4324 5787 7079 8275 9843
1141 2607 4325 5912 7101 8298 9845
1144 2794 4335 5920 7105 8342 9897
1199 2913 4355 5963 7334 8474 9907
1262 3016 4446 5970 7342 8605
1354 3021 4578 6092 7351 8742
1423 3262 4598 6122 7359 8752
1759 3374 4762 6237 7434 8901
1774 3540 4869 6250 7445 8909

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234773
2nd Prize Rs.7000/- 36688
3rd Prize Rs.3500/-
00941 26013 31367 63247 72045
73120 73592 74438 76008 93318
4th Prize Rs.200/-
1814 2054 2157 2396 2406 3562 4728
8663 9324 9651
5th Prize Rs.100/-
0329 1869 2737 3630 4167 5417 6595
8686 8908 8952
6th Prize Rs.50/-
0012 1808 3522 5264 6672 7888 9474
0177 1972 3633 5299 6739 7900 9490
0193 2131 3684 5330 6797 8134 9507
0281 2236 3875 5409 6821 8167 9523
0325 2282 3916 5424 6831 8178 9602
0452 2332 3977 5449 7106 8191 9655
0515 2415 4014 5602 7157 8214 9717
0548 2474 4119 5692 7158 8318 9847
0593 2823 4544 5964 7303 8366 9953
0902 3018 4626 6025 7622 8402 9995
0925 3111 4713 6267 7716 8455
0928 3281 4826 6356 7766 8462
1015 3322 4834 6508 7810 8512
1446 3343 5074 6587 7816 9064
1795 3446 5220 6629 7825 9326

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 435281
2nd Prize Rs.7000/- 77619
3rd Prize Rs.3500/-
08416 08778 14145 20401 40771
48612 48827 77153 84852 88087
4th Prize Rs.200/-
0527 0967 1841 2252 3273 5975 7535
7752 8321 9529
5th Prize Rs.100/-
2467 3041 3100 4771 7159 7706 8016
8175 8511 8639
6th Prize Rs.50/-
0067 1865 3634 5464 6586 7644 9337
0220 1981 3688 5685 6612 7739 9375
0308 2053 3790 5824 6694 7741 9415
0341 2185 3857 5878 6789 7884 9530
0614 2619 3938 5976 6885 8079 9669
0646 2660 3948 6032 7053 8134 9708
0703 2673 3993 6047 7200 8487 9732
0810 2794 4119 6195 7292 8503 9750
0858 2809 4340 6328 7313 8600 9974
0948 2871 4364 6357 7324 8872 9990
1210 2948 4432 6406 7423 8894
1397 2962 4435 6417 7437 9066
1527 3130 4887 6428 7443 9173
1542 3164 4916 6479 7568 9185
1633 3411 5187 6559 7616 9203

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 923182
2nd Prize Rs.7000/- 63890
3rd Prize Rs.3500/-
02123 03840 05363 31997 37086
46188 49335 52180 79670 96632
4th Prize Rs.200/-
0002 0309 1246 2311 2578 2980 4878
5361 7631 8818
5th Prize Rs.100/-
1268 2103 2171 3005 5278 6463 8682
9114 9794 9942
6th Prize Rs.50/-
0182 1897 3441 4843 6243 7138 8578
0218 2048 3473 4849 6288 7246 8690
0348 2072 3508 4856 6301 7313 8788
0377 2114 3767 4953 6327 7609 9104
0434 2152 3883 5105 6426 7667 9192
0521 2419 3886 5122 6477 7781 9403
0649 2435 4040 5126 6619 7874 9701
0823 2662 4167 5189 6729 7912 9737
0895 2885 4229 5198 6742 7913 9759
1169 3000 4379 5337 6777 7988 9937
1213 3013 4435 5613 6791 8069
1257 3027 4575 5727 6836 8252
1375 3076 4581 5891 6879 8354
1766 3159 4748 5972 6889 8446
1892 3287 4827 6073 6890 8501

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 134848
2nd Prize Rs.7000/- 74427
3rd Prize Rs.3500/-
29012 29721 31368 34867 74046
74481 88533 90615 90724 96703
4th Prize Rs.200/-
1638 3501 3607 5527 6337 6494 7116
8490 8934 9340
5th Prize Rs.100/-
1361 1819 2631 3872 4328 5769 6947
7308 9149 9937
6th Prize Rs.50/-
0016 1859 4106 5390 6566 7829 8833
0050 1936 4433 5478 6606 7840 8899
0131 2493 4491 5524 6734 7907 9018
0252 2754 4584 5568 6795 7985 9141
0678 3050 4586 5811 6942 7996 9297
0737 3165 4658 5827 6968 8147 9432
0758 3245 4668 5877 7128 8157 9475
0777 3284 4702 5910 7145 8322 9542
0853 3333 4752 5933 7197 8328 9555
1136 3379 4799 5945 7276 8458 9846
1400 3672 4919 6189 7288 8539
1658 3769 4975 6213 7362 8568
1776 3818 4989 6326 7465 8741
1790 3820 5057 6401 7593 8750
1834 3863 5210 6565 7804 8816

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 139834
2nd Prize Rs.7000/- 52802
3rd Prize Rs.3500/-
17922 28286 39134 41431 52318
63606 74641 74988 85531 96609
4th Prize Rs.200/-
0562 1705 2058 2132 2444 3102 5623
5766 7508 9239
5th Prize Rs.100/-
0710 1385 2305 4547 5373 6011 7082
7188 8397 8931
6th Prize Rs.50/-
0021 2304 2795 4575 5359 7110 8792
0260 2348 2980 4618 5540 7135 8802
0606 2363 2987 4671 5611 7173 8868
0624 2371 3376 4691 5645 7251 9458
0941 2390 3552 4849 5704 7493 9742
0960 2397 3661 4873 5723 7533 9787
1067 2399 3664 4878 5956 7816 9864
1093 2428 3738 4891 6009 7866 9900
1096 2476 3812 4966 6041 7973 9996
1283 2496 4007 4982 6497 7999 9997
1367 2522 4022 5045 6600 8094
1499 2544 4027 5093 6767 8157
1919 2607 4090 5174 6932 8242
1978 2644 4128 5322 7005 8412
1993 2656 4330 5331 7064 8580

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 816137
2nd Prize Rs.7000/- 62287
3rd Prize Rs.3500/-
16771 27529 27867 38717 49149
49681 62830 73962 84364 95496
4th Prize Rs.200/-
0420 1622 2046 2452 2496 5013 6874
6975 9483 9682
5th Prize Rs.100/-
0117 0516 1082 4013 4679 4725 6597
8260 9396 9433
6th Prize Rs.50/-
0074 2176 3419 4636 6024 8111 9111
0083 2316 3441 4683 6221 8115 9127
0088 2619 3533 4767 6310 8185 9244
0317 2638 3624 4878 6366 8190 9452
0359 2685 3897 4923 6405 8213 9462
0900 2700 3905 4926 6472 8285 9563
1027 2762 3946 5128 6608 8456 9679
1052 2767 4092 5228 6663 8493 9764
1078 2863 4125 5280 6691 8555 9836
1251 3003 4281 5329 6847 8589 9964
1295 3066 4320 5487 6891 8625
1460 3134 4345 5570 7084 8664
1581 3142 4402 5692 7102 8700
2098 3226 4423 5845 7581 8720
2164 3415 4463 6004 7635 8975



నందిగామ శివారుల్లో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై పొంగి ప్రవహిస్తున్న మున్నేరు

# జాతీయ రహదారిపై ఇంకా వరద

>> కృష్ణానది నీటి సముద్రంలోకి నీటి వదిలేసారు. దాదాపు అన్ని గేట్లు పూర్తిస్థాయిలో ఎత్తేసారు. అయితే మున్నేటి వరద ఉధృతి ఎగువ నుంచి వస్తున్న నీటితో ఇంకా భారీగానే కొనసాగుతుంది. అయితవరం వద్ద నీరు రోడ్డుపైన భారీగా నీటి పారుదల ఉంది. రోడ్డుపై నుంచి వరద నీరు భారీగా పెరుగుతుండటంతో వాహనాల రాకపోకలను నిలిపివేసారు. దీంతో విజయవాడ నుంచి హైదారాబాద్‌తో సహా తెలంగాణా ప్రాంతాలకు వెళ్ళే బస్సులు, భారీ వాహనాలన్ని కీసర వంతెన నిలిచిపోయాయి. ఇటు అయితవరం నుంచి నందిగామ వరకు వాహనాలు నిలిచిపోయాయి. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే, వెళ్ళే విద్యార్థులు వాహనాల్లోనే ఉండి పోయారు. వారికి నందిగామ ఎంఎల్‌ఏ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వయంగా వైకాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సహాయక చర్యలు అందిస్తున్నారు. కొన్ని వాహనాలను మధిర మీదుగా తరలించే ఏర్పాట్లుచేసారు. అటువైపు నిలిచిన వాహనాలను కంచికచర్ల మీదుగా తెలంగాణా ప్రాంతాలకు మరలిస్తున్నారు, శుక్రవారం మున్నేటి వరద తగ్గుముఖం పడుతున్నప్పటికి వాహనాల రాకపోకలకు అనువగా లేదు, ఈ పరిస్థితులో ఆర్టీసీ బస్సులను నందిగామ నుంచి విజయవాడ, హైదారాబాద్‌లకు మధిర రోడ్డు మీదుగా మళ్ళిస్తున్నారు. మధిర మీదుగా వాహనాలు వైరా రోడ్డు నుంచి చిల్లకల్లు చేరుకుని హైదారాబాద్‌కు వైపుకు వెళ్తున్నాయి. మధిర నుంచే ఎర్రుపాలెం మీదుగాను, కంచికచర్ల మీదుగాను వాహనాలను మళ్ళిస్తున్నారు. కీసర దగ్గరనుంచి నందిగామకు వచ్చే వారిని కొత్త కంచల, ముప్పాళ్ళ దారిలో వాహనాల్లో తరలిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలకు వచ్చే వారిని జాతీయరహదారి అధీకృత సంస్థకు చెందిన ఉద్యోగులు ట్రాక్టర్ క్రేన్‌పై దిగువ కీసర నుంచి అయితవరం శివారులకు తరలిస్తున్నారు. 65వ జాతీయ రహదారిపై రాకపోకలు బంద్ అయినప్పటికి బస్సులు, కార్లు, ఆటోలను వేరే దారుల్లో వెళ్ళేందుకు పోలీసులు అనుమతిస్తున్నారు. లారీలు, ట్యాంకర్లు, ఇతర భారీ వాహనాలను మాత్రం నందిగామ, అటు కీసర దగ్గర నిలిపివేస్తున్నారు. జాతీయరహదారిపై మున్నేరు వరద పరిస్థితి ఇలా ఉంటే నందిగామ, గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలు నీటమునిగాయి. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో మున్నేరు వాగునీరు చేరడంతో ఇళ్ళు నీట మునిగాయి. నందిగామ ఎంఎల్‌ఏ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వయంగా జాతీయ ప్రకృతి వైపరీత్యాలు. విపత్తుల సిబ్బందితో కలిసి సురక్షిత ప్రాంతాలకు పడవల్లోను. భుజాలపైన వేసుకుని తీసుకుని వచ్చారు. ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు రావడం తగ్గుతున్నందున జాతీయరహదారిపై ప్రవహం ఈ సాయంత్రానికి తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు

**వాహనాల రాకపోకలకు అనుమతి**

హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వరద ప్రవహిం తగ్గింది, మున్నేరు ఉపనదికి వరద ఉధృత్తి తగ్గడంతో అయితవరం దగ్గర ఆగిన వాహనాలను శుక్రవారం రాత్రి నుంచి పునరుద్ధరించారు. వరద తగ్గుముఖం పట్టడంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు. మొదట హైదారాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను అనుమతించారు. పోలీసులు దగ్గరుండి ఒక్కో వాహనాన్ని పంపిస్తున్నారు.

# వరదలకు భారీగా పంట నష్టం

**విజయవాడ, జూలై28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎడతెరిపిలేని వానలు, గోదావరి ,కృష్ణా, ఎన్టీఆర్, ఉత్తరాంధ్ర జిల్లాలో భారీపంట నష్టం వాటిల్లింది. కోస్తాలోను, కృష్ణాజిల్లాలో భారీగా వారి నారుమళ్ళు దెబ్బతిన్నాయి. అరటితోటలు నీటి మునిగి ధ్వంసమయ్యాయి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలో పత్తి చేలు మొక్కదశలో వాననీటి మునిగి కుళ్ళిపోయాయి. పసుపు, జీడిమామిడితోటలకు తీరని నష్టమే వాటిల్లింది. అస్సలే గత నెలలో కురిసిన వానలకు భారీగా కూరగాయల పంటలు దెబ్బతింటే. ఈ సారి పూర్తి వాన నీట తడిచి తుడిచిపెట్టుకుని పోయాయి. మొట్ట ప్రాంతాల్లో పునాస పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మొక్కజొన్న, కంది పంటల సాగుకు వరదలు నష్టం కలిగించాయి. కొన్ని చోట్ల నారు దశలో ఉన్న మిర్చితోటలు దెబ్బతిన్నాయి. గోదావరి వరద నీట మునిగి ఉభయగోదావరి జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వాణిజ్య అవసరాల దృష్ట్యా సాగు చేస్తున్న మునగతోటలకు వానలు, వరద వల్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ సీజన్‌లో విరివిగా కాపు అందుబాటులో ఉండే వంకాయ, బెండ తోటలు నష్టం వాటిల్లింది. తమలపాకు తోటలు అనుహ్యంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే వర్షాలు ఈ స్థాయిలో పంట నష్టం కలిగించడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. భారీ వరా ్షలు ఆక్వా రంగానికి తీరని నష్టం వాటిల్లింది. చేపలు, రొయ్యలు చెరువులు మునిగి ఏర్లును తలపించాయి. వాన వెలిసినా, వరద తగ్గినా ఆయా జిల్లాలో పంటల చేలన్ని చెరువులను తలిపిస్తున్నాయి. పలు చోట్ల వాగుల కట్టలు తెగడంతో ఆయకట్టులో ఉన్న ఆకుమడి దెబ్బతింది. వానలు వెలిసిన వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో అధికారులు పడ్డారు.



శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలుపుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

# వర్షాలు తగ్గుముఖం

>>చేస్తున్నారు. ప్రకృతి విపత్తుల నియంత్రణాధికారులు, సిబ్బంది ప్రారంభించారు. రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో అధికారులు ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు, ఇతరత్రా అవసరతలను అందిస్తోంది. రాష్ట్రంలో అల్పపీడనం బలహీనపడినందున వర్షాలు తగ్గుముఖం పట్టాయని, అక్కడక్కడ జల్లు వానలు కురిసే అవకాశం ఉందని విజయవాడ వాతావరణ శాఖాధికారి స్టెల్లా తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాను అతాకుతలం చేసిన మున్నేరు. కట్టలేరు వరద తగ్గుముఖం పట్టింది. అయితవరం వద్ద జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు క్రమంగా తగ్గుతుంది.

### వారం - వర్జ్యం

**29-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
ఏకాదశి ఉ.08-17; జ్యేష్ఠ రా.08-30
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# వరద ముప్పు తప్పదా?

>> శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది.
ఆధ్యాత్మిక నగరంగా విరాజిల్లుతున్న తిరుపతికి వరదముప్పు పొంచి వుందా!? భారీగా వరదలు వచ్చి ఊహించనిరీతిలో వర్షాలు కురిస్తే వరద నీరు ప్రవహించడానికి సరైన కాలువలు లేక ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికే నగరంలో చాలావరకు కాలనీల్లో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవతో నగరపాలక సంస్థ అధికారులు ప్రధాన మార్గాల్లో మురికినీటి కాలువల వెడల్పుచేయడం, వరదనీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. అయినా నగరంలో చాలావరకు కాలనీలు మురికికాల్వలు ఆక్రమణలకు గురవడం, కాల్వలపైనే అపార్టుమెంట్లు నిర్మించేయడం, చెరువులు, గుంటల ప్రాంతాల్లో కాలనీలు ఏర్పడి భవనాలు వెలిశాయి. దీంతో వరదనీరు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. రెండేళ్ళ క్రిందట తిరుపతినగరంలో కురిసిన భారీ వర్షాలకు పాత రేణిగుంటరోడ్డు, తిరుచానూరురోడ్డు, లక్ష్మీపురం కూడలి ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు మినీచెరువులుగా దర్శనమిచ్చాయి. వరదనీరు బయటకు వెళ్ళే అవకాశం లేక నిలచిపోవడం, వరదనీటి కాల్వలో ఓ ప్రైవేటు ఉద్యోగి కొట్టుకుపోవడం, చివరకు మృతదేహంగా తేలడం వంటి దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంకా పలుప్రాంతాల్లో ఇళ్ళు గోడలు పడి ,నేలకూలిపోయాయి. సరిగ్గా పదేళ్ళక్రిందట తిరుపతి నగరంలో భారీగా కురిసిన వరదలకు నగరం జలమయంగా మారింది. రోడ్లు, కాలనీలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అప్పట్లోనే మురికినీటి కాల్వల ఆక్రమణలపై, వరదనీరు సక్రమంగా ప్రవహించేందుకు చర్యలు చేపట్టేప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాల్వల ఆక్రమణలు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. అయితే అవి కార్యరూపం దాల్చలేదు. వరదలొస్తే మాత్రం తిరుపతి నగరంలో పరిస్థితి ఏంటనేది ఇప్పుడు అన్ని వర్గాల్లోనూ ఆలోచన చేయాల్సి వస్తోంది. తిరుపతినగరంలో ప్రధానంగా శేషాచలంకొండల్లో తిరుమల అడవులపైనుంచి వచ్చే వరదనీరు కపిలతీర్థం నుండి తిరుపతి కెటిరోడ్డు, అన్నారావుకూడలి, ఖాదీకాలనీ, అక్కారాంపల్లి మీదుగా వెళ్ళేందుకు 60అడుగుల నీటికాల్వ ఉండేదని, ఆ కాల్వ ఇప్పుడు పూర్తిగా ఆక్రమణలకు గురై పోవడంతో వరదనీరు ప్రవహించలేని దుస్థితిలో ఉంది. తిరుపతినగరంలో దాదాపు 16చెరువులు పూర్తిగా కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయి పెద్దపెద్ద భవనాలు, అపార్టుమెంట్లుగా మారిపోయాయి. వరదలు వస్తే తిరుపతి నగరం ముప్పుఉందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. నగరంలో డిఆర్‌మహల్‌రోడ్డు, ఆర్‌సిరోడ్డు, ఎంఆర్‌పల్లి, గాంధీరోడ్డు, బండ్లవీధి, కెటిరోడ్డు, ఏఐఆర్‌బైపాస్‌రోడ్డు, పెద్దకాపులేఔట్ , తాతయ్యగుంటకట్ట, తుడ కార్యాలయం వెనుక వైపు, ఇంకా లోతట్టు కాలనీలు వరదనీటికి గురయ్యే ప్రమాదం వుంది. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుచూపుతో కాల్వల ఆక్రమణలు తొలగించి వరదనీటి కాల్వలను వెడల్పుచేయడం, పూడికతీయడం వంటి పనులు చేస్తే తప్ప వరదలొచ్చినా కాపాడుకోలేమని బిజెపి జిల్లా మీడియా సమన్వయకర్త ఎం. సతీష్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

### వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మిథునం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వృత్తి వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** ఆర్థిక లాభాలుంటాయి. కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. అనుకోని వార్తలు వింటారు. స్త్రీలకు శుభ యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథం. స్త్రీలకు బాగుంటుంది.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బిసిల అభ్యున్నతిపై చర్చకు తండ్రీకొడుకులు సిద్ధమేనా?

## చంద్రబాబు, లోకేష్‌లకు ఎంపి మోపిదేవి సవాల్

## అమర్నాథ్ హత్యకేసులో పోలీసులు సత్వరమే స్పందించారు

## 24గంటల్లో నిందితులను కోర్టులో హాజరుపరిచారు

## బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి అబద్ధాలు మాట్లాడించారు

## సిఎం జగన్ నాలుగేళ్లపాలనలో బిసిల సంక్షేమానికి రూ.1,63,334 కోట్లు కేటాయింపు

**అమరావతి, జులై 28, ప్రభాతవార్త ప్రతినిధి:** 'యువగళం' పేరుతో చంద్రబాబు తనయుడు లోకేష్ పెయిడ్ ఆర్టిస్టులతో కలిసి యాత్రలు చేయటం, కుల సంఘాల సమావేశాలు పెట్టి వాస్తవాలను వక్రీకరిస్తూ, అబద్ధాలు చెప్పటంతో తండ్రిని మించిన తనయుడుగా తయారయ్యారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని ఏపి భవన్‌లో వైకాపా ఎంపిలు నిర్వహించిన మీడియా సమావేశంలో మోపిదేవి మాట్లాడారు. చిరంజీవి అమర్నాథ్ కుటుంబాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకుందని, నిందితులను 24 గంటల్లోనే పోలీసులు కోర్టులో హాజరుపరిచారని అన్నారు. వాస్తవాలను వక్రీకరిస్తూ బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి ఏమీ అందలేదని చెప్పించే ప్రయత్నం లోకేష్ చేశారని అన్నారు. తెదేపా ఐదేళ్ల పాలనలో బిసిల అభ్యున్నతికి చంద్రబాబు చేసిన నిర్ణయాలు, ప్రస్తుత నాలుగేళ్ల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాలపై చర్చలు వచ్చే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఒంగోలులో బిసి సమ్మేళనం పేరుతో సమావేశం పెట్టి రేపల్లె నియోజకవర్గంలో జరిగిన సంఘటనను ప్రస్తావించారనారు. మే 16న ఉప్పాలవారిపాలెం గ్రామంలో చిరంజీవి అమర్నాథ్ దారుణహత్యకు గురయ్యాడని, ఇందుకు ప్రత్యేకించి రాజకీయ కారణాలు లేవని అన్నారు. అమర్నాథ్ మృతికి కారకులైన నలుగురిని కస్టడీలోకి తీసుకున్నారన్నారు. సంఘటన ఉదయం 5.30 గంటలకు జరిగితే 11 గంటలకల్లా ముగ్గురు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారని చెప్పారు. 17న కోర్టులో హాజరుపరిచారని, 20న నాల్గవ నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారని అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థికసాయం 24 గంటల్లో బాధిత కుటుంబానికి అందించటం జరిగిందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే తెదేపా బిసి సమ్మేళనానికి మృతుడు అమర్నాథ్ తల్లి, చెల్లితో 'పోలీసులు స్పందించలేదు.. నిందితులను అరెస్టు చేయలేదు, ఏ విధమైన సహకారం అందలేదు' అంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడించారని ధ్వజమెత్తారు. వాస్తవాలన్నీ రేపల్లె నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు ఆచార్య నాగార్జున వర్సిటీలో ఓ విద్యార్థిని అతిదారుణంగా మృతిచెందితే కనీసం తల్లిదండ్రులను కలుసుకునేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేని పరిస్థితి చంద్రబాబుది అని అన్నారు. బిసిలను ఉద్ధరిస్తున్నామని ఇష్టానుసారంగా లోకేష్ మాటాడారని, 2014 నుంచి 2019 వరకు తెదేపా అధికారంలో ఉన్నపుడు బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలేంటి? అని ప్రశ్నించారు. జగన్ సిఎం అయ్యాక బిసిసామాజిక వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయాలను ఆధారాలతో సహా వివరిస్తామన్నారు. రాజకీయపరంగా చూస్తే శాశ్వతంగా ఒక బిసి కమిషన్ ఏర్పాటు, శాసన సభ స్పీకర్ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, కేబినేట్‌లో 45శాతం మంది బిసి సామాజిక వర్గానికి చెందిన మంత్రులున్నారని అన్నారు. రాజ్యసభ సీట్ల కోసం బేరాలు పెట్టటం చంద్రబాబు నైజమని అన్నారు. సిఎం జగన్ పార్టీ కోసం పని చేసిన బిసి సామాజిక వర్గాలకు చెందిన నలుగురు వ్యక్తులను రాజ్యసభలో ప్రవేశించే అవకాశం కల్పించారని మోపిదేవి అన్నారు. లోక్‌సభలో వైకాపా ఎంపిల్లో ఆరుగురు బిసిసామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని, శాసనసభ్యులు 31 మంది, 12 మంది ఎమ్మెల్సీలు, 56 మంది బిసి కార్పొరేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మునిసిపల్ కార్పొరేషన్‌లో 98, జడ్పీ చైర్మన్లు 9మంది ఉన్నారని తెలిపారు. జడ్పీటిసిలు 215 మంది, మేయర్లు 9 మంది బిసిలే అన్నారు. ఉద్యోగ నియామకాల్లో కూడ సచివాలయం ద్వారా సుమారు 1.50 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తేవారిలో 60శాతం మంది బిసి సామాజిక వర్గాలకు చెందిన వారికి ఉద్యోగావకాశాలు లభించాయని అన్నారు. ఏనాడైనా ఇలాంటి నిర్ణయాలు చంద్రబాబుపాలనలోజరిగాయా?అంటూమోపిదేవి ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో డైరెక్టు, ఇన్‌డైరెక్టుగా రూ.1,63,334 కోట్లు వివిధ పథకాల ద్వారా బిసి సామాజిక వర్గాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని తెలిపారు. వీటిలో 30 శాతం అయినాచంద్రబాబు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. బడ్జెట్ కేటాయింపులో చూస్తే బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి ఐదేళ్లలో చంద్రబాబు కేటాయించింది రూ.16వేల కోట్లు మాత్రమే అని, అదే సిఎం జగన్ పాలనలో నాలుగేళ్లలో రూ.82 వేల కోట్లను బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించటం జరిగిందని గుర్తుచేశారు. మీరు ఎన్ని పాదయాత్రలు, విహారయాత్రలు చేసినా రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మేస్థితిలో లేరన్నారు.సిఎం జగన్ పాల నపై రాష్ట్ర ప్రజానీకం పూర్తి విశ్వాసంతో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న సంక్షేమపథకాలు, పాలనా సంస్కరణపై ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని మోపిదేవి వ్యాఖ్యానించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

## వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట



**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగల పూడి అనితపై నందిగామ పోలీసులు దాఖలు చేసిన కేసులో ఊరట లభించింది. తనపై అనుచితంగా వార్తలు రాసి,సామాజిక మాధ్యమాల్లో పెట్టారంటూ నందిగామకు చెందిన ఒక పాత్రికేయుని ఇంటిముందు అనిత, మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్యతో కలిసి ధర్నా చేసారు.తానులేని సమయంలో అనిత, సౌమ్య తమ ఇంటిపై దాడి చేసి,తన కుటుంబ సభ్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ ఆ పాత్రికేయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిగామటౌన్ సిఐ హనీఫ్ నాన్‌బెయిల్‌బుల్ ఐపిసీ సెక్షన్లతో కేసు నమోదు చేసారు. దీనిపై అనిత హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసును విచారించిన హైకోర్టు అనితపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని నందిగామ పోలీసులను ఆదేశించింది. 41సీ ఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసిన తరువాత విచారణ జరపాలని ఆదేశించింది.

## రిజర్వు ఫారెస్ట్ భూములను ఇళ్ల స్థలాలకు కేటాయించడంపై హైకోర్టు ఆక్షేపణ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రిజర్వుఫారెస్ట్ పరిధిలోని కొండ ప్రాంతానికి చెందిన 40 ఎకరాలను నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం కింద గృహాలు నిర్మించేందుకు నెల్లూరుజిల్లా దగదర్తి తహసీల్దార్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు అప్పగించడాన్ని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది.ఈ భూమి విషయంలో యథాతథస్థితి పాటించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. పూర్తి వివరాలు సమర్పించాలని రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి,నెల్లూరు జిల్లా కలెక్టర్, కావలి ఆర్డీవో,దగదర్తి తహసీల్దార్, ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్, నెల్లూరు జిల్లా అటవీశాఖాధికారి, ఏపీ గృహ నిర్మాణ సంస్థ కావలి కార్యనిర్వహణ ఇంజినీర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు2కు వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏవీ శేషసాయి,జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.

## జప్తు చేసిన అగ్రిగోల్డు ఆస్తులపై విచారణ 31కి వాయిదా

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ ఆస్తుల జప్తు వివాదంపై ఏపీ హైకోర్టు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ తరపున అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ ఈ కేసులో వాదనలను పూర్తి చేసారు. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వం విధి అన్నారు. ఏపీ డిపాజిటర్ల రక్షణచట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం,సీఐడీ ఆస్తులను జప్తు చేసాయన్నారు.ఆ ఆస్తులనే పీఎంఎల్ఏ చట్టం కింద ఈడీ జప్తు చేయడం సరికాదన్నారు.డిపాజిటర్లుకు సొమ్ము తొలిగించడంకోసం జప్తుచేసిన ఆస్తులపై ప్రథమ హక్కు రాష్ట్రానికే ఉంటుంద న్నారు. అగ్రిగోల్డ్‌కు రూ.20వేల లోపు సొమ్ము చెల్లించిన డిపాజిటర్లుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.900కోట్లు చెల్లించిందన్నారు.డిపాజిటర్ల ప్రయోజనాలు కాపాడేందుకు పీఎంఎల్ఏ.దివాలా చట్టంలో నిబంధనలు లేవన్నారు.డిపాజిటర్ల రక్షణ చట్టం కింద సీఐడీ చేసిన జప్తు చెల్లుబాటు అవుతుందన్నారు.ఏజీ వాదనలను పూర్తి చేయడంతో ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడీ) తరపు న్యాయవాది వాదనల కోసం విచారణను ఈనెల31వతేదీకి హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఉత్తర్వులు ఇచ్చారు.

## ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు నోటీసులు జారీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులను అమ్మఒడికి తరలించడం చట్టవిరుద్ధమంటూ దాఖలైన కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.విజయనగరం జిల్లా కురుపాంలో జరిగిన అమ్మఒడి సభకు విద్యార్థులను భారీగా తరలించారని ఆరోపిస్తూ న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ పిటిషన్‌దాఖలు చేసారు.విద్యార్థుల విషయంలో అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని పిటిషనర్ తరపున్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జడ శ్రవణ్‌కుమార్ వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం స్పందిస్తూ విద్యార్థులను రాజకీయసభలకు తరలించడం చట్టవిరుద్ధమని వ్యాఖ్యానించింది.ఈ మేరకు ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్,పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులను జారీచేసింది. తదుపరి విచారణను నాలుగువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.అయితే ఈ అంశంపై విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.అమ్మఒడి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమన్నారు. ఈ సభకు విద్యార్థులు,తల్లిదండ్రులు రావడం తప్పు కాదని భావిస్తున్నామన్నారు.ఇది రాజకీయ సభ కాదని కోర్టుకు వివరిస్తామని తెలిపారు.విద్యార్థులు,వారి తల్లిదండ్రులు సభకు రావడం తప్పు కాదని, కోర్టు ఇచ్చే న్యాయస్థానం సూచనలు తప్పక పాటిస్తామన్నారు.

## పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.వీరిలో పలువురికి ఆయా ప్రభుత్వరంగ సంస్థల్లో నియమించింది. ఉద్యానశాఖ డైరెక్టర్ గంధం చంద్రుడు, గ్రామ,వార్డు సచివాలయం అసిస్టెంట్ డైరెక్టరుగా ఉన్న హెచ్ఎం ధ్యానచంద్ర, సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీగా నిశాంతిని, అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీధర్ నూపూర్,నంద్యాల జేసీగా రాహుల్‌కుమార్‌రెడ్డి, కేఆర్‌పురం ఐటీడీఏ పీఓగా సూర్యతేజలను నియమించింది.ఎస్ఎస్ శ్రీధర్‌ను జీఏడీకి రిపోర్టు చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.కొత్త కొత్తగా రెవెన్యూ డివిజన్లకు ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.ఆయా విభాగాల్లో అధికారులను సర్దుబాటు చేస్తూ పార్వతీపురం మన్యంజిల్లా జేసీగా ఆర్.గోవిందరావు,అన్నమయ్య జిల్లా జేసీగా పర్హాన్ అహ్మద్‌ఖాన్, వెనుకబడిన తరగతుల ఆర్థిక కార్పొరేషన్ ఎండీ.పీ.ఎండీ క్రిస్టోఫర్,ఏపీ భవన్ అదనపు రెసిడెంట్ కమిషనర్‌గా హిమాన్సు కౌశిక్,కర్నూలు మున్సిపల్ కమిషనర్‌గా ఎ.భరత్ తేజ, ఇన్ఫ్రాస్ట్రెస్ మెడికల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా వి.అంజనేయులు, స్కూల్ ఎడ్యుకేషన్ స్పెషల్ కమిషనర్‌గా ఎ.సిరి,అయుష్ కమీషనర్‌గా ఎస్‌బీఆర్‌కుమార్‌లకు బాధ్యతలను అప్పగించారు.రాష్ట్రంలోని 13 కొత్త జిల్లాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (కోనసీమ రంగారావు కమిటీ) పోస్టులను నూతనంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి,కాకినాడ, కోనసీమ,ఏలూరు, ఎన్టీఆర్ ,బాపట్ల,పల్నాడు,తిరుపతి,అన్నమయ్య, శ్రీసత్యసాయి, నంద్యాల జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పోస్టులు ఉంటాయి. కొత్తగా ఏర్పడిన తాడేపల్లి గూడెం రెవెన్యూ డివిజన్‌కు 17, ఒంగోలు, అనంతపురం, నంద్యాల, చిత్తూరు, మచిలీపట్టణం సౌత్, విజయనగరం, ఏలూరు రూరల్ మండలాలకు అవసరాలకు తగినట్లుగా 77పోస్టులను కొత్తగా మంజూరు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## రాష్ట్రంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు

### పలు రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు..

**గుంతకల్లు రైల్వే, జులై 28 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల నేపథ్యంలో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరొకిన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు డివిజన్ పరిధిలోని గుంటూరు-నంద్యాల సెక్షన్‌లోని శావల్యపురం-వినుకొండ-చీకటిగల పాలెం రైల్వే స్టేషన్ల మధ్య 16.91 కిలోమీటర్ల మేర యుద్ధ ప్రాతిపాదికన చేపట్టిన డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయి. **రద్దు చేసిన రైళ్లు :** గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు రెండు వరకు రద్దు చేశారు. ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227ఎక్స్‌ప్రెస్ ఆగస్టు3 వరకు, గుంటూరునుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31నుంచి ఆగస్టు 2వరకు కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్ ఆగస్టు1 నుంచి3 వరకు, కాచిగూడ-మెదక్-కాచిగూడలమధ్యతిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 1 నుంచి 3 వరకు రద్దు చేశారు.

## టిటిడి ట్రస్టులకు రూ.30లక్షలు విరాళాలు



**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11 ట్రస్టులకు దాతలు విరాళాలందిస్తుంటారు. శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి దాతలు 30లక్షలు రూపాయలు విలువైన చెక్కులను పలు ట్రస్టులకు అందజేశారు. బెంగళూరుకు చెందిన దాతలు మంజునాథరెడ్డి, కృష్ణారెడ్డి కలిసి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు 20లక్షలు రూపాయలు,బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి ఆనంద్‌కుమార్ 10లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను అందించారు.

## మేఘవరం సముద్రతీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) జులై 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం పాత మేఘవరం సముద్రతీరానికి గురువారం సాయంకాలం భారీ నీలి తిమింగలం తుఫాన్‌కి కొట్టుకు వచ్చింది. తుఫాన్ ప్రభావంతో ఎగిసి పడుతున్న పెద్దపెద్ద కెరటాలకు 32.5 అడుగుల పొడవు గల తిమింగలం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. సుమారు 5 టన్నుల బరువు ఉంటుందని స్థానిక మత్స్యకారులు అంచనా వేశారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ ప్రతినిధి పరపటి శ్రీనివాస్‌రెడ్డి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు టెక్కలి రేంజ్ అటవీ సిబ్బంది శుక్రవారం మేఘవరం సముద్రతీరానికి చేరుకుని కొట్టుకు వచ్చిన తిమింగలం పరిశీలించారు. దీని కొలతలు బట్టి చూస్తే ఇది పిల్ల తిమింగలంగా భావిస్తున్నామని చెప్పారు. ఇటువంటి జీవులు మన బంగాళాఖాతంలో అరుదుగా కనిపిస్తాయని, ఎక్కువగా నార్త్ అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాలలో సంచరిస్తాయని అన్నారు. అయితే ఇవి గుంపులుగుంపులుగా సంచరిస్తుంటాయని ఈ తిమింగలం సముద్రంలో చనిపోయి కొట్టుకు వచ్చిందా, ఒడ్డుకుచేరి చనిపోయిందా పోస్టుమార్టం ద్వారా తెలుస్తుందని అటవీశాఖ అధికారులు అన్నారు. ఇదిలా ఉండగా పాత మేఘవరం సముద్రతీరానికి కొట్టుకు వచ్చిందని వార్త తెలియడంతో పరిసర గ్రామాల ప్రజలు వేలాది మంది మేఘవరం సముద్ర తీరానికి వెళ్లి తిమింగలాన్ని తిలకించారు. మరికొందరు ఉత్సాహంగా మృతిచెందిన ఆ తిమింగలం పక్కన నిలబడి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు.





## ఆగస్టు 1న కోడందరామాలయంలో అష్టోత్తర శత కలశాభిషేకం

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో ఆగస్టు 1వతేదీ మంగళవారం అష్టోత్తరశతకలశాభిషేకం జరగనుంది. శ్రావణపౌర్ణమి సందర్భంగా ఈ సేవ నిర్వహిస్తున్నారు. అదేరోజు సాయంత్రం 5.30గంటలకు సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు ఉంటుంది. అనంతరం అక్కడ నుంచి రామచంద్రపుష్కరిణికి తీసుకెళ్ళి ఆస్థానం చేపడతారు. పుష్కరిణి హారతి ఇస్తారు.



## ఆగస్టు 27నుండి వెంకన్న పవిత్రోత్సవాలు

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు,అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరిగినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు పవిత్రోత్సవాలు నిర్వహించడం పరిపాటి. ఆగస్టు 27వతేదీ నుంచి 29వతేదీ వరకు మూడురోజులుపాటు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ పవిత్రోత్సవాల్లో మలయప్పస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా విశేష స్నపనతిరుమంజనం, పవిత్ర సమర్పణ చేపడతారు. ఇందుకు 26వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.

**ఆగస్టులో రెండు గరుడసేవలు:** తిరుమల తిరుపతి దేవస్థానం గత ఐదేళ్ళ నుంచి ప్రతినెలా పౌర్ణమి రోజు ఘడియల్లో గరుడసేవ నిర్వహించి భక్తులకు మోక్షం కలిగిస్తున్నారు. ఇప్పుడు రానున్న ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరుమలలో టిటిడి అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే అదేనెలలో 21వతేదీ సోమవారం గరుడపంచమిపురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు.

## దేశంలోనే మొదటి సారి ఏరియల్ సర్వే ఘనత జగన్మోహన్‌రెడ్డిదే!

### ఐఐటిటి విద్యార్థులకు ఒక్కరోజు శిక్షణ

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** భారత దేశంలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ రోషన్ శ్రీవాత్సవ్ వివరించారు. శుక్రవారం ఏర్పే డులోని తిరుపతి ఐఐటిటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదట సర్వే నిర్వహణకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనుమతించడం ఆయన సాంకేతిక పరిజ్ఞానంపైగల అవగాహనకు నిదర్శనమని అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న 'శాశ్వత భూహక్కు రక్షణ' పథకంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చితమైన సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయన మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వే అసోసియేట్స్ డైరెక్టర్ బివి రెడ్డి పిలుపు మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వేపై ఐఐటిటి విద్యార్థులు పట్టు సాధించాలని పిలుపు నిచ్చారు. తిరుపతిలో ఏరియల్ సర్వేకు సంబంధించి బివిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించటమే కాకుండా విలేకరులకు సర్వే ప్రాధాన్యతను వివరించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**నూతన ఆవిష్కరణలకు తిరుపతి ఐఐటిటి శ్రీకారం:** భారత ప్రభుత్వం చేపట్టిన ఏరియల్ సర్వే,మ్యాపింగ్, ల్యాడర్ తదితర వాటిపై విద్యార్థులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. తిరుపతి ఐఐటిటి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సహకారంతో డైరెక్టర్ కె.ఎస్. సత్యనారాయణ అభ్యర్థన మేరకు అర్వేఅసోసియేట్స్ సంస్థ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బివి రెడ్డి వివరించారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత ఖచ్చితత్వంతో మొట్టమొదటిగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఐఐటిటి విద్యార్థులకు స్వయంగా భూసర్వే చేస్తున్నట్లు వివరించారు.ఈ భూ సర్వేలో అత్యంత ఆధునాతన టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న సర్వేను తమ విద్యార్థులకు స్వయంగా చూపించి వారికి అవగాహన కల్పించాలని ఐఐటిటి డైరెక్టర్ సత్యనారాయణ కోరటంతో విద్యార్థులకు కోసం ఒక రోజు శిక్షణ నిర్వహిస్తున్నట్లు వివ రించారు. విద్యార్థులకు నేరుగా విద్యార్థులకు సర్వేవిధానాన్ని వాడుతున్న పరి కరాలను గురించి చెప్పటం ద్వారా విద్యార్థులు ఎంతో పట్టు సాధించగలరని ఆశిస్తున్నట్లు వివరించారు. గతంలో రోజుల తరబడి సర్వేలు చేసేవారని ప్రస్తుతం కొత్త టెక్నాలజీతో ప్రాంతాలకు ప్రాంతాలను గంటల్లోనే సర్వే చేస్తు న్నామని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఐఐటి తిరుపతి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంస్థ డైరెక్టర్ రోషన్ శ్రీ వాత్సవ సంస్థ గురించి ఆన్‌లైన్ ద్వారా వివరించారు.

**నూతన ఆవిష్కరణలకు డైరెక్టర్ చొరవ:** తిరుపతి ఐఐటిటి ని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేయ టమే కాకుండా పూర్తి స్థాయిలో సదుపా యాల కల్పన బోధనా సామగ్రిని భవనాలను రూపొందించిన డైరెక్టర్ సత్యనారాయణ నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతు న్నారు.అంది వచ్చే ప్రతి అవకాశాన్ని విద్యార్థులకు అందించుటకు తద్వారా విశేష స్పందన కల్పించి భారత దేశంలోని ఐఐటిల జాబితాల్లో తిరుపతి ఐఐటికి సాధించుటకు ఆహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇప్పటికే అడ్మిషన్లలో తమదైన శైలిలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి తమ సంస్థ ప్రాధాన్యతను ఎంతో మందికి అందించారన్నారు. ప్రస్తుతం భూఏరియల్ సర్వేకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే డైరెక్టర్ సత్యనారాయణ రావు తమ విద్యార్థులకు అవగాహనకు సంస్థను ఆహ్వానించటం సంస్థ ప్రగతికి ఆయన చేపడుతున్న కృషికి నిదర్శనం. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు మురళీకృష్ణ,రామకృష్ణగోర్తి, పంచాక్షరమ్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి: ఎఎన్‌యు విద్యార్థుల శాంతిర్యాలీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై28, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరుగుతున్న వివిధ ఆకృత్యాలపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు, పరిశోధకులు శుక్రవారం శాంతిర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలియజేశారు. వర్సిటీలోని గాంధీ విగ్రహంనుంచి జాతీయ రహదారిపై ఉన్న మెయిన్ గేట్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సుమారు 600మంది విద్యార్థులు మణిపూర్‌లో మహిళలను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని, సేవ్ ఇండియా-సేవ్ డెమోక్రసీ- సేవ్ మణిపూర్- ప్రొటెక్ట్ వుమెన్ అంటూ నినదించారు. అనంతరం విద్యార్థి, పరిశోధకులు బి.హర్ష, పావన మూర్తి, కోటియాదవ్, పి.అభిషేక్ తదితరులు మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న ఆదిపత్య పోరు అక్కడ నివసించే ఒక వర్గంపై దాడిచేసి వారిని అమానవీయంగా హింసిస్తుండటం బాధాకరమన్నారు. దేశంలో జరుగుతున్న ఇంటువంటి సంఘటనలతో భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రపంచదేశాల ముందు తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలను నడిరోడ్డుపై వివస్త్రలను చేసి ఊరేగించడం, వారిని శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధించడం ఆపై హత్యలు గావించడం కడు శోచనీయమని వాపోయారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా మిగులుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లాలంటే ఇలాంటి అఘాయిత్యాలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించి అక్కడి బాధితులుగా వారికి ప్రత్యేక ఏర్పాట్లుచేసి సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని ఈ సందర్భంగా కోరారు. మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలు చేసిన వారినికఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.మణిపూర్ ఘటనలపై కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు, పార్టీలు, మహిళా సంఘాలు, మహిళా కమిషన్లు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు కోరారు.



ఎఎన్‌యు వద్ద శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి, పరిశోధక సంఘాల నాయకులు



వాసవి అమ్మవారి అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

## భక్తులు పరిమితం:సుదర్శనం

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం భక్తులు పరిమితంగా ఉన్నారు.అధికారులుఅందించిన సమాచారంమేరకు సుమారు 20వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.దాంతో వచ్చిన ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఇక్కడ వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారుచీర వజ్రవైఢూర్యాలు పొదిగిన కిరీటం ప్రత్యేక అలంకారంగా దర్శనమిచ్చింది. కాగా బెంగుళూరు కు చెందిన అమృతవస్తు నిర్మాణాలసంస్థఅధినేత రాజ సుధాకర్‌బాబు రూ.5.7 లక్షల విలువచేసే బంగారు పొదిగిన రుద్రాక్షల హారాన్ని బహూ కరించారు.ఇక రాహుకేతుదోష నివారణ పూజలు పరిమితంగా జరిగాయి. 2067 పూజలు జరుగగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 15 జరిగాయి, స్వామి అమ్మవార్ల అభిషేకాలు 45 జరిగినట్లు ఆలయాధికారులు ప్రకటించారు.

**వాసవి అమ్మవారికి అష్టలక్ష్మీ అష్టోత్రం పూజలు:** శ్రీకాళహస్తి లోని బజారువీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అధిక శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ప్రతి శుక్రవారం ఇక్కడ ఒక్కొక్క రకం పూజలు నిర్వహిస్తున్నారు. రెండవ శుక్రవారం లక్ష్మీనారాయణ విగ్రహాలు, అష్టలక్ష్మీ విగ్రహాలను ఏర్పాటు చేసి అష్టలక్ష్మీఅష్టోత్రం పూజలను నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకారాలతో కన్నులుమిరుమిట్లు కల్గునట్లు అలంకారం చేసారు. సాయంత్రం ఆలయంలో సుమారు 100 మంది ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్ని అష్టోత్రం పూజలు నిర్వహించారు.ఏర్పాట్లను దేవస్థానం పాలక మండలి, వాసవి మహిళా మండలి, వాసవి సేవకులు,వాసవి యువసేన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పలువురికి అన్నదానం నిర్వహించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నెం. 05/టి.ఓ/23-24, తేది: 26.07.2023

కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ) డివిజను, అమలాపురం వారు 2 నెంబర్లు (ర.భ) సెక్షన్ ప్యాకేజి రోడ్లు 2023-24 సం॥నికి వివిధ రోడ్ల నిర్వహణ పనులకు బిడ్లను కోరబడుచున్నవి. ఆసక్తి గల టెండరుదార్లు వారి బిడ్స్‌ను 09.08.2023 మ.2.30గం. వరకు ఆఫర్ చేయవచ్చును. 2 ప్యాకేజిల విలువ: రూ.22.07 లక్షలు. వివరాలు : www.apeprocurement.gov.in. ఫోన్: 9440818052.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, అమలాపురం.

DIPR.No. 10381/CL/Advt/1/1/2022-23 తేదీ: 28.07.2023

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Short Tender Notice No:24/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 7)
And
Short Tender Notice No:25/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 5)

| | | | |
|---|---|---|---|
| 01 | No. of Works | : 07 Ns (Seven) | 05 Nos (Five) |
| 02 | Value of Works (ECV) | : Rs.5,28,41,162/- | Rs.6,70,19,916/- |
| 03 | Downloading Starting Date | : 28-07-2023 @ 11.00 PM | 31-07-2023 @ 11.00 PM |
| 04 | Downloading End Date | : 04-08-2023 @ 02.30 PM | 07-08-2023 @ 02.30 PM |
| 05 | Last date of Submission of bid | : 04-08-2023 @ 03.00 PM | 07-08-2023 @ 03.00 PM |
| 06 | Date of Opening Tenders | : 04-08-2023 @ 03.30 PM | 07-08-2023 @ 03.30 PM |
| 07 | Date of Opening CQ (Commercial Bid) | : --- | 08-08-2023 @ 03.00 PM |
| 08 | Date of TQ opening date & Time | : 07-08-2023@ 03.00 PM | 09-08-2023 @ 03.00 PM |

Further Details at http://www.apeprocurement.gov.in, O/o the Executive Engineer - VII, GVMC. For Commissioner, GVMC

వార్త


వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

-హెర్బర్ట్ హూవర్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడటానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న వానలు, వరదలతోపాటు సీజనల్‌గా వచ్చే వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు పొంచి ఉన్నాయని పాలక పెద్దలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల రకరకాల వ్యాధులతోపాటు డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి జ్వరాలు వ్యాపించే అవకాశాలున్నట్లు వైద్యులు కూడా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ప్రజలకు కనీస ఆరోగ్యవసతులు కల్పించే విషయంలో అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ అంతగా శ్రద్ధచూపడం లేదేమోననిపిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ అందరికి వైద్యసదుపాయం అందించలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ వైద్యరంగానికి నిధులు కేటాయించడంలో కానీ మౌలికవసతులు కల్పించడంలో కానీ విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. ఇక వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా అధికారగణం విఫలమవుతున్నదేమోననిపిస్తున్నది. పొగ తాగడంవల్ల యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదలే సిగరెట్ పొగను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారిన పడి ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తులు, కేన్సర్ వంటి రోగాలు విజృంభించిపోతున్నాయి. పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇందులో ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడం. అలాని పొగాకు ఉత్పతుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. చట్టాలు చేసేముందు సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు అసలు చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏనాడో చట్టం చేసింది. ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టి పీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. ఊపిరితిత్తుల కేన్సర్ మరెన్నో రోగాలకు ఈ మద్యం, ధూమపానం కేంద్ర బిందువు అని వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ఆదాయం కోసం మద్యాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు ధూమపానం విషయంలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారే కానీ అవి ఆచరణలో చూపలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్లమందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో 4వేల800 ప్రమాదకర విష వాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఏనాడో పొగాకును పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. బీడీ కట్టల మీద భయం గొలిపే పుర్రెబొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. క్రమేణా పొగాకును నిషేధిస్తామని ప్రకటించారు. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది బీడీకార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయింది. జీవనోపాధి కోల్పోతున్నామని అప్పట్లో ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరు ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, బీడీఆకుల కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల ఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. దీనికి తోడు చట్టం అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం లేదు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. పొగాకు ఉత్పత్తులు, అమ్మకాలు వ్యాపారాలపై ప్రత్యేక్షంగా, పరోక్షంగా కొన్ని కోట్ల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అంతేకానీ కాగితాల మీద చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.

కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.



జాన్ టేలర్

ఒక జాతి బలం, ప్రగతి ఆ జాతి యువత తెలివి తేటల మీద, సౌశీల్యం మీద ఆధారపడి ఉంటాయి.



వావెన్

# ప్రజావాక్కు



## ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకు ఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్,జ్వరం, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలం రానే వచ్చింది. ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు మన ఇంటిని, పరిసరాలను సైతం అత్యంత శుభ్రంగా పెట్టుకోవాలి. ఎందుకంటే ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు ఆనవాలుగా మారడంతోపాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియావంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. చికిత్స సకాలంలో జరగకపోతే ప్రమాదం పొంచి ఉంటుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## గ్రామీణ వైద్యులను గుర్తించాలి

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్‌ఎంపి,పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణతరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి, వైద్యసేవలు అందించి సుమారు యాభైమంది ఆర్‌ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు.టిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ఎన్.రాజేష్, నిజామాబాద్‌జిల్లా

## భద్రతా మండలిని విస్తరించాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్‌పవర్ దేశాలు చేసుకోవచ్చు. వీటితోపాటు పదితాత్కాలిక సభ్య దేశాలు కూడా ఉంటాయి.వాటికి వీటోఅధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలు తమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

## ఎందుకిన్ని పార్టీలు!

ఒకప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉండేవి. ఆ పార్టీనాయకులు పదవులకోసం అధికారం కోసం పాకులాడేవారుకాదు. ప్రజలకోసం నిజాయితీగా పనిచేసేవారు.విలువలకు కట్టుబడి ఉండేవారు. కాని ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది.నాయకులకు అధికారదాహం,పదవీవ్యామోహం బాగా ఎక్కువయ్యాయి.వీటికోసం ఎవరు పడితే వారు రాజకీయాల్లోకి వస్తున్నారు.పార్టీలు పెట్టుకుంటున్నారు. తమ చేతలతో మాటలతో పాలన చేస్తున్న వారిని డిస్టర్బ్ చేస్తున్నారు. ప్రజలను కన్‌ఫ్యూషన్‌లో పడేస్తున్నారు.ఏలికలపై ఉన్న కోపాన్ని అయిష్టతని అడుగుడుగునా ప్రదర్శిస్తున్నారు. ముఖ్యమంత్రిని తిట్టడమే గొప్పని ఫీలైపోతున్నారు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో పార్టీ నాయకులు ఆలోచించుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## దళారుల చేతుల్లో నిరుద్యోగులు

వివిధ ప్రభుత్వ శాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు.ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వలవేస్తున్నారు.పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

## ఇళ్ల స్థలాల పంపిణీ మాటలకేనా?

ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధాతప్ప ఎటువంటి ప్రయోజనంలేదు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలుడబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటిఉపయోగం ఉండదు.నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు.ప్రజావేదిక కూలగొట్టారు. కనీసంఆవ్యర్థాలను కూడా తొలగించలేదు.పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మిస్టరీగా మిగులుతున్న మిస్సింగ్ కేసులు!

**కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా, ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్‌ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగా తెలుస్తుంది.**

దామెర్ల సాయిబాబా

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల్లో దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా పెల్లుబుకుతున్నాయి.వీటిపై పటిష్టమైన చట్టంకూడా లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలోనే గతమూడేళ్లలో పదిలక్షల అరవైఒక్కవేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్ర బుధవారం రాజ్యసభలో వెల్లడించారు.ఎన్‌సిపిఎంపి ఫౌజియాఖాన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరోగణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్ల కాలంలో రెండులక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019 నుంచి 2021 వరకు 34వేల495 మంది మహిళలు ఎనిమిదివేల 66 మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఆ మూడేళ్లలో 22వేల 278మంది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల పద్దెనిమిది మంది బాలికలు మిస్సయినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇదేకాదు అంతకుముందు నుంచి కూడా ఈఅదృశ్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-19 మధ్య బాలల అదృశ్య ఘటనలు పదహారుశాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే పోలీసువర్గాలు మాత్రం ఈ అంకెలను అంగీకరించడం లేదు. మొన్న కేంద్రమంత్రి రాజ్యసభలో వెల్లడించిన వివరాలను విబేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఎవరు ఏమన్నా ఈ అదృశ్యాల సంఖ్య అంతకంతకు పెరిగిపో తున్నదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు రకరకాల కారణాలు ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైన ఫలితం ఉంటుందనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే అంతగా పట్టించుకోరనే విమర్శలు కూడాఉన్నాయి.ఇది పోలీసులకు ఇబ్బందికర పరిస్థితే. అదృ శ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు తెలుగురాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లలో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమంలో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు పిండప్రదానాలు చేస్తుంటారు. ఇంకొందరు పెద్దలో,ప్రముఖులను గుర్తుంచుకొని వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలుపెట్టి వారు చేసిన సేవలను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి,ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగివస్తారో,రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసికక్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు తెలుగురాష్ట్రాల్లో యేటా వేలాదిమంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నారు. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు

ఒక్క మాట

చెప్పేదంతా అమలు చేస్తున్నారు.ఇందుకు ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం, ఎన్నోకేసులు అసలు పోలీసులదృష్టికే రాకుండా పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు.ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకుగురి చేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొన్నిప్రాంతాల్లో ముందుకు రావడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందనే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్నసంఘటనలు కోకొల్లలు. యువతిపోయి తిరిగి వచ్చినా,వివాహం, తదితర విషయాల్లో సమస్యలు ఎదురవుతాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు.ఇలా ఎన్నోకేసులు నమోదు కావడం లేదు.అయితే నమోదు అయిన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు.వారికి ఉన్న పనులఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యావీటిపై దృష్టి సారించలేక పోతున్నారు. అసలే సిబ్బంది కొరతతోఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడం లేదు.అయితే విఐపిలోలేక వారి కుటుంబ సభ్యులు మిస్స్ అయినప్పుడు అప్పుడు మాత్రంకొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నట్టు కన్పించినా అంతగా ఫలితాలు రావడంలేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనువడు వికాస్ గతంలో అదృశ్య మైన కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ ఫలితం లేకుండాపోయింది.ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆయన కుటుంబసభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి పోలీసు అధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకిలేదు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికిఉన్నాడో లేడో చెప్పలేరు. హిందూసంప్రదాయం ప్రకారం కర్మకాండలు నిర్వహించాలో లేదో తెలియదు. ముత్తయిదువుగా ఉండాలో లేదోతెలియని అయోమయం. ఏ శుభకార్యాలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండురోజులు కాదు, వారం కాదు సంవత్సరాల తరబడి వేలాదికుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికి సంబంధించి వారసత్వ హక్కులు ధృవీకరణ పత్రంరాదు. పింఛన్ లాంటి అవకాశాలు అంత సులభం కాదు. చట్టం ప్రకారం ఏడు సంవత్స రాలు ఎదురుచూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత అప్పటికీ ఆచూకి తెలియకపోతే మరణించినట్లుగా భావించి పింఛన్ ఇతర సౌకర్యాలు ఆ కుటుంబంలోని వారసులకు ప్రభుత్వంఅందిస్తుంది. కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది.శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా ఒకవేళదొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్‌ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది.అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించిరికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగాతెలుస్తుంది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధచూపాలి. అంతేకాని ఇది రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతఅని కేంద్ర పెద్దలు తోసివేయడం ఏమాత్రం న్యాయంకాదు.చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యవ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది. ●

# మేనిఫెస్టోలు, సంక్షేమ పథకాలకే ఓట్లు రాలవు!

తిరుమలశెట్టి సాంబశివరావు

మన తెలుగు రాష్ట్రాల్లో జనాకర్షక పథకాలతో గెలుపొందవచ్చని కొందరునేతలు భావిస్తున్నారు. ఎన్ని పథకాలు పెట్టి, వరాలు ప్రకటించినా ప్రజలుమాత్రం ఆనాటి ప్రభుత్వపనితీరు, అవినీతి, అక్రమాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారని గత ఎన్నికలు నిరూపిస్తూనే ఉన్నాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గతంలో త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటి వారు 20 సంవత్సరాలకుపైగా ఏకధాటిగా అధికారంలో ఉండటానికి కారణం వారి నిజాయితీ,నిరాడంబర పాలనేగాని పంచుడు పథకాలు కావు. ఇక 2014సంవత్సరం ఎన్నికల్లో పరిపాలనాదక్షుడు, హైటెక్ ముఖ్యమంత్రిగా పేరొందిన చంద్రబాబుని గెలిపిస్తే తానూ సంక్షేమ పథకాల మాయలోపడి, గతంలో వలె పరిపాలనపై దృష్టిపెట్టకుండా కుల,మత, ఉద్యోగ వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు కల్పించినా ఓడిపోయాడు. అంటే లబ్ధిదారులు కూడా అధికశాతం ఓట్లు వేయలేదు. బాధ్యతారాహిత్యం, తాగుడు, గంజాయి వంటి మత్తుపదార్థాలు, అక్రమాలను పెంచుతున్న ఈ జనాకర్షక పథకాలని, చైతన్యవంతులు హర్షించరు. పాలాభిషేకాలు,పాదపూజలు చేసే వారికంటే ఈ సైలెంట్ ఓటర్ల సంఖ్య వారి ప్రభావం కూడా ఎక్కువే. ఎన్నికల్లో ముంచేది, తేల్చేది వారే. మన ప్రభుత్వ పెద్దలు నిజాయితీ, నిరాడంబరంగా ఉంటే ప్రజానీకం కూడా ఉచితాలు ఆశించరు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాల్లోకి దిగి సొంత ఆస్తులు, పొలాలు పోగొట్టుకునే వారు అధికంగానే ఉన్నారు. అయితేనేటి విలాస సంస్కృతిలో, నేతలు మేస్తుంటే మనమెందుకు గట్టున ఉండాలనే ధోరణి కొంత పెరిగి స్థితిపరులు కూడా వృద్ధాప్య పింఛన్ల వంటి ప్రలోభాలకు లొంగిపోతుంటే సమాజం క్రమంగా అవినీతి మయమైపోతుంది. అందుకే విద్యుత్, పెట్రోల్, గ్యాస్ వంటి పన్నుపోట్లను రాజకీయనాయకుల అవినీతి, అక్రమాలను గట్టిగా వ్యతిరేకించలేని రాజీధోరణిలోకిపోతున్నారు. కొందరు నేతలు కోరేది కూడా అదే. క్రమశిక్షణ లేని జాతి పునాది లేని భవనం వంటిది.ఈ జనాకర్షక పథకాలతో ఒక విపక్షనేత చెప్పినట్లు చాక్లెట్ ఇచ్చి చైన్ లాక్కున్న విధంగా మన వద్ద నుండి పన్నుపోట్లతో రెట్టింపు లాక్కుంటున్నారు. సక్రమ పరిపాలన, పురపాలన లేక అవినీతి,అరాచకాలు పెరిగిపోతున్నాయి.గుడిలో గోల చేయకపోతే గుగ్గిలం వేసినంత పుణ్యం అనే సామెతలా, సమర్థత కలిగిన నేతలైనా నిజాయితీ పాలనతో దుబారా తగ్గించి అవసరమైన సంక్షేమ పథకాలను పేదలకే అందిస్తూ పెంచిన పన్నుల భారం తగ్గించి బీహార్, కేరళలో వలె మద్యపాన నిషేధం విధిస్తామని హామీలిస్తే సమాజం మొత్తానికి ప్రయోజనం గనుక ప్రజలు ముఖ్యంగా మహిళలు తప్పక ఆదరిస్తారు. ఇక ఎన్నికల పొత్తు విషయానికొస్తే టిడిపి పార్టీ కొంత ఊగిసలాటలోఉన్నా,జనసేన, వామపక్షాలతో పొత్తుపెట్టుకుంటే మంచిది. గతంలోవలె బిజెపితో శతృత్వం, ఇప్పుడు స్నేహంగాని అవసరంలేదు. అప్పుడు బిజెపిపై విద్యావంతులు, ప్రజానీకంలో ఇంత వ్యతిరేకత లేదు. గోలగోవింద స్వామి ముడుపులు వెంకటేశ్వర స్వామికి అనే సామెతలా అభివృద్ధి, దేశభక్తి, నిజాయితీ అని గోలచేస్తూ పేద, సామాన్య ప్రజానీకం, అద్వానీ బాట వీడి కార్పొరేట్ పెద్దలకు నిజాయితీగా ప్రజాసంపద,ప్రకృతి సంపదలను చౌకగా కట్టబెట్టుతుందనే అపఖ్యాతి వచ్చింది.బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ పోయి వెస్ట్ ఇండియా కంపెనీల హవా పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులపై ఇంత పన్నుల భారం లేదు. ఓట్లుపోతాయనే భయంతో ఉచిత విద్యుత్,ప్రత్యేకహోదా,ప్రత్యేకప్యాకేజీ వంటి వాటిపై యూటర్న్‌లతో టిడిపి దెబ్బతిన్నది. మళ్లీ యూటర్న్ సమంజసంకాదు. నిర్ణయాలు మంచివైతే, సహేతుకంగా వివరిస్తే ప్రజలు క్రమంగా గ్రహిస్తారు. తాత్కాలిక ప్రయోజనాలకంటే శాశ్వత ప్రయోజనాలే ముఖ్యం.నాయకుని వెంట ప్రజలు నడవాలి గాని,ప్రజల వెంట నాయకుడు కాదు.చివరగా మన ప్రతిపక్షనేతలు కూడాబాధ్యతగా మాట్లాడాలి.అధికారం కొరకు ఎన్నికల వేళ నేతలు మేనిఫెస్టోల్లో ఎన్నో చెబుతారు. ప్రజలు వాటిని నమ్మిగుడ్డిగా ఓట్లు వేయరు. ఇప్పటికే రాష్ట్రంపై 12లక్షల కోట్లరూపాయల అప్పులభారంఉన్నదని విపక్షాలే ఆరోపించాయి.అన్నీ అమలుచేయాలంటే ఆభారం మళ్లీ ప్రజలే గదామోసేది. లేకపోతే కొన్ని పథకాలైనా రద్దు చేయాలి. కనుక ఇకనైనా మన నేతలు అనుచిత పథకాల వల్ల పెరుగుతున్న దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యపరచాలి. ●

# అంతరిస్తున్న పులులను రక్షించుకోలేమా?



రుద్రరాజు

అటవీ ఆవరణ వ్యవస్థకే పులి ఒక శిఖరాయమానం. పర్యావరణ వ్యవస్థ శ్రేయస్సుకు పులులు ఎంతో కీలకం. అనేక జీవరాశుల మనుగడకు పులులు మూలం. అడవులు మన గలగాలన్నా, ఆవరణ వ్యవస్థ సమతౌల్యంగా ఉండాలన్న పులులు ఉండాల్సిందే. ముఖ్యంగా ఆహారగొలుసులో పులుల స్థానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహార గొలుసులో సమతుల్యతను స్థిరంగా ఉంచుతూ వాతావరణ పరిరక్షణలో పులులు కీలకపాత్ర పోషిస్తాయి.పులుల సంఖ్య తగ్గితే శాకాహార జంతువులు పెరిగి అవన్నీ చెట్లను అతిగా మేయవచ్చు. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే పులులను సంరక్షించడం అత్యావశ్యకం. అంటే పులులు ఉంటేనే అడవులు బాగుంటాయి.అడవులు బాగుంటేనే జంతుజాలం బాగుంటుంది. పులులు ఆరోగ్యకరమైన జీవావరణ వ్యవస్థకు సూచికలు. పులి చూపే గాంభీర్యం దాని నడక ఒక రాజసం. వన్యప్రాణి పులి మన జాతీయ జంతువు కూడా. అంతేకాదు ప్రపంచంలోనే పులుల జనాభాలో మనదేశానిదే అగ్రస్థానం. వందేళ్లక్రితం వరకు ఈభూమి మీద పులిరాజ్యాలు ఉండేవి. పులులు గణనీయంగా ఉండేవి. అటువంటి పులుల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. దీనికి పులుల ఆవాసాల ఆక్రమణ, ప్రకృతి విపత్తులు వలన పులుల ఆవాసాలు దెబ్బతినడం, విచక్షణరహితంగా పులులను వేటాడటం, అడవుల నరికివేత, మానవ-వన్యప్రాణి సంఘర్షణ, ఆహార లభ్యత తగ్గడం. అడవుల్లో అగ్నిప్రమాదాలు, పశువుల మేతను నియంత్రించకపోవడం, కలపేతర అటవీఉత్పత్తులను అధికంగా సాగుచేయడం,గనుల తవ్వకం, మౌలిక వసతుల విస్తరణతోపాటు పులి చర్మం, పులి ఎముకలు, గోర్లు, వెంట్రుకలు ఇలా దాని శరీరంలోని అన్ని భాగాలకూ అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో వాటిని విశృంఖలంగా వేటాడుతున్నారు. వీటన్నింటి ఫలితంగానే పులుల జనాభా క్షీణించడం ఆరంభమై క్రమేపి అవి అంతరించిపోయే జాతుల జాబితాకు చేరిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా1913లో దాదాపు లక్షవరకు పులులు ఉండేవి. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య 3200గా మారిపోయింది. ఈ వందేళ్ల కాలంలో దాదాపు 93శాతం పులులు అంతరించిపోయాయి. ఈ కారణంగానే 1986లోనే పులిని అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. ఈనేపథ్యంలో పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 2020 నుంచి యేటా జులై 29న గ్లోబల్ టైగర్ డేగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో పులులు ఉన్నాయి. ఈ దేశాల్లోని



మొత్తం పులుల్లో 75 శాతం భారత్‌లోనే ఉన్నాయి. బంగ్లాదేశ్, భూటాన్, కంబోడియా, చైనా, ఇండోనేషియా, మలేసియా, మయన్మార్ వంటి దేశాల్లో పులులు బాగా కనిపిస్తాయి.2010లో ప్రపంచవ్యాప్తంగా 3200పులులు ఉండగా 2020 ఆనాటికి ఆ సంఖ్య 3,900కి చేరింది. పులుల జనాభాలో పెరుగుదల సుమారు 22శాతం ఉందని గణాంకాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రపంచంలో 690 పులులు పెరగగా, ఒక్క భారత్‌లోనే వాటిసంఖ్య 500 పెరగడం విశేషం. జాతీయ జంతువైన పులి 1947లో 15వేల వరకూ ఉండగా 1972 నాటికి వీటి సంఖ్య 1827కు పడిపోయింది. ఈ సమయంలో పర్యావరణ పిరమిడ్‌లో పెద్దపులిని అగ్రసూచిగా భారత్ గుర్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం 'ప్రాజెక్టు టైగర్'ను ప్రారంభించింది. ప్రాజెక్టులో భాగంగా పులులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఇతర జంతువుల వధపై నిషేధాన్ని దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చారు. దానిని ఉల్లంఘించినవారికి జైలు శిక్షలు, పెద్ద మొత్తాలలో జరిమానాలు విధించారు. 1970సంవత్సరం వరకు పులుల వేటకు వ్యతిరేకంగా ఎటువంటి చట్టాలులేవు. దీంతో వివిధ కారణాల కోసం వేలల్లో వాటిని మట్టుపెట్టారు. 1940లో 40వేల పులులుండగా 1970ప్రారంభం ప్రాంతంలో వాటిసంఖ్య1800కు చేరింది. దాంతో కేంద్రప్రభుత్వం 1971లో పులులను వేటాడటంపై జాతీయస్థాయిలో నిషేధం విధించారు.పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యతకి పులులు ఎంత ముఖ్యమో గ్రహించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1973 ఏప్రిల్ 1న ఈ ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టింది. అప్పట్లో అంతరించడానికి సిద్ధంగా ఉన్న జాబితాలో పులులు చేరిపోయాయి. తొలిదశలో 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వులుఉండేవి. ప్రస్తుతం 75 వేల చదరపు కిలోమీటర్లు (దేశ భౌగోళిక విస్తీర్ణంలో 2.4 శాతం) విస్తీర్ణంలో 53కిపైగా టైగర్ రిజర్వులున్నాయి. పులుల సంఖ్యలో అన్ని రాష్ట్రాల కంటే మధ్యప్రదేశ్ ముందుంది. 2018 గణాంకాల ప్రకారం మధ్యప్రదేశ్ భూభాగంలో 526 పులులు ఉన్నాయి. కర్ణాటక 524 పులులతో రెండవస్థానంలో ఉండగా, ఉత్తరాఖండ్ 444 పులులతో మూడవస్థానంలో నిలిచింది. ప్రపంచంలో మొత్తం పులుల్లో మనదేశంలో 70 శాతం ఉన్నాయంటే ఈ టైగర్ ప్రాజెక్టు ఎంత విజయాన్ని సాధించిందో తెలుస్తోంది. భారత్‌లో పులులసంఖ్య పెరుగుతుందా లేదా అనేది తెలుసుకుని సంరక్షణ చర్యలు చేపట్టడానికి పులుల గణనఅనేది 2006 నుంచి ప్రతి నాలుగేళ్లకోసారి లెక్కిస్తున్నారు.సుమారు ఐదులక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ గణన సాగుతుంది. సృష్టిలోని ప్రతి జీవి విలువైనదే. ప్రతిదాని వల్ల అవసరం. ప్రయోజనం ఉన్నాయన్నది సత్యం. అన్ని జీవరాసులతోపాటు పులులను కూడా సంరక్షించుకోవాలి. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వాలు ప్రజలుకలిసి సాగాలి. దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పులుల దినోత్సవం జరపడం జరుగుతూఉంది.ఇది పులులసహజ ఆవాసాలను సంరక్షించడం, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ●

# మణిపూర్, అవిశ్వాసంపై చర్చకు విపక్షాల పట్టు

## వారమైనా అదే వాయిదాల పర్వం!

**న్యూఢిల్లీ, జులై 28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలై వారమైనా ఉభయసభల్లో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు జరగడం లేదు. మణిపూర్ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్లు, అధికార పక్షం ప్రతివాదనలతో వాయిదాల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం లోక్‌సభ మొదలైన వెంటనే, అవిశ్వాస తీర్మానంపై



తక్షణమే చర్చ జరపాలని డిమాండ్‌చేస్తూ విపక్ష సభ్యులు నిరసన చేపట్టారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ఎంతో కీలకమైన ప్రశ్నోత్తరాలను అనుమతించాలని కోరుకోవడం లేదా? అని సభ్యులను ప్రశ్నించారు. ఈ సమయంలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధురి మాట్లాడుతూ 1978 మే 10న పెట్టిన అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ అనుమతించిన వెంటనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దీనికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బదులిస్తూ, అన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని, 10 రోజుల్లోపు అవిశ్వాసంపై ఎప్పుడైనా చర్చించవచ్చన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యుల నిరసన కొనసాగడంతో తొలుత మధ్యాహ్నం 12 గంటలకు,ఆ తర్వాత కొద్దిసేపు చర్చ అనంతరం సభను స్పీకర్ సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఎంపి డెరెక్ ఒబ్రియన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్ష పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. వారి పేర్లను చదివి వినిపించిన ధన్‌ఖడ్, దీనిపై స్వల్ప చర్చకు అంగీకరిస్తున్నానని అన్నారు. దీనిపై సభ్యుల అభిప్రాయాన్ని చెప్పాలని కోరారు. విపక్ష సభ్యులు అనేక నోటీసులు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ, ప్రశ్నోత్తరాలు కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ క్రమంలోనే తృణమూల్ నేత డెరెక్ ఒబ్రియన్ కలుగజేసుకొని, ఆ విషయాలు 'తమకు తెలుసు'నని, విపక్షాలు ఇచ్చిన నోటీసులపై చర్చ జరగాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఒబ్రెయిన్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు. జులై 20న వర్షాకాల సమావేశాలు మొదలైన తొలిరోజు నుంచి మణిపుర్ అంశంపై లోక్‌సభ, రాజ్యసభలు విపక్షాల నినాదాలతో హోరెత్తుతున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రకటన చేయడంతో పాటు ఆ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇలా అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉభయసభలు మరోసారి వాయిదా పడ్డాయి.

# అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు

# ఇస్రో ముందడుగు

- పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌లో నాలుగో దశ మరింత కిందికి
- ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్
- అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన
- రేపే షార్ నుంచి రాకెట్ ప్రయోగం
- ఏడు సింగపూర్ ఉపగ్రహాలతో రోదసి పయనం
- నేటి ఉదయం 5 గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం



**శ్రీహరికోట (తడ), జులై 28 ప్రభాతవార్త**

అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త పరిశోధనకు సిద్ధమైంది. ఆదివారం ఉదయం జరగనున్న పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌లో డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇటీవల అంతరిక్షంలో వ్యర్థాల సమస్య ప్రపంచ శాస్త్రవేత్తలకు సైతం ఇబ్బంది కలిగిస్తోంది. ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత అదే ప్రాంతంలో నాలుగో దశ పరిభ్రమిస్తుండటం వల్ల లేదా ఒకచోటే ఉండటం వల్ల ఆ మార్గంలో తిరిగే ఉపగ్రహాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఫలితంగా అంతరిక్షంలోనే కొన్నిసార్లు ఢీకొనడం, ఉపగ్రహాల కాలపరిమితి ముందే తీరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీన్ని కొంత అడ్డుకునేందుకు అంతరిక్ష పరిశోధకులు కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మన పిఎస్ఎల్వి సి-56 రాకెట్ నాలుగో దశ పని పూర్తయిన తర్వాత కిందికి తీసుకొచ్చి భూమికి ఎటుచూసినా 300 కిలోమీటర్ల దూరంలో చేరేలా పరిశోధన చేస్తున్నారు. వృత్తాకార కక్ష్యలో ఇది ఆ స్థానంలో పరిభ్రమిస్తుంది. భూమి ఆకర్షణ శక్తికి దగ్గరగా ఉండటం వల్ల కొద్దిరోజులు తిరిగి పడిపోయే అవకాశం కూడా ఉంది. దీనివల్ల ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌లో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను వారు కోరుకున్న నిర్ణీత కక్ష్యలోకి చేర్చడం ద్వారా ఇస్రో వాణిజ్య లాభాలను ఆర్జించనుంది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 422.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువు గల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. పిఎస్ఎల్వి సిరీస్‌లో ఇది 58వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో 17వ ప్రయోగం. ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్-ఎస్ఎఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రిపగలు కూడా స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగల ఈ ఉపగ్రహం సింగపూర్ దేశానికి సుదీర్ఘకాలం సేవలు అందిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఉపగ్రహం బరువు 352 కిలోలు కాగా, దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో డిఎస్‌సార్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను ఒకే కక్ష్యలో చేరుస్తున్నారు. ఇందులో నాన్‌యంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్‌ఎఎం, స్కూబ్-2 అనే ఉపగ్రహాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎలైనా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఓఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాషియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శనివారం ఉదయం ఐదు గంటలకు ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియలో రెండవ దశ, నాలుగవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. రెండవ దశలో 41 టన్నులు, నాలుగవ దశలో 1.6 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపడంతో పాటు రాకెట్‌లోని అన్ని వ్యవస్థలను సరి చూసుకొని ప్రయోగాన్ని చేపడతారు. పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌లోని మొదటి దశ 139 టన్నుల ఘన ఇంధనంతో, మూడవ దశ 7.65 టన్నుల ఘన ఇంధనంతో ఇప్పటికే నింపి ఉన్నారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు కలిగి ఉంది. ప్రయోగం జరిగిన తర్వాత 535 సెకన్ల వ్యవధిలో ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఇస్రో ప్రయోగిస్తున్న ఈ రాకెట్ పూర్తిగా కమర్షియల్ అయినప్పటికీ మన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పడానికి డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తోంది. ఈ పరిశోధనలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు విజయం సాధించాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 52

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 52 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,486కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,116మంది కోలుకోగా 1455 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,109కి చేరగా, 80,21,487మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,099కి చేరింది. అందులో 68,34,141మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు.

# 19 సంవత్సరాల తరువాత మొదటి సారి ఓ మహిళకు సింగపూర్‌లో ఉరిశిక్ష అమలు!

**సింగపూర్, జులై 28:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఓ మహిళను సింగపూర్ ఉరితీసింది. స్థానికంగా ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం దాదాపు 20 ఏళ్లలో ఇది తొలిసారి కావడం గమనార్హం. ఈ విషయంలో హక్కుల సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ ప్రభుత్వం ఈ శిక్షను అమలు చేసింది. సారిదేవి దామని (45)కి విధించిన ఉరిశిక్ష శుక్రవారం అమలయింది అని సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో ఓ ప్రకటనలో తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. నేరారోపణలు, శిక్షకు వ్యతిరేకంగా ఆమె అప్పీల్ చేసుకున్నప్పటికీ 2022 అక్టోబర్‌లో కోర్టు దాన్ని కొట్టివేసింది. అధ్యక్షుడు సైతం ఆమె క్షమాభిక్ష అభ్యర్థనను తిరస్కరించారు. అంతకుముందు 2004లో యెన్ మే వూయెన్ (36) అనే మహిళకు ఇదే తరహా కేసులో ఉరిశిక్ష అమలయింది. ఇదిలా ఉండగా సింగపూర్‌లో ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మాదకద్రవ్యాల నిరోధక చట్టాలు అమలులో ఉన్నాయి. 500 గ్రాములకు మించి గంజాయి, 15 గ్రాములకుపైగా హెరాయిన్‌ను రవాణా చేస్తూ పట్టుబడితే మరణశిక్ష విధించవచ్చు. అనేక దేశాలు ఉరిశిక్ష విషయంలో వెనక్కి తగ్గినప్పటికీ సింగపూర్ మాత్రం మానవ హక్కులను కాలరాస్తూ డ్రగ్స్ సంబంధిత నేరాల్లో దోషులను ఉరితీస్తోంది అని హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. అయితే మరణశిక్షల అమలు సింగపూర్‌ను ఆసియాలోని సురక్షితమైన దేశాల్లో ఒకటిగా నిలుపుతోందని ప్రభుత్వం వాదిస్తోంది. డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో మరో దోషిని ఆగస్టు 3న ఉరితీసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.



# నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి ఎంపిల బృందం

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపుర్ అంశంపై పార్లమెంట్ ఉభయసభలు అట్టుడుకుతున్నాయి. ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబట్టడంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈశాన్యరాష్ట్రమైన మణిపుర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానవీయ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కల్లోలిత మణిపుర్‌లో పర్యటించేందుకు విపక్ష పార్టీల కూటమి ఇండియా నేతలు సిద్ధమయ్యారు. జులై 29న 20 మంది ఎంపిలతో కూడిన ప్రతినిధి బృందం విమానంలో మణిపుర్ బయల్దేరి వెళ్లనుంది. తొలిరోజు పునరావాస శిబిరాలను సందర్శించి అక్కడి బాధితులతో మాట్లాడనున్నారు. జులై 30న గవర్నర్‌ను కలవనున్నారు. ఈ మేరకు ఇప్పటికే అపాయింట్‌మెంట్ తీసుకున్నట్లు సమాచారం. మణిపుర్‌కు వెళ్లే ఎంపిలు, అధిర్ రంజన్ చౌధురి, గౌరవ్ గగోయ్, రాజీవ్ రంజన్‌సింగ్, సుస్మితాదేవ్, కణిమొళి, సంతోష్ కుమార్, ఎ.ఎ.రహీం, మనోజ్‌కుమార్ ఝా, జావేద్ అలీ ఖాన్, మహువా మజి, పిపి మహమద్ ఫైజల్, అనిల్ ప్రసాద్ హెగ్డే, ఇ.టి.మహ్మద్ బషీర్, ఎన్.కె.పేమ్‌చంద్రన్, సుశీల్‌గుప్తా, అర్వింద్ సావంత్, డి.రవికుమార్, తిరుమవలన్, జయంత్‌సింగ్, పూలోదేవినేతం తదితరులున్నారు.

# ప్రకృతి ఎంతో ఇస్తోంది.. అలాగని మన బాధ్యతలను మరవద్దు

# జి20 సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 28:** నదులు తమ నీటిని తాగవు, చెట్లు తమ పండ్లను తినవు. మేఘాలు కూడా తమ నీటి ద్వారా ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలను తినవు. ప్రకృతి మనకు ఎంతో అందిస్తుంది. మనం కూడా ప్రకృతికి ఎంతో కొంత అందించాలి అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మాతృభూమిని రక్షించడం, సంరక్షించడం మన ప్రాథమిక బాధ్యత. ఇవాల్టి వాతావరణ పరిస్థితులు ఇవే చెబుతున్నాయి. ఎందుకంటే ఈ బాధ్యతను చాలా మంది విస్మరించారు. విపత్తుల లాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అంటూ ప్రధాని మోడీ మరోసారి గుర్తుచేశారు. శుక్రవారం చెన్నై వేదికగా పర్యావరణం, వాతా వరణ సుస్థిరతపై జి20 మంత్రుల సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్స వంలో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. చరిత్ర, గొప్ప సంస్కృతితో కూడిన చెన్నైకి విచ్చేసిన జి20 మంత్రులకు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ మామల్లపురంని అన్వేషించడానికి కొంత సమయం లభిస్తుందని ఆశిస్తున్నానని అక్కడున్న రాతి శిల్పాలు, గొప్పకళలను తప్పక సందర్శించాలని జి20 ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం రాసిన తిరుకురల్ నుంచి ఉటంకిస్తూ సాధువు తిరువల్లువర్ గ్రంథంలో చెప్పిన విషయానలు ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. జలాలను పైకి లాగిన మేఘం వర్షం రూపంలో తిరిగి ఇవ్వకపోతే మహాసముద్రాలు కూడా కుంచించుకుపోతాయి అని పేర్కొన్నారు. భారతదేశంలో సాంప్రదాయ జ్ఞానం ఆధారంగా, వాతావరణ చర్య తప్పనిసరిగా అంత్యోదయను అనుసరించాలని మోడీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ముఖ్యంగా వాతావరణ మార్పు, పర్యావరణ సమస్యలవల్ల ప్రభావితమ వుతాయి. యుఎన్ క్లైమేట్ కన్వెన్షన్, పారిస్ ఒప్పందం కింద ఉన్న కట్టుబాట్లపై మెరుగైన చర్య అవసరం అని ప్రధాని గుర్తుచేశారు. భారతదేశం తన ప్రతిష్ఠాత్మకమైన విధానాల వైపు పయనిస్తుందని నిర్దేశించిన 2030 లక్ష్యానికి తొమ్మిదేళ్ల ముందుగా శిలాజ రహిత ఇంధన వనరుల నుంచి దాని వ్యవ స్థాపించిన విద్యుత్ సామర్థ్యాన్ని సాధించిందని ప్రధాని మోడీ తెలిపారు. నేడు, వ్యవస్థాపించిన పునరుత్పాదక ఇంధన సామ ర్థ్యం పరంగా ప్రపంచంలోని మొదటి 5దేశాలలో భారతదేశం ఒకటని, 2070 నాటికి నెట్ జీరో సాధించాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించుకున్నామని మోడీ తెలిపారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, సిడిఆర్ఐ, లీడర్‌షిప్ గ్రూప్ ఫర్ ఇండస్ట్రీ ట్రాన్సి షన్‌తో సహా భాగస్వామ్యం ద్వారా తమ భాగస్వామ్య దేశాలతో కలిసి పని చేస్తూనే ఉన్నా మన్నారు. భారత దేశం ఒక పెద్ద వైవిధ్య దేశమని, జీవ వైవిధ్య పరి రక్షణ, రక్షణ, పునరు ద్ధరణ, సుసం పన్న తపై చర్యలు తీసుకోడంలో దేశం నిలకడగా ముం దంజలో



ఉందని మోడీ పేర్కొ న్నారు. గాంధీనగర్ ఇంప్లి మెంటేషన్ రోడ్‌మ్యాప్ , ప్లాట్‌ఫారమ్ ద్వారా అడవుల్లో మంటలు, మైనింగ్ కారణంగా ప్రభావితమైన ప్రాధాన్యతా ప్రకృతి దృశ్యాలలో పునరుద్ధరణను గుర్తిస్తు న్నందుకు సంతోషిస్తున్నానన్నారు. మన గ్రహంలోని ఏడు పెద్దపులి జాతుల సంరక్షణ కోసం భారతదేశం ఇటీవల ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రారంభించిందన్నారు. ఇది ప్రాజెక్ట్ టైగర్ నుంచి ఒక మార్గదర్శక పరిరక్షణ చొరవ అని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్ టైగర్ ఫలితంగా నేడు ప్రపంచంలోని 70 శాతం పులులు భారత దేశంలోనే ఉన్నాయి. ప్రాజెక్ట్ లయన్ ప్రాజెక్ట్ డాల్ఫిన్ కోసం పనిచేస్తున్నామని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిషన్ అమృత్‌సరోవర్ నీటి సంరక్షణ కార్యక్రమం గురించి కూడా వివరించారు. ఈ మిషన్ కింద, కేవలం ఒక సంవత్స రంలోనే అరవై మూడువేలకు పైగా నీటి వనరులను అభివృద్ధి చేశారని తెలిపారు. పరస్పర సహకారం, బాగ స్వామ్యం ద్వారా సాంకేతికత సహాయంతో అమలు గురించి మోడీ వివరించారు. ప్రకృతి తల్లిపటబాధ్యతలను మరచి పోకూడదని పునరుద్ఘాటించిన ప్రధాని తల్లి స్వభావం విచ్చి న్నమైన విధానాన్ని ఇష్టపడదని తెలిపారు. వసుదైవ కుటుం బకం ఒకభూమి, ఒక కుటుంబం, ఒకేరకమైన భవిష్యత్తును భూతల్లి ఇష్టపడుతుందని, ఈ సమావేశం విజయవంతం కావాలంటూ మోడీ ఆకాక్షించారు.

# ఇండో-పసిఫిక్‌లో భారత్ విడదీయలేని భాగస్వామి: జపాన్



**టోక్యో, జులై28:** ఇండో-పసిఫిక్ జపాన్‌కు భారత్ విడదీయలేని భాగస్వామి అని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి యోషిమస హయషి పేర్కొన్నారు. ఆయన రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఢిల్లీకి చేరుకొన్నారు. శుక్రవారం ఇండియా-జపాన్ ఫోరమ్‌లో ప్రసంగించారు. భవిష్యత్తులో భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని చెప్పారు. ఇండో-పసిఫిక్ క్షేత్రంలో యధాతథ పరిస్థితిని బలవంతంగా మార్చేందుకు యత్నిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. హిరోషిమాలో మేలో జరిగిన జీ-7 సదస్సులో సభ్యదేశాల నాయకులు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ జీ-20 నాయకత్వాన్ని విజయవంతం చేసేందుకు కలిసి పనిచేయడానికి జపాన్ చాలా ఉత్సాహంగా ఉందని హయషి పేర్కొన్నారు. తాము త్వరలో జరగనున్న ఇంటర్ గవర్నమెంటల్ ఫోరమ్‌పై దృష్టిపెట్టామన్నారు. గ్లోబల్ సౌత్‌గా అభివర్ణించే పేద దేశాల సమస్యలను తీర్చకపోతే అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలనే పిలుపు కేవలం నినాదంగా ఉండిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ, భారత్‌కు జపాన్ సహజమిత్ర దేశమని అభివర్ణించారు. క్వాడ్ విషయంలో తాను ఆశాభావంతో ఉన్నట్లు వెల్లడించారు. ప్రతి క్వాడ్ సమావేశం అజెండా ఆధారంగానే జరుగుతుంది. మేము వివిధ అంశాలపై పనిచేసేలా చేస్తుంది. మేం ఎటు పయనిస్తున్నామన్న దానిపై చాలా ఆచోచనలున్నాయి. 1945-50 మధ్యలో పుట్టుకొచ్చిన అలయన్స్ వంటి మార్గంలో వెళ్లడంలేదు. మేం క్వాడ్‌ను 2017లో పునరుద్ధరించాం.

# గవర్నర్‌ను వదిలేసి వెళ్లిపోయిన విమానం ఎయిర్ ఏసియా క్షమాపణ




**బెంగళూరు, జులై 28:** బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 నుంచి కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్‌ను ఎక్కించుకోకుండానే ఎయిర్ ఏసియా విమానం హైదరాబాద్‌కు బయలుచేరింది. ఈ ఘటన జులై 27 మధ్యాహ్నం చోటు చేసుకుంది. గవర్నర్ టెర్మినల్‌కు చేరుకోవడంలో ఆలస్యమైందని ఎయిర్‌లైన్స్ చెబుతుండగా, గవర్నర్ విమానాశ్రయ లాంజ్‌లో వేచి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. గవర్నర్‌ను ఎక్కించుకోకుండా విమానయాన సంస్థ ప్రోటోకాల్‌ను ఉల్లంగించిందని అధికారులు అన్నారు. గెహ్లాట్ హైదరాబాద్ వెళ్లడానికి ఆ రోజు మధ్యాహ్నం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన లగేజీని కూడా ఎయిర్ ఏసియాలో ఎక్కించారు. వివిపి లాంజ్ నుంచి ఆయన టెర్మినల్ 2కు చేరుకునేలోపు విమానం టేకాఫ్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. గవర్నర్ టెర్మినల్ వరద్ద బోర్డింగ్ గేట్‌కు చేరుకోవడం ఆలస్యం కావడం వల్ల విమానం వెళ్లిపోయిందన్నారు. గవర్నర్ ప్రోటోకాల్ టీమ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, గవర్నర్ సమయానికి ముందవే వివిఐపి లాంజ్‌కు చేరుకుని వేచి ఉన్నారు. గవర్నర్ మధ్యాహ్నం 1.30గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారని, టెర్మినల్ 1 లోని వివిఐపి లాంజ్‌లో వేచి ఉన్నారని, ఆయన రాక గురించి ఎయిర్‌లైన్ గ్రౌండ్ సిబ్బందికి కూడా సమాచారం అందించామని ప్రోటోకాల్ ప్రకారం గవర్నర్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అధికారి తెలిపారు. విమానం 15972, మధ్యాహ్నరం 2.05 గంటలకు టేకాఫ్ కావాల్సి ఉంది. గవర్నర్ మధ్యాహ్నం 2.06 గంటలకు టెర్నిరల్ 12 నుంచి టెర్మినల్ 2 కి చేరుకున్నారు. అయితే ఆలస్యమని పేర్కొంటూ ఎయిర్‌లైన్ సిబ్బంది ఆయన బోర్డింగ్‌ను అనుమతించడానికి నిరాకరించినట్లు అధికారి చెప్పారు. ప్రోటోకాల్ ఆఫీసర్ కథనం ప్రకారం, విమానం మధ్యాహ్నం 2.27గంటలకు బయలుదేరింది. గవర్నర్‌ను అక్కడే వదిలేసి విమానం టేకాఫ్ అయింది. 90 నిమిషాల అనంతరం మరో విమానంలో గవర్నర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్ ఏసియా సిబ్బంది నిర్వాకంపై గవర్నర్ ప్రోటోకాల్ అధికారులు విమానాశ్రయంలో ఫిర్యాదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. దీనికి సంబంధించి విచారణ జరుపుతున్నామని, తగిన చర్యలు తీసుకుంటామని ఎయిర్‌లైన్ సంస్థ ఓ ప్రకటనను విడుదలచేసింది. గవర్నర్‌కు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా మని, ఇందుకు క్షమాపణలు చెబుతున్నామని ఎయిర్ ఏసియా ప్రకటించింది. దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. వృత్తిపరంగా అత్యున్నత ప్రమా ణాలు, ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉండడానికే ప్రాధాన్యత నిస్తామని తెలిపింది. గవర్నర్ కార్యాలయంతో తమ సంబం ధాలను ఎప్పుడూ గౌరవిస్తామని, ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

# మణిపూర్‌లో హింసాత్మక ఘటనలపై ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయని సిబిఐ

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించిన ఆరు కేసులను దర్యాప్తు చేపట్టిన సిబిఐ ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని శుక్రవారం అధికారులు తెలిపారు. గత నెల రాష్ట్ర పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్‌లను తీసుకున్న సిబిఐ దర్యాప్తు మొదలెట్టిందని వారు అన్నారు. అయితే ఆ ఎఫ్ఐఆర్‌లను మళ్లీ నమోదు చేసుకుని నెల రోజులు కావస్తున్నప్పటికీ, సంబంధిత కేసుల సున్నిత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాటిని వివరాలను సిబిఐ బహిర్గతం చేయలేదు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి తమకు ఆ ఆరు కేసులను అప్పగించగా వాటిని దర్యాప్తు చేయడానికి గత జూన్‌లోనే డిఐజి ర్యాంకు అధికారి నేతృత్వంలో సిట్‌ను సిబిఐ ఏర్పాటు చేసిందని వారు అన్నారు. అయితే ఈ కేసులను క్లిష్టమైన పరిస్థితుల నడుమ సిట్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

# కారు పార్కింగ్ కోసం..సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు



**బెంగళూరు, జులై 28:** మెట్రో నగరాల్లో కారు పార్కింగ్ బాధల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా బయటకు వెళ్లినప్పుడు కారు పార్క్ చేసేందుకు స్థలం దొరకడం పెద్ద సవాల్. ఇక విఐపిలు, సెలబ్రిటీలు నివసించే ప్రాంతాల్లో వారిని చూసేందుకు వచ్చే వారితో ఆ ప్రాంతం నిత్యం బిజీగా ఉంటుంది. పలు సందర్భాల్లో చుట్టుపక్కల నివసించే వారికి కూడా ఇబ్బందులు తప్పవు. సరిగ్గా ఇలాంటి పరిస్థితే ఎదురై, విసిగిపోయిన ఓ పెద్దాయన ఏకంగా సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు. మీ కోసం వచ్చే వారితో ఈ ప్రాంతంలో పార్కింగ్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిఎంకు ఫిర్యాదుచేశాడు. బెంగళూరులో సిఎం సిద్ధరామయ్య ఇంటికి ఎదురుగా నరోత్తమ్ అనే వృద్ధుడు నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం సిఎం ఇంటి నుంచి వస్తున్న కాన్వాయ్‌ను అతడు అడ్డుకున్నారు. ఈ ఘటనతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే తాను సిఎంతో మాట్లాడాలని కోరడంతో అధికారులు అనుమతించారు. సిఎం ఉన్న కారు వద్దకు వెళ్లిన అతడు, మిమ్మల్ని చూసేందుకు వచ్చే వారు వాహనాలు ఇష్టం వచ్చినట్లు పార్క్ చేయడం వల్ల నేను నా కుటుంబసభ్యులు మా కార్లను బయటికి తీయలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో మాకు కారు పార్కింగ్ కోసం స్థంల దొరకడం లేదు. గత ఐదేళ్లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇకపై మేం దీన్ని భరించలేం అని చెప్పడంతో పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కర్ణాటక సిఎంగా ఎన్నికైన తర్వాత సిద్ధరామయ్య, తన అధికారిక నివాసానికి మారలేదు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయన నివాసం ఉంటున్న ఇంటినే ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సిఎం అధికారిక బంగ్లాను ఖాళీ చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలిసింది.

యడియూరప్ప త్వర లోనే అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారని, ఆగస్టులో సిద్ధరామయ్య అందులోకి మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# చాలించండి నాటక ప్రదర్శనలు, టిఎంసి ఎంపిపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, జులై28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపచేస్తు న్నాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆప్ తదితర పార్టీల ఎంపిలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ ఘర్షణలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖడ్ మధ్య వాడివేడి సంభాషణ జరిగింది. చివరికి సభ అర్ధాంతరంగా వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, వామపక్షాలు, టిఎంసి, ఎస్పీ, ఆప్, ఎన్సీపి, డిఎంకె పార్టీలకు చెందిన 47 మంది ఎంపిలు శుక్రవారం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. నోటీసులిచ్చిన ఎంపిల పేర్లను రాజ్యసభ చైర్మన్ ధనఖడ్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా స్వల్పకాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ప్రతిరోజు ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించారని, ఈ సమాచారం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. వరుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతిరోజూ రూల్267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏళ్లలో ఇలాంటి ఎన్ని నోటీసులకు అనుమతి లభించిందో సభకు తెలుసన్నారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనది. ఎంపిలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదన్నారు. దీంతో డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ ఇదంతా మాకు తెలుసు అన్నారు. ఈ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. ధనఖడ్ స్పందిస్తూ దీని గురించి మీకు తెలుసని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు.

మీరు వింటే మీకు అర్థమవుతుంది అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధనఖడ్ కోరారు.

# 2200 కిలోమీటర్ల మైలురాయికి చేరిన లోకేష్ యువగళం పాదయాత్ర



- ఆక్వారంగానికి రూ.1.50కి విద్యుత్ అందిస్తాం
- ఒంగోలు డైరీ పాడిరైతులకు అండగా నిలుస్తాం
- జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం
- టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**ఒంగోలు, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2200 కిలోమీటర్ల మైలు రాయికి శుక్రవారం త్రోవగుంట వద్ద చేరింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర సమస్యల పరిష్కారాని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు హామి ఇస్తూ శిలా ఫలకాన్ని త్రోవగుంట 1వ వార్డులో ఆవిష్కరించారు. పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగయువత, రైతులు, గ్రానైట్ రంగం ప్రతినిధులు తదితరులు లోకేష్‌ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గ్రానైట్ రంగం ప్రతినిధులతో మాట్లాడుతూ దోపిడి దారులు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. దోపిడీదారు జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులేనన్నారు. మైనింగ్ రంగంపై ఆధారపడినవారు కూడా జగన్ బాధితులేనని ఆయన స్పష్టంచేశారు. గ్రానైట్ పరిశ్రమపై రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షల మంది ఆధారపడి ఉన్నారని, ఆ రంగాన్ని ముఖ్యమంత్రి దెబ్బకొట్టారన్నారు. జగన్ మైనింగ్ కంపెనీకోసం రాష్ట్రంలోని ఇతర మైనింగ్ కంపెనీలను వేధిస్తున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమను జగన్ మోసం చేసి సంక్షోభంలో నెట్టాడన్నారు. జిఒ 42 ను తెచ్చి రాయల్టీని 100 శాతం పెంచాడని, జివో 65 తెచ్చి డెడ్‌రెంట్‌ను 10రెట్లు పెంచాడన్నారు. జగన్ చీమకుర్తి వచ్చిన సందర్భంలో అనేక హామీలు ఇచ్చి మాటతప్పారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన గ్రానైట్ పాలసీని తీసుకొస్తామని, అదే విధంగా కరెంట్ ధను తగ్గిస్తామని, మైనింగ్ పరిశ్రమలను ఆదుకునే బాధ్యతను తానే తీసుకుంటామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక 2.30 లక్షలు ఉద్యోగాలు బర్తీచేస్తామని చెప్పి ముఖం చాటేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు యువగళం పథకం ద్వారా ప్రతినెల 3,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఆయన స్పష్టంచేశారు. ప్రభుత్వ, ప్రైవేటు స్వయం ఉపాధి రంగాల ద్వారా 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రకాశం జిల్లాలను ఫార్మాహబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు తగ్గిస్తామన్నారు. వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో అన్నదాతలు సంక్షోభంలో కూరుకుపోయారని తెలిపారు. ఆక్వారంగానికి ఎలాంటి షరతులు లేకుండా యూనిట్‌కు రూ.1,50 పైసలకు విద్యుత్ అందజేస్తామన్నారు. ఒంగోలు డైరీని పునరుద్ధరించి పాడిరైతులు అండగా నిలుస్తామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతులకు ఏడాదికి 20వేలు ఆర్థికసహాయం అందజేస్తామన్నారు. అనంతరం పాదయాత్ర సంతనూతలపాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. రెండు పాటు ఒంగోలులో జరిగిన పాదయత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభించింది. దామచర్ల ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంలో ఉన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను హామీ



పెనుగంచిప్రోలులో మునేటి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులను పరామర్శిస్తున్న సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూలై 28, ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో మునేరు పొంగి ప్రవహించటంతో నిరాశ్రయులైన బాధితులందరికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలులో శ్రీతిరుపతమ్మవారి వారధిపై నుండి మునేరు ప్రవహించటంతో గ్రామ తీరంలోని కాలనీలు వరద ముంపుకు గురయ్యాయి. బాధితులను అమ్మవారి సత్రం వద్దకు చేర్చి సురక్షిత చర్యలను అధికారులు చేపట్టారు. శనివారం ప్రభుత్వవిప్ ఉదయభాను వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించి వారికి అల్పాహారం, భోజనం, నిత్యావసర సరుకులను స్వయంగా అందజేశారు. ఉదయం ఐతవరం వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై (ఎన్‌హెచ్-65) మునేరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలను పోలీసులు నిలివేసి ప్రత్యామ్నాయ మార్గంలో వాటిని పంపే కార్యక్రమం చేపట్టారు. దీంతో హైవేపై వాహనాలు నిలిచిపోగా ఆయా వాహనాల యజమానులకు ఉదయభాను, వైఎస్ఆర్‌సిపి శ్రేణులు అల్పాహారం, మంచినీరు అందజేశారు. టోల్‌గేటు వద్ద బారులు తీరిన వాహనాల వద్ద కూడా వాహన చోదకులకు ఉదయభాను-విమలాభాను దంపతులు మంచినీరు, ఆహారం అందించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని వసతులు సమకూరేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం క్రితం రోజు మునేరు ఆవల మేకలు, గొర్రెలు కాచేందుకు వెళ్ళి, వరదలో చిక్కుకుపోయిన కాపరి వెంగనాయకునిపాలెం గ్రామానికి చెందిన కాపరి చేతుల వెంకటేశ్వర్లును కాపాడేందుకు జిల్లా కలెక్టర్ డిల్లీరావుతో సంప్రదించారు. మునేరు, వాగుల మధ్య చిక్కుకుపోయిన కాపరిని, మేకలను శనివారం ఉదయం కాపాడిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను అభినందించారు. పట్టణంలోని 24వ వార్డులోగల యానది కాలనీ వాసులు తమ నివాసాలు వరద ముంపుకు గురికాగా వారికి సహాయ చర్యలను ఉదయభాను పర్యవేక్షించారు. సమీపంలోని ఉర్దూ పాఠశాలకు 15 కుటుంబాల వారిని తరలించి వసతి, భోజన సదుపాయాలు కల్పింపజేశారు. బాధితులకు జగన్న కాలనీలో స్థలాలు ఏర్పాటుఏసి తానే సొంత ఖర్చుతో గృహాలు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. బాధితులు స్థానిక కౌన్సిలర్‌కు తమ పేర్లు ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో ఉదయభానుతోపాటు పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఇపిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వీతేజ్

**విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వీతేజ్ సూచించారు. ఈ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలను పర్యవేక్షించడానికి జిల్లా కేంద్రాల్లో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయంలో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ నియంత్రణలో ఈ పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వున్న టోల్ ఫ్రీ నెంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫాను లేదా అధిక వర్షాల వలన విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలకు సంబంధించి అన్ని పనులు పూర్తయే య వరకు 24 బై 7 ఈ పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయి అన్నారు. ప్రజలు తమ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం, ఇతర సరఫరా సంబంధిత సమస్యలు పరిష్కరించడానికి ఆయా సర్కిల్ పరిధిలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, ఏలూరు 9440812702, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం 9440812583 సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం 9440812487, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విజయనగరం 9440812447, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్ శ్రీకాకుళం 9440812386. ఈ నెంబర్లను సంప్రదించవల్సిందిగా వినియోగ దారులకు సూచించారు.

# ఐఐటి విద్యార్థులకు ఏరియల్ సర్వేపై అవగాహన

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),జూలై 28 ప్రభాతవార్త** ఏర్పేడులోని తిరుపతి ఐఐటి విద్యార్థులకు శుక్రవారం ఏరియల్ సర్వే కార్యక్రమాలపై నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సంస్థ సారధ్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మ్యాపింగ్ ఏరియల్ సర్వే ఆర్‌వి అసోసియేట్స్ డైరెక్టర్ బివి రెడ్డి సారధ్యంలో




విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ చొరవతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే సంస్థకు చెందిన ప్రతినిధి బివి రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏరియల్ సర్వే మొట్టమొదట నిర్వహిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వివరించారు. విద్యార్థులకు హెలికాప్టర్ వద్దకు తీసుకెళ్ళి సర్వే గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు రక్షణ' పథకంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చితమైన సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశంలో ఎన్నో ప్రాజెక్టులు చేసినప్పటికి ఈ స్థాయిలో మొదటి నుంచి చివర వరకు భూసర్వే చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. తిరుపతి జిల్లాలో దాదాపు సర్వే పూర్తి కావచ్చిందని బివి రెడ్డి వివరించారు. ఇప్పటికే తమ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లాలో సర్వేలు పూర్తి చేసినట్లు వివరించారు. తిరుపతి జిల్లాలో కూడా అతి త్వరలో పూర్తి చేస్తున్నట్లు వివరించారు. సర్వే పూర్తి అయితే భవిష్యత్తులో భూ సమస్యలు వచ్చే అవకాశం దాదాపు ఉండదని వివరించారు. ఏదైనా హద్దులు కూడా ఒక చిన్న సెల్ ఫోన్, కంప్యూటర్ ద్వారా ఎవరైనా ఎక్కడ నుంచి అయినా సర్వే వివరాలను పరిశీలించుకోవచ్చునన్నారు. ఈ సర్వే పూర్తి అయిన వెంటనే ప్రతి ఒక్కరికి వారి భూ హద్దులను రికార్డుల రూపంలో ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. దీనివల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రోజుకు 400నుంచి 500 ఎకరాల్లో సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఏ ప్రాంతంలో ఎంత మేరకు భూమి ఉంది? వినియోగం తదితర వాటిలపై వివరాలు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించే కాకుండా దేశంలో వివిధ విభాగాలకు ఈ డేటాను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఐఐటి తిరుపతి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ రామకృష్ణగొర్తి, నవ విష్కారణ్ సంస్థ గురించి వివరించారు. హబ్ అధ్వర్యంలో ఎన్నో అవకాశాలున్నాయని నాలుగు విభాగాల్లో అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ పంచాక్షరి, మురళీకృష్ణ, తిరుపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రఘూరామరాజు, అర్‌వి సంస్థ ప్రతినిధులుపలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి జోగి రమేష్

## ఆందోళన,నిరసన వ్యక్తం చేసిన జనసైనికులు




**అమలాపురం,జూలై 28,ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర గృహనిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ జనసేనపార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో అమలాపురం జనసేన కార్యకర్తలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఇందుకు సంబందించి మంత్రి జోగి రమేష్ ఇటీవల జనసేనాని పవన్‌కల్యాణ్‌పై పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసారు. అమలాపురంలో శుక్రవారం జరిగే వివిద కార్యక్రమాల్లో పాల్గొంనేందుకు వస్తున్న సందర్భంను పురష్కరించుకుని మంత్రి జోగి రమేష్ పవన్‌కల్యాణ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జనసేన నేత లింగోలు పండు ఆద్వర్యంలో స్థానిక గడియారస్థంభం వద్ద ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. మంత్రికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు మంత్రి దిష్టిబొమ్మతో పాటు, కారు, లింగోలు పండు, ముస్సిపల్ ప్రతిపక్షనేత యేడిద శ్రీను, వీర మహిళలను అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆదే విషయాన్ని తెలుసుకున్న మంత్రి జోగి రమేష్ మరోసారి పవన్‌కల్యాణ్‌పై తీవ్రంగా అనుచితంగా మాట్లాడారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేనపార్టీలోని మరో వర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన ఎదుట జనసేన కార్యకర్తలు బైటాయించి వీర మహిళలను విడిచిపెట్టాలని, మంత్రి రమేష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆందోళన చేపట్టారు. ఎట్టిబత్తులతో మరి కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకుని కాత్రేనికోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అప్పటికే జిల్లా నలుమూలల నుండి జనసైనికులు, ముమ్మిడివరం, కొత్తపేట నియోజకవర్గాల ఇన్‌చార్జిలు పితాని బాలకృష్ణ, బండారు శ్రీనివాస్ తదితరులు అమలాపురం చేరుకుని ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం లింగోలు పండుతో పాటు వీర మహిళలను విడిచిపెట్టారు. కాత్రేనికోన పోలీస్ స్టేషన్ వద్ద శెట్టిబత్తుల రాజబాబు ఆద్వర్యంలో వినూత్న నిరసన వ్యక్తం చేసారు.

# భారీ వర్షాలతో విద్యుత్ అంతరాయాలకు కాల్‌సెంటర్‌లు

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాలో అంతరా యాలకు కాల్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు ఏపిఎస్‌పి డిసిఎల్ సిఎండి కె.సంతోష రావు తెలిపారు.



భారీ వర్షా లతో విద్యుత్ సరఫరాలో అంతరాయల పర్యవేక్షణకు సర్కిల్ కేంద్రాల్లోని ఎస్ఇ కార్యాలయాల్లో ఇఇ,టెక్నికల్ నియంత్రణలో పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. ఇప్పటికే ఉన్న టోల్‌ఫ్రీనంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ సరషరా అంతరాయాలు నియంత్రించడానికి ,ఏదేని మరమ్మతులు పూర్తయ్యేవరకు 24గంటలూ ఈ కేంద్రాలుపనిచేస్తాయన్నారు. తిరుపతి జిల్లా 9440817412,నెల్లూరుజిల్లా 9440817468, కడప 9440817440,అనంతపురం 94910 67446, కర్నూలు 7382614308నంబర్లకు వినియోగదారులు సంప్రదించాలని సూచించారు.

# జగనన్న కాలనీలు- పేదలకు కన్నీళ్లు

## - కాలనీల మాటున వైఎస్సార్సీనేతల భూ దందా

## - జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 28 ప్రభాతవార్త:** పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం.. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు జగనన్న కాలనీలు మొత్తం నీటితో నిండిపోయి పేదలకు కన్నీళ్లు మిగిల్చాయని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పేదల కాలనీల మాటున వైసిపి నాయకులు కోట్లు దండుకుంటు న్నారని దుయ్యబట్టారు. పేదోళ్ల సొంతింటి కల మాటున వైసిపి పెద్దలు తమ ఇంటిని చక్కబెట్టుకుంటున్నారని అన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్లు చెరువులను తలపిస్తున్నాయని, కనీసం మౌళిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొండలు, గుట్టలు చదును చేసి ఇంటి స్థలాలు కేటాయించామని వైసిపి నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా,అయితే చిత్తూరు జిల్లాలో 6 వేల మందికి పైగా ఇళ్లు కట్టుకోలేక అనాసక్తత చూపిస్తున్నారని అన్నారు. మరో వైపు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో భారీ అవినీతి చోటు చేసుకుందన్నారు.

# ఉద్యోగుల సమస్యలను సిఎం పరిష్కరిస్తారనే నమ్మకం ఉంది

## ఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలను సీఎం జగన్ పరిష్కరిస్తారనే నమ్మకం తమకు ఉందని ఏపీఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం విజయవాడలో మహాసభల పోస్టర్‌ను బండి శ్రీనివాస్, కార్యదర్శి చంద్రశేఖరరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ళలో రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిస్థితులను గమనిస్తే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల విషయంలో చాలా అనాసక్తిని ప్రదర్శించిందన్నారు. ఇది వాస్తవమన్నారు. ఈ పరిస్థితులను బట్టి వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఉద్యోగులు సంతోషం లేరన్నారు. ఆగస్టు 21,22 తేదిల్లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహాసభలకు సీఎం జగన్ ముఖ్య అతిధిగా హాజరవుతారని, మంత్రిమండలి ఉపసంఘం సభ్యులైన మం త్రులను కుడా ఆహ్వానించామని తెలిపారు. గతంలో ఉద్యోగుల మహాసభలకు సీఎంలు వచ్చినప్పుడు మేలు జరిగిందన్నారు. ఇప్పుడు మహాసభలకు సీఎం జగన్ వచ్చి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చూపిస్తున్నారని ఆశిస్తున్నట్లు చెప్పారు. మేలు జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. 71 డిమాండ్లపై ఇప్పటికే ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చామన్నారు. పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవులు, ఈఎల్ ఎన్‌క్యాష్ మెంట్ ఇవ్వాలని వివరించారు.

# అవినీతి ఆరోపణలపై అమ్మవారి ఎదుట ప్రమాణం

## - చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను కాపాడండి!

## - టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొక్కల కుమార్ రాజారెడ్డి

**చంద్రగిరి, జూలై 28 ప్రభాతవార్త:** ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి అమ్మవారి ఆలయం ఎదుట ప్రమాణం చేస్తున్నట్లు టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొక్కల కుమార్ రాజారెడ్డి స్పష్టం చేశారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం ఎదుట శుక్రవారం ఆయన చెవిరెడ్డి అవినీతిపరుడని ప్రమాణం చేశారు. చెవిరెడ్డి బారి నుండి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను కాపాడాలని అమ్మవారిని వేడుకు న్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవినీతిని పెంచిపోషిస్తున్నట్లు గత వారం మీడియా సమావేశంలో ఆరోపించినట్లు వివరించారు. తుడా చైర్మన్‌గా, టిటిడి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా, ప్రభుత్వ విప్‌గా, ఎంఎల్ఏగా అవినీతిలో కూరుకుపోయినట్లు తాను చేసిన ఆరోపణలను కాదని నిరూపిస్తూ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం ఎదుట ప్రమాణం చేయాలని చెవిరెడ్డికి సవాల్ విసిరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హేమాంబరధరరావు, వీరంగారి రమేష్ రెడ్డి, శివకోటిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, శ్రీహరి నాయుడు, సింగు సుధ, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కొండూరు ప్రవీణ్‌రాయల్, గౌస్‌భాషా, సక్కుర్ ధనంజయ రెడ్డి, ఏజిపల్లి బాల, శానంబట్ల తులసిరెడ్డి, కన్నయ్య నాయుడు, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, లోకేష్ రాయల్, ఉమాపతిరెడ్డి, గురుమూర్తి రెడ్డి, తదితులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసింది!

## - నిధులు కేంద్రానివైతే ఫోటోలు, స్టిక్కర్లు జగన్‌వి - దిశ యాప్‌వల్ల ఉపయోగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

## - బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న

**ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త** రాష్ట్రానికి జగన్మాయ కమ్మేసిందని కేంద్రం నిధుల ద్వారా నడుస్తున్న పథకాలకు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన ఫోటోలు, స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకొంటున్నారని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న అన్నారు. ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆమె కర్నాటక రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షులు శివకృష్ణ, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రకళ రాయల్ తదితర ఇతర నాయకులు, బీజేపీ నాయకులుతో కలిసి మండల పరిధిలోని చిన్నముష్టూరులో గ్రామంలో రైతులతో మాటామంతి నిర్వహించి రైతాంగ శ్రేయస్సు కోసం కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ వసతులు, పిల్లలు, బాలింతలు, కిశోర బాలికలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని సందర్శించిన బృందం వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజి, వైద్యులు డాక్టర్ శైలజ, కుముద, సాహితి తదితరులతో కేంద్ర పథకాల అమలు తీరుపై ఆరాతీసి ఎక్కడా ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం లేకపోవడంపై వారిని ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ మీడియాతో మాట్లాడుతూ 28, 29 తేదీలు రెండు రోజులపాటు ప్రవాస్ కార్యక్రమం చేపట్టి కేంద్ర నిధులతో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులను సందర్శించి రైతులు, డ్వాక్రా సంఘాలు, చిరు వ్యాపారులు, ఆశవర్కర్లను పలుకరించి కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ఆరాతీసి వాటివల్ల కలుగుతున్న ప్రయోజనాలను తెలుసుకొంటున్నామన్నారు. రాష్ట్రంలో స్టిక్కర్ల ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేసిన వారు కేంద్రం నిధులిచ్చే పథకాలకు కూడా జగన్ తన ఫోటో పెట్టుకొని ప్రధాని మోదీ ఫోటో ఎక్కడా లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని నిత్యం ఏదో ఒకచోట దాడులు, అఘాయిత్యాలు జరుగుతునే ఉన్నాయన్నారు. జగన్ తన క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే మహిళలపై దాడులు జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. అర్భాటంగా తీసుకొచ్చిన దిశ



ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో నవజాత శిశువును ఎత్తుకొన్న బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న, కర్నాటక రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ తదితరులు

యాప్‌వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం చేకూరిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. షీ టీమ్ కార్యాలయాలు షల్టర్ కేంద్రాలుగా మాత్రమే పనిచేస్తున్నాయిగాని ఒరిగిందేమీ లేదన్నారు. నేనున్నాను..నేను విన్నాను అనే జగన్ ఏ సమస్యను పరిష్కరించడంలేదన్నారు.

మహిళా సంక్షేమ వసతిగృహాల్లో సైతం పురుషులను కొనసాగిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదిలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సూర్యప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్‌నాయక్, సీనియర్ నాయకులు కె.లాలెప్ప, మాదినేని లక్ష్మినారాయణ, మండల అధ్యక్షులు మాలపాటి హరిప్రసాద్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్

## - సేవ్ నేచర్ నినాదంతో హైకోర్టుని ఆశ్రయిస్తా - రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి

**తిరుపతి (క్రీడ), జులై 28 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పరిరక్షణలో భాగంగా టీచింగ్ నాన్ టీచింగ్ విద్యార్థి సంఘాలు విద్యార్థిని విద్యార్థులు ప్రజా సంఘాలు ప్రజలు పూర్వ విద్యార్థులు అధ్యాపకులు అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా అధికారులు అధికార పార్టీ నాయకులు నిర్ణయం తీసుకుంటే పూర్వ విద్యార్థిగా హైకోర్టుని ఆశ్రయించాల్సినటువంటి పరిస్థితులు తప్పవన్నారు. తిరుపతికి విచ్చేయు విఐపిల కోసం ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో రోడ్లు వేయాల్సిన అవసరం లేదని రేణిగుంట విమానాశ్రయం నుంచి వచ్చే వివిఐపీలు తిరుచానూరు మార్కెట్ యార్డ్ గరుడ వారధి (శ్రీనివాస సేతు) ఫ్లై ఓవర్ పై నుంచి కపిలతీర్థం వరకు అక్కడి నుంచి అలిపిరి చేరుకుని తిరుమలకి ప్రజలకి ఎటువంటి అసౌకర్యం లేకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేరుకుంటారన్నారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణ కాంపౌండ్ వాల్ దాటి ఎన్ని అడుగుల రోడ్లు వేసుకున్నా ఎన్ని రోడ్లు వేసుకున్నా ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో 100 అడుగుల రోడ్లు వేస్తే క్యాంపస్ వాతావరణం పూర్తిగా కలుషితమైపోతుందని ఎప్పుడు పడితే అప్పుడు టిప్పర్లు లారీలు ప్రైవేటు వాహనాలు ఆటోలు ద్విచక్ర వాహనాలు హారన్‌లు మోగించుకుంటూ రాకపోకలు సాగిస్తారని విద్యార్థిని విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందన్నారు. ఎస్వీ యూనివర్సిటీ విసి రాజా రెడ్డికి నవిన్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందించారు.



ఎస్వీ యూనివర్సిటీ విసి రాజారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నవీన్ కుమార్ రెడ్డి

# ఆగస్టు మొదటి వారంలో టెట్ నోటిఫికేషన్!

- సెప్టెంబర్ 3వ వారంలో పరీక్ష
- కసరత్తు చేస్తున్న పాఠశాల విద్యాశాఖ
- ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే డీఎస్సీ లేదా టీఆర్‌టీ?

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు మొదటి వారంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనుంది. సెప్టెంబర్ 3వ వారంలో పరీక్షను నిర్వహించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన కసరత్తును పాఠశాల విద్య శాఖ ప్రారంభించింది. టెట్ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ నుంచి పరీక్ష నిర్వహణ వరకు మొత్తం 45 నుంచి 50 రోజుల్లోపు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబం ధించిన ప్రణాళికను పాఠశాల విద్య శాఖ అధికారులు ఇప్పటికే ప్రారం భించారు. అందులో భాగంగా ఆగస్టు మొదటి వారంలో టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని చూస్తున్నారు.
ఆగస్టు 4 లేదా 5వ తేదిల్లో ఏదో ఒక రోజు నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిన అనంతరం 45 రోజుల్లోపే పరీక్ష నిర్వహణను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 17 లేదా 24న టెట్ పరీక్షను నిర్వహించనున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. గతంలో 2016, 2017లో నిర్వహించిన రెండు టెట్ పరీక్షలను కూడా 45 రోజుల వ్యవధిలో నిర్వహించారు. 2016లో మార్చి16లో నోటిఫికేషన్‌ను జారీ చేసి.. మే1న పరీక్షను నిర్వహించాల్సి ఉండగా.. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మే 22న పరీక్షను నిర్వహించారు. అలాగే 2017లో జూన్ 10న నోటిఫికేషన్‌ను జారీ చేసి జులై 23న 43 రోజుల్లోనే పరీక్ష నిర్వహణను పూర్తి చేశారు. ఇక 2022లో మార్చి 24న నోటిఫికేషన్‌ను జారీ చేసి జూన్ 12న పరీక్షను నిర్వహించారు. ఈ మూడు పరీక్షల నేపథ్యంలో ఈసారి కూడా టెట్‌ను 45 రోజుల్లోనే పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆగస్టు 4 లేదా 5 తేదిల్లో నోటిఫికేషన్‌ను జారీ చేసి.. సెప్టెంబర్ 17 లేదా 24న పరీక్షను నిర్వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 3 సార్లు టెట్ పరీక్షను నిర్వహించారు. మొదటి సారి 2016 మే 22న నిర్వహించగా.. 2017 జులై 23న తిరిగి 2022 జూన్ 12న టెట్ పరీక్షను నిర్వహించారు. టెట్ పరీక్షను నిర్వహించిన అనంతరం ఉపాధ్యాయ నియామకం కోసం టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) లేదా డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ(డీఎస్సీ) ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. అయితే టెట్ పరీక్ష నిర్వహించిన అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ నెలాఖరులో వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్న నేపథ్యంలో అక్టోబర్ నెలాఖరులోపుగా టీఆర్‌టీ లేదా డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

## అస్వస్థతకు మిషన్ భగీరథ నీరే కారణమా?

### ఆ మూడు గ్రామాల్లోనే ఎందుకు తేడా?

**దుబ్బాక, జులై 28, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, నర్లేన్‌గడ్డ, పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన సుమారుగా 80 మందికి పైగా ప్రజలు తీవ్ర వాంతులు, విరోచనాలతో అస్వస్థకు గురై దుబ్బాక పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రెండు ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం చేరికైనారు. బాధితుల్లో సీరియస్‌గా ఉన్న 8 మందిని సిద్దిపేటలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇద్దరు అస్వస్థతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. మిగిత వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మేరుగైన వైద్య అందిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బాధితుల రక్త, మూత్ర నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపడం జరిగిందని మరో రెండు రోజుల్లో ఫలితాలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. కొంత మంది మిషన్‌భగిరథ నీటిని త్రాగడం, మరికొంత మంది చెపలు తినడం, కళ్ళు సేవించడం వల్ల అస్వస్థకు గురైనట్లు బాధిలు చెబుతున్నారు. అయితే అస్వస్థకు గురైన బాధితోల్లో అత్యధికులు కళ్ళు సేవించిన వారే కావడం గమనార్హం. ఈ అస్వస్థకు ఒక వేల మిషన్ భగీరథ నీరే కారణం అనుకుంటే ఈ గ్రామాలతో పాటుగా అన్ని గ్రామాల్లోకి నిత్యం భగీరథ నీరు వెల్లడం జరుగుతుందని అన్ని గ్రామల్లో కాకుండా కేవలం బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, నర్లేన్‌గడ్డ, పూరపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులోనే ఎందుకు ఇంత మంది అస్వస్థకు గురైనారు అనే అనుమానాలు కొంత మందిలో వెల్లు వెత్తున్నాయి. ఏదిఏమైనా ఈ మూడు గ్రామాల్లో జరి గిన ఇంతటి అస్వస్థకు గురికావడం పట్ల ఎవరు బాధ్యత వహిస్తారో చూడాలి.

## గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయ దర్శనానికి టిఎస్ఆర్టీసి కొత్త ప్యాకేజీ

**హైదరాబాద్ జులై 28, ప్రభాతవార్త :** కర్ణాటక ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయాన్ని దర్శించుకోవాలని ఎదురుచూస్తున్న వారికి టిఎస్ఆర్టీసి గుడ్‌న్యూస్ తెలిపింది. హైదరాబాద్ నుంచి గానుగాపూర్ చేరు కొనేందుకు బస్సులను ఏర్పాటు చేసింది. గానుగాపూర్‌తోపాటు మహా రాష్ట్రంలోని పండరీపురం, తుల్జాపూర్ వంటి ప్రసిద్ధ ఆలయాలను సందర్శించే అవకాశం ఈ ప్యాకేజీతో కల్పించబడు తుంది. ఈ నెల జులై 31 నుంచి ప్రారంభమై ఆగస్టు 2న ముగుస్తుంది. జులై 31న హైదరాబాద్ ఎంజిబిఎస్‌లో సాయంత్రం ఆరు గంటలకు బస్సు ప్రారంభం అవుతుంది. ఆగస్టు ఒకటిన దత్తాత్రేయస్వామి ఆలయం చేరుకుంటారు. మధ్యాహ్నాం 12 గంటలకు పండరిపురం బయల్దేరి సాయంత్రం 4 గంటలకు చేరుకుంటారు. అక్కడ పాండురంగస్వామి దర్శించుకుంటారు. తుల్జాపూర్ భవానీఅమ్మవారిని దర్శించుకుంటారు. మధ్యాహ్నాం 2 గంటలకు హైదరాబాద్ తిరుగు ప్రయాణం అవుతారు. మూడోరోజు ఆగస్టు 2 ఉదయం 8:30 కు ఎంజిబిఎస్ చేరుకుం టారు. మూడురోజులపాటుసాగే ఈ యాత్రలో 2,560 రూపాయలు చార్జీగా నిర్ణయించారు. దర్శనం, భోజనం, వసతి సదుపాయాలు భక్తుల బాధ్యతే అని అధికారులు తెలిపారు.

## తెలంగాణ బిల్లుకు జైపాల్ కీలకపాత్ర: మల్లు రవి

### జైపాల్‌కు, బ్రహ్మానందరెడ్డికి కాంగ్రెస్ నేతల నివాళులు



**హైదరాబాద్, జులై 28 ప్రభాతవార్త :** తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి జయంతి, మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి వర్థంతి ఘనంగా నిర్వహించి నివాళ్ళు అర్పించారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు తలమానికం వంటి వాడని ఆయన అన్నారు. జైపాల్ రెడ్డి వర్థంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపకుంటున్నారని ఆయన అన్నారు. టిపిసిసి కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, నాయకులు కుమార్ రావు, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఆదివాసీ కాంగ్రెస్ మీటింగ్ వాయిదా**

ఆదివాసి కాంగ్రెస్ మీటింగ్ శనివవారం జరుగాల్సినది వాయిదా వేసినట్లు ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్రకమిటి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ తెలిపారు. మణిపూర్ ఆదివాసిలపై జరుగుతున్న మారణహోమం నిరసిస్తూ ఈ సమావేశం జరపాలని నిర్ణయించారు. మణిపూర్ ఆదివాసిలకు మద్దతుగా గాంధీ భవన్‌లో నిర్వహించే మీటింగ్ వర్షలకారణంగా వాయిదా వేశామని తెలిపారు. తిరిగి ఎప్పుడు సమావేశం వుంటదో తేది ప్రకటిస్తామని బెల్లయ్యనాయక్ తెలిపారు.

## అప్రజాస్వామికంగా విద్యాశాఖ నోటీసులు

### సమస్యలు పరిష్కరించకుండా బయటి వ్యక్తులు రావొద్దనడం సరికాదు: విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లోకి డిఇఒ అనుమతి లేకుండా లోపలికి రావడానికి పర్మిషన్ లేదని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన జారీ చేసిన ఆదేశాలను వెంటనే ఉపసంహారించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అయి నెలన్నర కావస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వలేదని.. ఆశ్రమ పాఠశాలల్లో, కేజీ బీవీలు పాఠ్యపుస్తకాలు రాలేదని ఇలాంటి సమస్యలు తెలుసుకొని పోరాడే వారిని పాఠశాలలకు రావొద్దని ఆంక్షలు విధించడం సమంజసం కాదని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. వెంటనే ఆదేశాలను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియాతోపాటు విద్యార్థి సంఘాలను రానివ్వద్దని అంటూ పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు జారీ చేయడం చూస్తే అధికారులకు విద్యార్థి సంఘాలను, మీడియాను చూస్తే ఎంత భయం వేస్తుందో అర్థం అవుతుందని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేసింది ఏమీలేదు.. కాబట్టి విద్యార్థి సంఘాలు, మీడియాను పాఠశాలల్లోకి అను మతించకుండా ఆంక్షలు విధిస్తు న్నారని వారు మండిపడ్డారు. వెంటనే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదేశాలను ఉపసంహారించుకోకపోతే.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాల్సి వస్తుందని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.



నిందితుడు నామాల నరేందర్, అతని గన్‌మన్ మధుసూదన్‌రెడ్డి

## ఉప్పల్‌లో నకిలీ జడ్జి అరెస్ట్

### పిస్టల్, కారు స్వాధీనం

**హైదరాబాద్ (ఉప్పల్), జులై 28, ప్రభాతవార్త:** జడ్జి పేరుతో చలామణి అవుతూ ప్రజలను మోసం చేస్తున్న పాత నేరస్థుడిని ఉప్పల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి డిసిపి జానకిదరావత్, ఎస్ఒటి డిసిపి ఆర్.గిరిధర్, ఎసిపి నరేష్‌రెడ్డి, ఎస్ఒటి ఎసిపి ఎన్.వాసు, ఉప్పల్ సిఐ గోవిం దరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా వేములవాడ, భగవంత రావునగర్‌కు చెందిన నామాల నరేందర్ (31) గ్రాడ్యుయేషన్ వరకు చదువుకుని జులాయిగా తిరుగుతూ రామంతాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. చెడు వ్యసనాలకు బానిసగా మారి గతంలో పలు దొంగతనాలు చేశాడు. హైదరా బాద్, కరీంనగర్, సైబరాబాద్ పరిధిలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. ఇదే క్రమంలో ఖమ్మంలో అసిస్టెంట్ జడ్జిగా నకిలీ ఐడిలు సృష్టించి ప్రజలను మోసంచేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు. నిందితుడిపై పిడి యాక్ట్ ఉందని తెలిపారు. కాగా కొద్దిరోజుల క్రితం అమీర్‌పేటలో సంతోష్ అనే వెబ్‌డిజైనర్‌ను కలిసి నకిలీ ప్రొఫైల్ తయారుచేసినట్లు తెలిపారు. రాష్ట్ర హై కోర్టులో అడిషనల్ సివిల్‌జడ్జిగా ప్రొఫైల్ రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపారు. వనస్థలిపురానికి చెందిన గార్లపల్లి సోమిరెడ్డికి చెందిన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం, ఖానాపూర్‌లోని భూమికి సంబం ధించిన వివాదం పరిష్కరిస్తానని చెప్పి రూ.పది లక్షలు తీసుకున్నట్లు తెలి పారు. రోజులు గడిచినా పని చేయకపోవడంతో సోమిరెడ్డి రామంతాపూర్‌లోని అతని ఇంటికి వెళ్లి ప్రశ్నించగా పిస్టల్‌లో బెదిరించినట్లు తెలిపారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ జడ్జి నామాల నరేందర్‌తోపాటు, అతనికి గన్‌మన్‌గా వ్యవహించిన మాజీ సైనికుడు చిక్కం మధుసూదన్‌రెడ్డి (41)ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి నుంచి .32 పిస్టల్‌తోపాటు, ఐదు రౌండ్ల రెండు మ్యాగజైన్లు, కారు, నకిలీ ఐడికార్డులు, రూ.7500 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండండి

### యూసుఫ్‌గూడ బస్తీల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటన



కృష్ణానగర్‌లో ముంపునకు గురైన ప్రాంతంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జులై 28, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా 10రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని పలు బస్తీల కాలనీలు వర్షపు నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విష యం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో పర్యటించారు. ఎక్కడ చూసిన డ్రైనేజి పొంగిపొర్లడంతో మురుగు నీరంతా ఇళ్లల్లోకి చేరడంతో స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా మంత్రి రహదారుల వెంబడి మోకాళ్ల లోతు నీళ్లల్లో సైతం నడుచుకుంటా వెళ్లిన బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సారి వర్షాలు పడినపుడు వరద నీరుతో పాటు డ్రైనేజి పొంగిపొర్లి ఇళ్లల్లో చేరుతున్నాయని దీని వలన దుర్వాసనతోపాటు విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందని ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే ఫోన్‌లో సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడి డ్రైనేజి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా మరో రెండురోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గం పరిధిలో అధికంగా డ్రైనేజి సమస్యతో పాటు రైన్ వాటర్ సరిపడే పైప్‌లైన్‌లు ఏర్పాటుచేయక పోవడం ప్రధాన సమస్యగా ఉందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారులు ఎప్పటికపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైదారాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు, నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు, యూసుఫ్‌గూడ డివిజన్ బిజేపి అధ్యక్షులు చంద్ర మోహన్, వెంగళరావునగర్ అధ్యక్షులు నందికాశీ విజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, అట్లూరి రామకృష్ణ, కిలారి మనోహర్, లంకల దీపక్‌రెడ్డి, బిజేపి సీనియర్ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరుల

## ఎస్సీ వర్గీకరణపై కేంద్రమంత్రి వ్యాఖ్యల్ని స్వాగతిస్తున్నాం

### మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** రాజ్యసభలో ఎస్సీ వర్గీకరణపై కేంద్రమంత్రి నారాయణస్వామి చేసిన వ్యాఖ్యల్ని తాము స్వాగతిస్తున్నామని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం బంజారాహిల్స్‌లోని మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి నారాయణస్వామి రాజ్యసభలో బిజెపి ఎంపి జివిఎల్ నర్సింహ్మారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణపై అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన కమిషన్ రాజ్యాంగంలోని 341ని సవరించాలని సిఫారసు చేసిందని గుర్తుచేశారు. ఏడు రాష్ట్రాలు మాత్రమే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని 14రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పడాన్ని మాల ప్రజాసంఘాల జేఏసీ స్వాగతిస్తుందన్నారు. ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎస్సీ,వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించాలని..కాదని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తే కిషన్‌రెడ్డి ఎక్కడ పోటీ చేస్తే అక్కడ 200 మందితో నామినేషన్లు వేసి ఓడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ మన్నె శ్రీధర్‌రావు, కన్వీనర్లు బైండ్ల శ్రీనివాస్, బంగి ఆనంద్, కమల్, రాకేష్ ఎల్లస్వామి, గోకుల కళ్యాణ్, బూరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

## రాజ్యాంగ సవరణచేసి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి

### ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ తమ చిత్తశుద్ధి నిరూపించు కోవాలన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్దత కోసం పార్లమెంట్‌లో వెంటనే బిల్లు పెట్టాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. త్రిబుల్ తాలాక్, 371 ఆర్టికల్ రాజ్యాంగాన్ని సవరణ చేయడం ద్వారా రద్దయ్యాయని ..ఆర్థిక రిజర్వేషన్లు రాజ్యాంగాన్ని సవరణ చేయడం ద్వారానే అమలులోకి వచ్చాయని గుర్తుచేశారు. నిన్న లేనివి...ఇవాళ అమలు తీసుకొచ్చేందుకే రాజ్యాంగ సవరణ ముఖ్యఉద్దేశం అన్నారు. ఆగస్టు రెండోవారంలో నిర్వహించే ఈ సభకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఉత్తరాదిలో దళితుల పక్షాన పోరాటం చేస్తున్న ఆజాద్ చంద్రశేఖర్ అంటే చాలా గౌరవం ఉందని.. కానీ కెసిఆర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. దళితులు కేవలం కాన్షీరాంను మాత్రమే బహుజనవాదిగా చూస్తారని ...కెసిఆర్ మాత్రం కాదని బహుజన ద్రోహి అని విమర్శించారు.



ప్రసంగిస్తున్న జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాగాల నాగేశ్వరరావు

## మణిపూర్ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించాలి

### జాతీయ ఎస్సీ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 28, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరిగిన ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనపై యావత్ భారతదేశం ఖండించాల్సిన అవసరం ఉందని జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాగాల నాగేశ్వరరావు అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్‌లు కావవాలని మెయితి కులస్తులు తమను ఎస్టీజాబితాలో చేర్చాలని ఉద్యమంచేసిన పాపానికి మెయితీ, కుకీల మధ్య ఘర్షణలకు దారితీయడం అమానుషమని అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.
ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడఉ డి.సుదర్శన్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.చెన్నకేశవులు ప్రసంగించారు. సంపన్నవర్గమైన మెయితీలకు, గిరిజన తెగలకు సంబంధించిన రిజర్వేషన్‌లను అన్వయింప చేయడాన్ని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహ రించుకోవాలని, మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు హత్యాకాండలో పాల్గొన్న దోషులందరిని వెంటనే బేషరతుగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. రెండు నెలలుగా ఈ ప్రాంతంలో విధ్వంసకర సంఘటనలు జరుగుతున్నా కూడా రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, వెంటనే వీరిని సస్పెండ్ చేయాలని, ఈ సంఘటనలపై పరోక్షంగా మౌనం వహిస్తూ ప్రోత్సహిస్తున్న మణిపూర్ సీఎం ఎన్.బైరేన్‌సింగ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## గురుకుల టిజిటి పరీక్షా కేంద్రాల్లో గందరగోళం

### 3 పేపర్లకు 3 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** ఆగస్టులో జరగబోయే గురుకుల పరీక్షల నిర్వహణలో గందరగోళం నెలకొంది. గురుకుల ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టీజీటీ) పరీక్షా కేంద్రాలను గందరగోళంగా ఏర్పాటు చేశారు. టీజీటీకి సంబంధించి 3 పరీక్షలను నిర్వహిస్తుండగా.. వాటిలో ఒక్కో పరీక్షకు ఒక్కో జిల్లాలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 3 పరీక్షలకు పరీక్షా కేంద్రాలను 3 జిల్లాల్లో ఏర్పాటు చేశారు. దాంతో పరీక్షకు హాజరయ్యే నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనున్నారు. ఆగస్టు 1 నుంచి ప్రారంభం కానున్న టీజీటీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు గురువారం రాత్రి నుంచే డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించారు. దీంతో అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత పరీక్ష కేంద్రాలను చూసుకొని ఆందోళనకు గురయ్యారు. కొందరు అభ్యర్థులకు 3 పరీక్షలకు గానూ.. 3 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను వేశారు. పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఒక అభ్యర్థికి ఒక పేపర్‌కు కరీంనగర్‌లో పరీక్షా కేంద్రాన్ని వేశారు.. అదే అభ్యర్థికి మరో పేపర్‌కు పెద్దపల్లిలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. మిగిలిన పరీక్షకు హైదరాబాద్‌లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇలా మూడు పేపర్లకు మూడు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వాహనాల దొంగలు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ఇంట్లో పెద్దవారి అజమాయిషీ లేక పోవడంతో ఇద్దరు మైనర్లతో పాటు మరో ఇద్దరు యువకులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి చెడు అలవాట్లకు లోనై జల్సాగా జీవించేందుకు ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఈ క్రమం లో కొన్ని నెలల వ్యవధిలోనే ఏడు ప్రాంతాలలో ఏడు ద్విచక్ర వా హనాలను దొంగిలించారు. ఈ ముఠాపై నిఘా వుంచిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏడు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు.



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వాహనాల దొంగలు.

పాతబస్తీలోని హుస్సేని ఆలంకు చెందిన షేక్ ముస్తఫా (21), సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అఫ్సర్ అలియాస్ అఫ్సర్ (28)లతో పాటు వీరుండే ప్రాంతాలకు చెందిన మరో ఇద్దరు మైనర్ బాలురు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇదే సమయంలో చెడు వ్యసనాలకు లో నయ్యారు. వీటిని అధిగమించేందుకు ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఇలా దొంగిలించిన వాహనాలను ఇతర ప్రాంతాలలో అమ్ముతూ వచ్చిన సొమ్ముతో జలా స్ గా జీవించసాగారు. కాగా ఈ ముఠా కదలికలపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నేతృత్వంలోని పోలీ సు బృందం గురువారం రాత్రి వీరి స్థావరంపై దాడిచేసింది. ఈ సందర్భంగా ఏడు ద్విచక్ర వాహనాలు లభ్యమయ్యాయి.
ఈ వాహనాలను హుస్సేని ఆలం, బండ్లగూడ, ఖైరతా బాద్, ఐ.ఎస్ సదన్, ఫలక్ నుమా, కాలాపత్తర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ దొంగలు దొంగిలించారు. పట్టుబడ్డ నిందితుల్లో మైనర్లయిన ఇద్దరిని జువనైల్ హోంకు తరలించగా, మిగతా ఇద్దరిని హుస్సేని ఆలం పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు.

## స్థానిక సంస్థల పదవులకు ఎన్నికల నిర్వహణలో జాప్యంపై హైకోర్టు అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 28:** తెలంగాణలోని స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికల నిర్వహణకు శుక్రవారంనాడు హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 220 సర్పంచ్, 94 ఎంపీటీసీ, 4 జెడ్పీటీసీ, 5364 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉందని పిటీషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న హైకోర్టు... స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పదవులకు ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రభుత్వం అంగీకరిస్తే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది.

**కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ**

మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ జరిగింది. కొప్పుల ఈశ్వర్ తరఫున వాదించిన న్యాయవాది... ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ పిటీషన్ కొట్టివేయాలని పేర్కొన్నారు. వివాదానికి సంబంధించి తన అభ్యంతరాలను మరోసారి పరిశీలించాలని పిటీషనర్ లక్ష్మణ్ కోరారు. ఇద్దరి మధ్యంతర పిటీషన్లపై వాదనలు విన్న ధర్మాసనం...విచారణను ఆగస్టు 2వ తేదీకి వాయిదా వేసింది.



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం జులై 29 2023


## ఇకపై ప్రతి నెల 3వ శుక్రవారం ఉద్యోగుల కోసం స్పందన : జేసీ తేజ్ భరత్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 28, (ప్రభాతవార్త):** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకునే నేపథ్యంలో ఉద్యోగుల స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఉద్యోగుల స్పందన కార్యక్రమాన్ని డిఆర్వో జి.నరసింహంతో కలిసి జేసీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ తేజ్ భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు, ఉద్యోగస్తులకు భాగస్వామ్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ పాలనలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా కలుగ చెయ్యడం ఈ ప్రత్యేక స్పందన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సర్వీస్ మేటర్, పదోన్నతులు, ఇతర సమస్యలను తెలుసుకుని ఆ మేరకు వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. వాటిలో ప్రభు త్వం ద్వారా పరిష్కారం కావలసిన వాటిని ఆయా శాఖాధి పతులకు, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగుల నుంచి వారి సర్వీసు మేటరు ఇతర అంశాలకు సంబందించి 25 (మిగతా 8వ పేజీలో)

## వరద ప్రమాద హెచ్చరికల దృష్ట్యా అత్యంత పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది

### ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డా కె.మాధవీలత వెల్లడి



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 28, (ప్రభాతవార్త):** గోదావరి నది ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తూ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జేసీ ఎన్.తేజ్ భరత్, డిఆర్ఓ నరసింహులు, వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. గోదావరి నదికి పెద్ద ఎత్తున వరద నీరు చేరుతున్న దృష్ట్యా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే.మాధవీలత వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశిస్తూ రాష్ట్రంలో అధిక వర్షాలు వరదలు కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంత కుటుంబాలకు పారదర్శకంగా 25 కిలోల బియ్యం, మంచి నూనె, ఉల్లిపాయలు వంటి నిత్యావసర వస్తువులు ఉచితంగా అందజేయాలన్నారు. ఈ విషయంలో ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా చెయ్యాలని స్పష్టం చేశారు. జిల్లా, డివిజన్, మండల, సచివాలయం పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలని సూచించారు. పునరావస కేంద్రాల వద్ద, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ, మెడికల్ క్యాంపుల ద్వారా వైద్య చికిత్స, మందులు అందచేయాలని ఆదేశించారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత వరద నష్టంపై ఎన్యుమరేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ మాధవీలత వివరిస్తూ గోదావరి నది కాటన్ బ్యారేజ్ వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను ముందుగా గుర్తించి అక్కడ ప్రజలను అప్రమత్తం చేసామన్నారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా జిల్లా యంత్రాంగం రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, నియోజక వర్గ, మండల స్పెషల్ ఆఫీసర్స్‌ను, అగ్నిమాపక, మత్స్య, పురపాలక, అగ్నిమాపక, పంచాయతీ రాజ్ తదితర శాఖలను అప్రమత్తం చేస్తూ ఆయా ప్రదేశాలు విధులు కేటాయించమన్నారు. ఇప్పటికే ఇరిగేషన్ అధికారులు గోదావరి నది తీర ప్రాంతాల్లో విధులకు హాజరు అయ్యారని, ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు లంక గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. లంక గ్రామాల్లో ప్రజలు చేపల వృత్తిపై ఆధారపడి జీవనాధారం సాగిస్తున్న దృష్ట్యా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.లంక గ్రామాల్లో ఉన్న పశువుల విషయంలో ఇప్పటికే హెచ్చరికలను (మిగతా 6వ పేజీలో)

## లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా





**ముమ్మిడివరం, జులై 28, (ప్రభాతవార్త):** వరద ఉధృతి పెరుగుతున్నందున లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమన్ష్ శుక్లా సూచించారు. వరద ముంపు ప్రాంతాల్లో శుక్రవారం ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. వరద స్థితిగతులపై అధికారులతో చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. గోదావరికి వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని ఆదివారం నాటికి మూడో నెంబర్ ప్రమాద సూచిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. వరద తీవ్రతను బట్టి ప్రజల సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్తే అక్కడ వారికి అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. వారికి ఏ విధమైన అసౌకర్యం లేకుండా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పిల్లలకు పాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని తహసిల్దార్ సిహెచ్ విజయశ్రీని ఆదేశించారు. మంచినీటి సరఫరాకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఈ స్వామిని ఆదేశించారు. ఎటువంటి విపత్తు ఎదురైనా ఎదుర్కునేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో 20 మండలాల్లో 120 గ్రామాలకు వరద ప్రభావానికి గురయ్యాయిని వీటిలో 25 గ్రామాలతో బాహ్య ప్రపంచానికి సంబంధాలు తెగిపోయాయి అన్నారు. వరద ఉధృతి మరింత పెరిగితే మరో 55 గ్రామాల్లో వరద నీటిలో చిక్కుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 370 కిలోమీటర్లు ఏటిగట్టు ఉండగా ముమ్మిడివరం ఐపోలవరం పి గన్నవరం మామిడికుదురు మండలాల్లో 32 చోట్ల ఏటిగట్టు బలహీనంగా ఉన్నట్లు గుర్తించమని అక్కడ ఇసుక సర్వేకర్లు సంచులు సిద్ధం చేశామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు గురజాపులంకలో లంక భూమి కోతకు గురవుతుందని రక్షణ చర్యలు చేపట్టాలని గురజాపులంకకు వెళ్లే రోడ్డు ముంపుతో మురిగిపోతుందని అక్కడ కాజ్ వే ఏర్పాటు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తిగా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. గత ఏడాది వరదల వల్ల ఇల్లు నష్టపోయిన ఇద్దరికీ ఇందిరా ఆవాస్ యోజనలో ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. లంకలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు.

వరదల వల్ల పాములు సంచారం ఎక్కువగా ఉందని ఎవరైనా పాము పాటు గురైతే వెంటనే వైద్య శిబిరాలకు వెళ్లి వైద్య సేవలు పొందాలని ఆయన సూచిం చారు. ఆయన వెంట డిప్యూటీ తహసిల్దార్ ఎడ్ల రాంబాబు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నానాజీలతోపాటు పాల్గొన్నారు.

## మంత్రి జోగి రమేష్‌కు ఘన స్వాగతం



**రావులపాలెం, జులై 28, (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు శుక్రవారం రావులపాలెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక కళా వెంకట్రావు సెంటర్లో కొత్తపేట ఎంపీపీ మార్గన గంగాధరరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి తదితరులు ఆయనకు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందర్ రెడ్డి విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంతెన రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో లోకేష్‌ను కలిసిన పిల్లి దంపతులు



**కాకినాడ రూరల్, జులై 28, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలులో నారా లోకేష్‌ను కాకినాడ రూరల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి కలిసి తమ సంఘీభావం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులతో లోకేష్ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న తీరును కొనియాడుతూ మరింతగా ప్రజలలోనికి తీసుకుని వెళ్లాలని నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని లోకేష్ సూచించారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తెలుసుకుంటూ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎంతోమంది ప్రజలు ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుచరిస్తున్న తీరును లోకేష్ కు వివరించడం జరుగుతుందన్నారు. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక్క హామీ చొప్పున లోకేష్ ప్రజలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. యువగళం పాదయాత్రలో ప్రజలకు కావలసిన హామీలను బట్టే తెలుగుదేశం ప్రభుత్వం మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు.లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా రెండుసార్లు కార్యకర్తలతో పాటుగా కలవడం జరిగిందన్నారు.లోకేష్ యువగళం పాదయాత్ర 50వ రోజు నియోజకవర్గంలో వాకలపూడి గ్రామంలో నిర్వహించడం జరిగిందన్నారు. 100వ రోజున వలసపాకల గ్రామం నుండి సర్పవరం జంక్షన్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి రాయుడుపాలెం జంక్షన్ వద్ద కేకును కట్ చేయడం జరిగిందన్నారు. 150వ రోజున స్వామి నగర్‌లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కేకులు కట్ చేయడం జరిగిందన్నారు. లోకేష్ పాదయాత్రలో భాగంగా రూరల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. అలాగే ఓటర్ల వెరిఫికేషన్‌లో భాగంగా నియోజక వర్గంలో 264 బూత్‌లలో తమ క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ కన్వీనర్లు బిఎల్ఓలతో కలిసి వెరిఫై చేస్తున్నారని,రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## వైయస్సార్ పార్టీ పటిష్టతకు... జగనన్నను సీఎంగా చేయడమే లక్ష్యం : మాజీ మంత్రి తోట నరసింహం



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 28, (ప్రభాతవార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న జగ్గంపేట నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు మరింత కృషి చేసి జగనన్నను మరో మారు సీఎంగా చేయడమే లక్ష్యంతో నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పర్యటిస్తున్నానని మాజీమంత్రి తోట నరసింహం ఆయన తనయుడు తోట రాంజీలు అన్నారు. కిర్లంపూడి మండలం తామరాడలో సర్పంచ్ తోట అయ్యన్న ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ గతంలో టిడిపికి కంచుకోటగా ఉన్న జగ్గంపేటను తన హయాం నుండే కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల కంచుకోటగా జగ్గంపేట నియోజకవర్గ ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకునే విధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నాడు దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో మెట్ట ప్రాంతానికి శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను అందించి సస్యశ్యామలం చేయడం జరిగిందని, అదేవిధంగా పక్కా ఇండ్లు, పింఛన్లు,పుంత రోడ్లు అభివృద్ధి, సురక్షిత మంచినీరు, ఫైర్ స్టేషన్, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, పుష్కరకాలువపై అదనపు లిఫ్టు ఇలా అన్ని రంగాల ప్రజలను భావితరాలకు గుర్తుండే విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం జరిగిందని నాటి నుండి నేటి వరకు ప్రజలు నియోజకవర్గంలో ఆదరిస్తున్నందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నరసింహం తెలిపారు. తాటాకు చప్పుళ్ళకు భయపడే ప్రసక్తే లేదని పార్టీ పటిష్టతకు జగనన్నను ముఖ్యమంత్రి చేయడానికి తన తండ్రి నరసింహంతో పాటుగా అహోరాత్రులు కృషి చేస్తానని నరసింహం తనయుడు రాంజీ అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి సాయిబాబు, రామకుర్తి మూర్తి, పరిమి వెంకటేశ్వరరావు, గుల్లా ఏడుకొండలు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలు చేపట్టాలి.. ప్రజలను అప్రమత్తం చేయాలి : మాజీ ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, జులై 28, (ప్రభాతవార్త):** గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ప్రజలను తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామ సమీపంలో గోదావరి ఉధృతిని శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల దృష్ట్యా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. గోదావరి నీటిని పంట కాలువల ద్వారా విడుదల చేయడం వల్ల పంట కాలువల్లో కూడా ప్రవాహం వేగంగా ఉందని కనుక కాలువల పక్క నివాసం ఉండేవారు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు, ఉప సర్పంచ్ గనిశెట్టి వీరేష్, ఎంపీటీసీ మాకే నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ ధరణాల రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ బండారు వెంకట సత్తిబాబు, యల్లమిల్లి జగన్మోహనరావు, ఆత్రేయపురం మండల పార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు

### రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 28, (ప్రభాతవార్త):** పర్యావరణ పరిరక్షణ అందరి సామాజిక బాధ్యతని, నేటి సమాజంలో నానాటికి అంతరించిపోతున్న పర్యావరణం పరిరక్షణకు మొక్కలు పెంపకమే శరణ్యమని రాష్ట్ర దేవాదాయశాఖ ఎస్ సత్యనారాయణ అన్నారు శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని అన్నవరం బైపాస్‌లో ఉన్న సత్యదేవుని సొంత క్షేత్రంలో స్వామి వారి నిత్య వైదిక (మిగతా 8వ పేజీలో)

## నేటి నుండి శ్రీ బాల బాలాజీ స్వామివారి దర్శనం నిలుపుదల

**మామిడికుదురు, జులై 28, (ప్రభాతవార్త):** వరద ఉధృతి కారణంగా మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీస్వామి వారి దర్శనం ఈనెల 29 వ.తేదీ నుండి వరద ఉధృతి తగ్గే వరకు నిలిపి వేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వానాధికారిణి జి.మాధవి శుక్రవారం తెలిపారు. భక్తులు తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఆమె కోరారు.

## మర్రిపాక వైసిపి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు టిడిపిలో చేరిక




**జగ్గంపేట, జులై 28, (ప్రభాతవార్త):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్రిపాక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపవరపు వెంకటరమణ, కాపువరపు కృష్ణ, కాపువరపు గంగాధర్, కాపువరపు గణేష్, కాపవరపు అన్నవరం, పి చిన్ని,. కాపవరపు నాగేంద్ర, కాపువరపు సాయి, తదితరులు సుమారు 100 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనపై ప్రజల్లోనూ వైయస్సార్సీపీ నాయకుల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది అనడానికి నిదర్శనం టిడిపిలోకి వస్తున్న వలసలే అని నెహ్రూ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్న పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమం సమపాళ్లో అందాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని దానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలియజేయాలని నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, గద్దె మారుతి కాపవరపు నూకపతి, కాపువరపు ప్రకాశం, బండారు చిన్నయ్య, కలికట్ల బాబురావు, కేశినేడి శ్రీనివాస్, కొసన ప్రకాశం, కాపవరపు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారమే లక్ష్యంగా కలిసి పనిచేద్దాం : తెదేపా ఇన్చార్జ్ బొడ్డు



**సీతానగరం, జులై 28, (ప్రభాతవార్త):** రాజానగరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కలిసి పని చేద్దామని నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. సీతానగరంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరైనాయి. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా నియోజకవర్గంలో ప్రజల పడుతున్న అనేక సమస్యలపై పోరాటానికి సమయత్తం కావాలని బూత్ కమిటీలు మండల కమిటీలు నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతామని పారిశుద్ధ్యం రహదారులు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సమస్య పైన పోరాటం చేసి పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేసి పూర్వ వైభవం తీసుకు రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని గతంలో ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రాజెక్టులను తెలుగుదేశం పార్టీ తీసుకు వచ్చిందని అభివృద్ధి అంటూ ఏమైనా జరిగితే అది తెలుగుదేశం పార్టీ హయాంలోనే అన్నారు. కార్యకర్తల శ్రమ, అంకితభావంతో గతంలో అనేక విజయాలు సాధించామని, గతం కంటే ఎక్కువ మెజారిటీతో వెంకటరమణ చౌదరిని గెలిపించాలని అన్నారు. గతంలో తెదేపా గర్వంగా చెప్పుకునే పనులు అనేకం చేశామని ప్రస్తుతం నియోజకవర్గంలో ఆ పరిస్థితులు లేవని మనం తీసుకొచ్చిన పనులు కూడా పూర్తిచేయ్యలేదని కావున రాబోయే ఎన్నికల్లో సుపరిపాలన కోసం తెదేపాను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పెందుర్తి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ పార్క్ ఎదురుగా వాహనాలు నిలిపివేత



**యానం, జులై 28, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం చిల్డ్రన్ పార్క్ ఎదురుగా వాహనాలు నిలిపి వేసిన ప్రజా పనుల శాఖ, పోలీస్ శాఖలు చూసి చూడనట్లు వదిలేస్తున్నాయి. చిల్డ్రన్ పార్క్ చుట్టుపక్కల ప్రాంతాలవారు తమ కార్లను చిల్డ్రన్ పార్క్ ఎదురుగా నిలిపి వేస్తున్నారు. చిల్డ్రన్ పార్క్ని చూడడానికి వచ్చిన పర్యాటకులు తమ వాహనాలను ఎక్కడ పార్క్ చెయ్యాలో తెలియక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి పార్క్ ఎదురుగా వాహనాలు నిలపకుండా చూడడంతో పాటు నిలిపిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

## రాష్ట్రంలో మహిళల మిస్సింగ్, జోగి రమేష్ వ్యాఖ్యలపై పత్రికా సమావేశం



**అల్లవరం, జులై 28, (ప్రభాతవార్త):** అమరావతిలో జరిగిన బహిరంగ సభలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పైన లోకేష్ పైన పవన్ కళ్యాణ్ పైన తీవ్రమైన అసభ్య పదజాలంతో మాట్లాడినందుకు స్పందిస్తూ శుక్రవారం తెలుగుదేశం పార్టీ అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు అధ్యక్ష తన అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అమలాపురం టీడీపీ అసెంబ్లీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ జోగి రమేష్ నిన్న నువ్వు మాట్లాడిన భాష మేము కూడా మాట్లాడగలం కాని మాది క్రమశిక్షణ గల పార్టీ మీలాగా దిగజారుడు మాటలు మాట్లాడలేము. మీ ముఖ్యమంత్రి ఆనందం కోసం నువ్వు మాట్లాడిన మాటలు మీ కుటుంబ సభ్యులు కూడా ఆసహించుకునే విధంగా ఉన్నాయి. ఇకపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి అని లేకపోతే తగిన గుణపాఠం చెపుతాము అని హెచ్చరించారు. అలాగే మహిళలు అదృశ్యమవ్వడం, మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులు అధిక సంఖ్య పెరిగిందని అంతకు ముందు 8, 9 శాతం ఉంటే ఈ నాలుగు సంవత్సరాలలో 50 శాతం పెరిగిందని, తరచు అదృశ్య మయ్యారు అంటే అక్రమ రవాణా జరిగింది. అంటే ఈ ప్రభుత్వం మహిళా, బాలికల పట్ల చట్టాల పట్ల, మహిళల రక్షణ పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఇంతకంటే మరో ఉదాహరణ లేదని ఈ ప్రభుత్వం మహిళా వ్యతిరేక ప్రభుత్వం, మహిళలను పట్టించుకోని ప్రభుత్వం అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు నడింపల్లి సుబ్రమణ్య రాజు, దాట్ల గోపిరాజు, బండి గుప్తాపు సత్తిబాబు, కడలి వెంకటేశ్వరరావు, చింతా శ్రీనివాస్, వడ్డి సుభాషిని, అడపా కృష్ణ, బెండమూర్లంక గ్రామ కమిటీ అధ్యక్షులు యాళ్ల కాసుబాబు, అల్లవరం గ్రామ కమిటీ అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీరామ్, రాసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష.. నియోజకవర్గ సమస్యలకు చక్కటి పరిష్కార వేదిక : ఇంచార్జ్ మంత్రి జోగి

**అమలాపురం కలెక్టరేట్, జులై 28, (ప్రభాతవార్త):** నియోజకవర్గ సమీక్షల వల్ల సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక ఏర్పడి సమస్యలు పరిష్కరించబడతాయని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం రాజోలు నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ నందు ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఇంచార్జ్ మంత్రి రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వివక్షతకు తావు లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టిందని, ఇవి క్షేత్రస్థాయిలో ఏ మేరకు సత్ఫలితాలను అందిస్తున్నాయో ఈ సమీక్ష ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. అమలులో చిన్న చిన్న పొరపాట్లు ఉంటే, వాటిని పరిష్కరించి ప్రభుత్వ ఆశయ సాధన దిశగా అధికారి యంత్రాంగం కృషి చేయాలన్నారు. నియోజక వర్గ పరిధిలో గృహ నిర్మాణాలను డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని మంత్రి రమేష్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో కాలువలలో తూడు, గుర్రపు డెక్క తొలగింప అంశాల్లో టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అటువంటివారిని బ్లాక్ లిస్టులో పెట్టి స్థానిక రైతులకు ఐదు లక్షల వంతున నామినేషన్ పద్ధతిపై వర్కులు అప్పగించి సాగుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఒక పక్క అభివృద్ధి పనులు మరోపక్క గడప గడపకు మన ప్రభుత్వం పేరిట సచివాలయంకు 20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మంత్రి రమేష్ తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వరద స్థితిగతులపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో సమీక్షించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వరద హెచ్చరికలకు అనుగుణంగా సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు చేరుకుని ఆశ్రయం పొందాలన్నారు. వరద నీరు రాత్రికి మరో రెండు అడుగుల మేర పెరిగే అవకాశం ఉందని లోతట్టు లంక గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని మంత్రి జోగి రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో వసంతరాయుడు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి జోగి రమేష్

## వరద ప్రమాద హెచ్చరికల దృష్ట్యా అత్యంత పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది

(5వ పేజీ తరువాయి)

జారీ చేశామన్నారు. వీటికి సంబంధించిన నిర్ధారణ చేసుకోవడం జరుగు తున్నట్లు వివరించారు. పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయం సిద్ధంగా ఉన్నామని కలెక్టరు వివరించారు. జిల్లా మరియు డివిజనల్, మండల స్థాయిలో స్థాయి కంట్రోల్ రూమ్ 24/7 ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. జిల్లా కలెక్టరెట్, ఆర్డీవో రాజమహేంద్రవరం, ఆర్డీవో కొవ్వూరు కార్యాలయాలతో పాటు మండల కేంద్రాల్లో సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు మరియు ప్రాణ, ఆస్థి, పంట, పశు సంపదలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది వరద నీరు ప్రవహించే మార్గాల్లో గట్లు తెగే ప్రాంతాలను గుర్తించి అప్రమత్తమయ్యామన్నారు. బలహీనంగా ఉండి గట్లు ఉన్న చోట్ల ముందస్తుగా ఇసుక బస్తాలు, ఇతర రక్షణ కల్పించే విధంగా ఆయా శాఖలు సమన్వయంతో సామాగ్రిని సిద్ధం చేసినట్లు కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. పరిస్థితికి అనుగుణంగా పునరావాస కేంద్రాలు, వైద్య సహాయ శిబిరాలను సిద్ధం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పునరావాస కేంద్రాలను సిద్ధం చేసుకొని అవసరమైన ఆహార పదార్థాలు, మందులు, వైద్య శిబిరాలు, బోట్స్ సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలియచేశారు. జిల్లాలో రెండు లంక గ్రామాలకు సంబంధించి 12 మంది గర్భిణీలను ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఐదుగురు బాలింతలను ఆరోగ్య కేంద్రాలకు తరలించమన్నారు. పునరావాస కేంద్రానికి చేరుకున్న కుటుంబానికి 2 వేలు రూపాయలు, ఒక్కరూ ఉంటే వెయ్యి రూపాయలు అందుస్తున్నామన్నారు. అదేవిందంగా లంక గ్రామాలకు వలస వచ్చిన 56 మంది మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని కలెక్టరు వివరించారు.

రాజమహేంద్రవరంలో ఆవ ప్రాంతంలో గత ఏడాది వరదలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తగా వరద నీటిని తోడేందుకు మోటార్లు సిద్ధం చేసామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, పి.రజని, డిఆర్ఓ జీ.నరసింహులు, అడిషనల్ ఎస్పీ డిఎంహెచ్ఓ డా.కే వెంకటేశ్వరరావు, డిఏవో ఎస్.మాధవరావు, డిహెచ్ఓ ఎస్ టి జి సత్య గోవిందం తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సింహం లాంటోడు....దమ్ముంటే సింగిల్గా రండి...టీడీపీ, జనసేన పార్టీలకు మంత్రి జోగి సవాల్



**అమలాపురం రూరల్, జులై 28, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సింహం లాంటోడు... ఎప్పుడు సింగిల్ గానే వస్తాడు... మీకు దమ్ముంటే సింగిల్గా రండి...సింగిల్గా పోటీ చేయండంటూ టీడీపీ, జనసేన పార్టీలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా ఇంఛార్జ్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సవాల్ విసిరారు. గుంట నక్కలు, ఊర కుక్కల్లా ఒకటైన ఏమీ చేయలేరంటూ తెలుగుదేశం, జనసేన పార్టీలపై ఫైర్ అయ్యారు. అసలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఏపీలో ఆధార్ కార్డ్ ఉందా అంటూ సెటైర్లు వేశారు. అమలాపురం క్షత్రియ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడారు. దేవాదాయ ధర్మాదాయ, సహకార సంఘాలు, మార్కెట్ యార్డుల్లో 50 శాతం అధ్యక్షత పదవుల్లో మహిళలను నియమించేందుకు చట్టం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంటూ కొనియాడారు. రాష్ట్రంలో 210 మార్కెట్ యార్డులు ఉన్నాయని, వీటిలో 50 శాతం అధ్యక్ష పదవులు మహిళల కేటాయించేందుకు చట్టం చేయడం జరిగిందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఒక్కటైనా సరే జగన్ సింగిల్గా పోటీ చేస్తారని మంత్రి జోగి తేల్చి చెప్పారు. 150 స్థానాలను వైకాపా కైవాసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు మహిళా పక్షపాతిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు వారి అభ్యున్నతికై ప్రవేశపెట్టి అందరి మన్ననలు చూరగొంటున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో లక్షా నలభై వేల మందికి ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అనంతరం ఏఎంసీ నూతన చైర్మన్ దంగేటి డోలమణి రుద్రతో పాటు పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిర్మాణానికి సహకరించాలని నూతన చైర్మన్ డోలమణి రుద్ర ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రులను కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, వక్ఫ్ బోర్డ్ జిల్లా చైర్మన్ ఎస్ కే ఖాదర్, దృశ్య కళల రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్య శైలజ ,జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వర, చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - ఓఎన్జీసీ హెచ్ఆర్ మేనేజర్ మహ్మద్ అన్వర్



**కాకినాడ సిటీ, జులై 28, (ప్రభాతవార్త):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పర్యావరణానికి హాని కలిగించొద్దని ఓఎన్జీసీ హెచ్ఆర్ మేనేజర్ మహ్మద్ అన్వర్, జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు, ఆల్ ఇండియా విమెన్ కాన్ఫరెన్స్ నాయకులు సూచించారు. కాకినాడ ఆర్టీసి బస్టాండ్లో శుక్రవారం ఓఎన్జీసీ, ఆలిండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సమతుల్యతపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఓఎన్జీసీ హెచ్ఆర్ మేనేజర్ మహమ్మద్ అన్వర్, కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సమతుల్యాన్ని కాపాడడానికి తీసుకోవలసిన పలు జాగ్రత్తలపై వక్తలు పలు సందేశాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానివేయాలని, ప్లాస్టిక్ స్థానంలో జ్యూట్ బ్యాగులు, గుడ్డ సంచులు ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా ఓఎన్జీసీ వారి ఆర్థిక సహాయంతో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ వారు సుమారు 200 జూట్ బ్యాగులను బస్ స్టేషన్ లో అందరికీ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.యు.వి మనోహర్ ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షురాలు భానుమతి, ట్రెజరర్ పద్మజవాణి, సభ్యులు విజయలక్ష్మి మీనాక్షి రత్నగిరి, ఉష అలివేణి, కామేశ్వరి, పద్మలత, కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, స్టేషన్ మేనేజర్ జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేల కూలిన తాటాకిల్లు



**అంబాజీపేట, జులై 28, (ప్రభాతవార్త):** గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని తొండవరం వెన్నపువారి కాలనీలో శుక్రవారం ఓ తాటాకిల్లు నేలమట్టమయింది. ముత్తాబత్తుల నాగేంద్రరావుకు చెందిన తాటాకిల్లు వర్షాలకు పూర్తిగా తడిచి మద్దవడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ సమయంలో నాగేంద్రరావు కుమార్తె ప్రియాంక ఇంటిలో ఉండగా ఇళ్ళు కూలుతున్నట్లు శబ్దం రావడంతో స్థానికులు సహాయంతో ప్రాణాలతో బయటపడింది. తాటాకిల్లును తహసీల్దార్ టి.మంగతాయారు, ఎంపీడీఓ కె.సత్యనారాయణలు పరిశీలించారు.

## ప్రపంచ పర్యావరణం ప్రకృతి పరిరక్షణ కోసం కృషి చేయాలి



**రావులపాలెం, జులై 28, (ప్రభాతవార్త):** ప్రపంచ పర్యావరణం ప్రకృతి పరిరక్షణ కార్యక్రమం శుక్రవారం రావులపాడులో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అమృత్ సరోవర్ చెరువు వద్ద కొబ్బరి చెట్లు నాటి పర్యావరణ, ప్రకృతి పరిరక్షణ కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీ వెంకట నాగాదేవి, జడ్పీటీసీ కుడిపూడి శ్రీనివాస్, సర్పంచ్ మట్ట సత్యదేవి, కేతరాజుపల్లి సర్పంచ్ అంబటి సుబ్బలక్ష్మి, ఎంపీడీఓ జి.రాజేంద్ర ప్రసాద్, ఏపిఓ జి.కవిత, ఎపిఎం పి.సువార్త, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## తుని పట్టణ నూతన సిఐగా రామకృష్ణ



**తుని, జులై 28, (ప్రభాతవార్త):** తుని పట్టణ నూతన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఎమ్.జి రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత పట్టణ సీఐ నాగ దుర్గారావు బదిలీపై వెళ్ళగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు సిఐ విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ బదిలీపై వచ్చి తుని పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుని పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పట్టణ సీఐ రామకృష్ణకు పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# టిడిపి పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లాలి



**ముమ్మిడివరం, జులై 28, (ప్రభాతవార్త):** టిడిపి మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం మహిళలకు ఎంతో ఆర్థిక చేయూత ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం అనాతవరంలో శుక్రవారం మహాశక్తి చైతన్య రథాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి పథకం మహిళలకు ఎంతో ఆర్థిక చేయూత నిస్తుంది అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న మహిళలకు మహాశక్తి పథకాన్ని వివరించి మహిళలను చైతన్య పర్చటమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. చైతన్య రథం ప్రారంభించిన అనంతరంలో ఇంటింటికి వెళ్లి టిడిపి పథకాలైన సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు బడికి వెళితే అంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు ఆర్టీసీ బస్సులో జిల్లాలో మహిళలకు ఎక్కడికి వెళ్లినా ఉచిత ప్రయాణం ఆడబిడ్డ నిధి నుండి 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు నిరుద్యోగ యువత 20 లక్షల మందికి ఉపాధి ప్రతి రైతుకు 20వేల ఆర్థిక సహాయం పేదలను సంపన్నులు చేసే పూర్ టు రిచ్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి పెచ్చెట్టి విజయలక్ష్మి గుత్తుల సాయి నాగిడి నాగేశ్వరరావు గొల్ల కోటి దొర బాబు చెల్లి అశోక్ పొద్దుకు నారాయణరావు తాడి నరసింహారావు మందాల గంగ సూర్యనారాయణ ధూళిపూడి బాబి అర్ధాని శ్రీనివాసరావు దాట్ల బాబు మిమ్మితి చిరంజీవి పొన్నమండ రామలక్ష్మి దాసరి జగదీశ్వరి మెండి కమల వాసంశెట్టి అమ్మాజీ బొక్కా రుక్మిణీలతో పాటు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణిపూర్ మరణహోమాన్ని నిరశించిన న్యాయవాదులు

**అమలాపురం, జులై 28, (ప్రభాతవార్త):** మణిపూర్‌లో మూడు నెలలుగా కొనసాగుతున్న మానవ హననాన్ని అమలాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు.ఈ విషయమై స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది డి.బి.లోక్ మాట్లాడుతూ మతం,కులం పేరిట జరిగే ఇటువంటి దారుణ మారణ కాండ వాంఛనీయం కాదని అన్నారు. న్యాయవాది ఎండి.అజామ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలు పునరుద్ధరించాలని కోరారు. బార్ అసోసియేషన్ అద్యక్షుడు యు.పి.లక్ష్మణరావు మాట్లాడుతూ మణిపూర్‌లో బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని,మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. కార్యదర్శి బడుగు భాస్కర్ జోగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన మతస్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్నారు. శాంతి భద్రతల బాధ్యతను కేంద్ర తీసుకున్నాక కూడా అల్లరి మూకలు చెలరేగి



పోతుండటం అనమానాలకు తావిస్తోందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కుడుపూడి త్రినాథ్, మాచిరాజు నరశింహారావు, ఎజిపి.చంద్ర శేఖర్, మట్టా వెంకటరావు, పి.రాధాకృష్ణ, జి.శ్రీదేవి, మోరం చిన్నబ్బాయి, కె.సత్యనారాయణ, నల్లా రవిప్రసాద్, ప్రకాష్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తితో రాజకీయాలు తారుమారు : మాజీమంత్రి గొల్లపల్లి



**మామిడికుదురు, జులై 28, (ప్రభాతవార్త):** మహిళా శక్తితో రాష్ట్ర రాజకీయాలు తారుమారు అవుతాయని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. మామిడికుదురు గ్రామంలోని అంబేద్కర్ సామాజిక భవనంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన రాజోలు నియోజకవర్గ స్థాయి మహాశక్తి కార్యక్రమ సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం హయాంలో మహిళలకు రక్షణ ఉండేదని నేడు మహిళలు స్వతంత్రంగా తిరిగే పరిస్థితి లేదన్నారు. అధికార ప్రభుత్వాన్ని మహిళలే కూల దోస్తారన్నారు. సమావేశం అనంతరం నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కరపత్రాలను పంచుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , మంగెన భూదేవి,పరసా సుజాత, బందెల పద్మ, కందికట్ల నిర్మలకుమారి, రాపాక అరుణ కుమారి, మట్టపర్తి లక్ష్మి, కేతా వెంకట లక్ష్మి, ఈదరాడ సర్పంచ్ చుట్టుగుల్ల లక్ష్మి, రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్, సూదా బాబ్జీ, ఈలి శ్రీనివాస్,బోనం బాబు, చుట్టుగుల్ల కిషోర్, కొండా జగదీష్, ఉండ్రు శ్రీరామారావు, వాసంశెట్టి శంకర్రావు, గంధం భాస్కరరావు, మద్దాల వెంకటేశ్వరరావు, వర్ధినేని వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత

**గోపాలపురం, జులై 28, (ప్రభాతవార్త):** ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం జగన్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. ఇందులో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అయితే ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉన్నాయేమోనని వచ్చే ఆగష్టు నెల 8వ తేదీన దేవరపల్లిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మాధవిలతతో పాటు ఇంచార్జ్ మంత్రి, ఎంపీ భరత్ తదితరులు హాజరవుతారని చెప్పారు. గోపాలపురం మండల సర్వసభ్య సమావేశం గోపాలపురంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రెండు పిహెచ్సీల నిర్మాణాలకు సీఎం జగన్ అనుమతిచ్చారని ఒక పీహెచ్సీను కొవ్వూరుపాడు సమీపంలో ఏర్పాటుకు నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా కరిచర్లగూడెం, సంజీవపురం గ్రామాల పరిధిలో ఒక విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చెయ్యాలని కరిచర్లగూడెం సర్పంచ్ అన్సర్ బాషా కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలో ఇంకా కొంత మందికి



ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందని, త్వరలోనే మంజూరు చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముందు గ్రీన్ ఆంధ్ర, గ్రీన్ ఎర్త్ కార్యక్రమంలో భాగంగా కుమ్మరకుంట ప్రాంతంలో ఎమ్మెల్యే వెంకట్రావు మొక్కలను నాటారు. ప్రతిఒక్కరు మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో అతిరాశ కార్పొరేషన చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కే.లలిత, ఎంపీడీఓ ఆర్.శ్రీదేవి, వైస్ ఎంపీపీ వంగా నారాయణమ్మ, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో హింసను నిరోధించాలి – కొత్తపేటలో నిరసన ర్యాలీ



**కొత్తపేట, జులై 28, (ప్రభాతవార్త):** మణిపూర్ రాష్ట్రంలో గిరిజన క్రైస్తవులపై గత మూడు నెలలుగా జరుగుతున్న దాడులను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కొత్తపేటలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు, విద్యార్థులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేసి ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. మణిపూర్ కుకీ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. కుకీ జాతి గిరిజన క్రైస్తవులపై అకారణంగా దాడులు చేయడం, స్త్రీలపై దాడులు చేయడం, నగ్నంగా ఊరేగించి వారిని బహిరంగంగా మానభంగాలు చేసి చంపడం, యువకులను దారుణంగా కొట్టి చంపడం వంటి చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెంటనే పార్లమెంట్ ద్వారా మణిపూర్ రాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించి, ఆదుకుంటారని ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక కన్వీనర్ మోర్త వెంకటేశ్వరరావు, నెల్లి లక్ష్మీపతి, జక్కల అరుణ్ కుమార్, పల్లి దిలీప్ కుమార్, గూడపాటి ప్రవీణ్, సాకా రాజారావు, వందే స్వామికుమార్, ఏటీఎం రాజు జివికె, వై.ఎన్.వి ప్రసాద్, డాక్టర్ బాబు, పల్లి రవి, చింతా ప్రేమనందం, బీర భరత్, బీర శ్రీను, విజయ్ అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**అల్లవరం, జులై 28, (ప్రభాతవార్త):** పరివర్ణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని జెడ్పిటిసి సభ్యులు కొనుకు గౌతమి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రపంచ పర్యావరణ ప్రకృతి పరిరక్షణలో భాగంగా అల్లవరం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల పరిషత్ అధ్యక్షుడు ఇళ్ల శేషారావు, మండల అభివృద్ధి అధికారి కృష్ణ మోహన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకొనుకు బాపూజీ, గ్రామ సర్పంచ్ బొమ్మి బాలవేణి వైస్ ఎంపీపీ వడ్డీ గంగ స్కూల్ హెచ్ఎం ఎన్ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ రాజ మోహన్ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విప్పర్తి శ్రీను బాబు మరియు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# దిడ్ల ఆశకు భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం ఇన్స్పిరేషన్ అవార్డు




**రావులపాలెం, జులై 28, (ప్రభాతవార్త):** ఊబలంక మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి దిడ్ల ఆశ భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం ఇన్స్పిరేషన్ అవార్డు 2023 ఎంపికైనట్లు తెలిపారు. సొసైటీ ద్వారా పదిహేను సంత్సరాలుగా చిన్నారులకు, దివ్యాంగులకు, అనాధలకు, ఆశ చేస్తున్నటువంటి సేవలను గుర్తించిన పిలంత్రోపిక్ సొసైటి సంస్థ సేవా విభాగం నుండి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలోని హొటల్ ఐలాపురంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, కవి, సాహితివేత్త కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమం కన్వీనర్ గారు వర్మ, సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు అభినందించారు.

# మహాశక్తితో మహిళను తీర్చిదిద్దేది తెలుగుదేశం పార్టీనే

## - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు



**కొత్తపేట, జులై 28, (ప్రభాతవార్త):** మహాశక్తి పథకం ద్వారా మహిళను శక్తిగా తీర్చదిద్దేది తెలుగుదేశం పార్టీయే అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల్లో ఒకటైన మహాశక్తి పథకం చైతన్య యాత్ర ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం కొత్తపేట మండలం వానపల్లిలో గ్రామ దేవత పల్లాలమ్మ ఆలయం వద్ద సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టెల పొయ్యితో ఆడపడుచుల కంట కన్నీరు రాకూడదనే నాడు దీపం పథకం ప్రారంభించి ప్రతీ ఇంట్లో చంద్రబాబునాయుడు వెలుగులు నింపారన్నారు. డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. మహిళలకు రిజర్వేషన్లు, పురుషులతో సమంగా ఆస్తి హక్కు కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని సత్యానందరావు అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకంలో భాగంగా ఆడబిడ్డ నిధి పేరుతో 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, తల్లికి వందనం పేరుతో కింద ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు, దీపం పేరుతో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తారన్నారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వివరాలను ఆయన వెల్లడించారు. అనంతరం తెలుగు మహిళల ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వానపల్లి గ్రామంలోని రామకృష్ణాపురం, సత్యానందపురం తదితర ప్రాంతాల్లో పార్టీ మహిళా నేతలతో కలిసి ప్రజలను కలుసుకుని పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ రైతులు వ్యసాయ సాగుకు మోటార్స్ కై వినతి



**యానాం, జులై 28, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం నియోజకవర్గ పరిధిలోని ఫ్రాన్స్ తిప్ప ప్రాంతంలోని వ్యవసాయభూముల సాగుకు మోటార్లు సరఫరా తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని కల్పించాలని కోరుతూ శుక్రవారం కనకాలపేట అగ్రికల్చరల్ ఫీల్డ్ లేబర్ సొసైటీ ప్రెసిడెంట్ దాసరి మంగ ఆధ్వర్యంలో రైతులు ఆర్ఎఒ మునిస్వామికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫ్రాన్స్ తిప్ప ప్రాంతంలో లంకభూములకు గత 48 ఏళ్లనుంచి వ్యవసాయ సాగుకు తమకు పుదుచ్చేరి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని ఇప్పటివరకు సాగుకు ఆయిల్ ఇంజిన్ మోటార్లను వినియోగించామన్నారు. అయితే సదరు మోటార్లు పూర్తిగా పాడైపోవడంతో పంట సాగునీరు కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అదేవిధంగా గుర్రపుడెక్క సైతం సాగునీటి సరఫరాకు అడ్డంకిగా మారిందన్నారు. తమకు మోటార్లు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని, భూముల చుట్టూ కంచె నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి లోవరాజు, చేటకాల వెంకటేశ్వర్లు, దడాల అప్పాయమ్మ, చెల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ నిందితుల్ని శిక్షించాలని గోకవరం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ర్యాలీ



**గోకవరం, జులై 28, (ప్రభాతవార్త):** మణుపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల కేంద్రమైన గోకవరంలో శుక్రవారం మహిళా సంఘాలు భారీ ర్యాలీ నిర్వహించారు. గోకవరం దేవిచక్ వద్ద నుండి మెయిన్ రోడ్డు మీదగా జరిగిన ప్రదర్శనలో రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ చైర్మన్ వరసాల కుమారి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేయడంతో పాటు మహిళలను నగ్నంగా మెయిన్ రోడ్డు మీదగా ప్రదర్శన జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారిని ఉరి తీయాలని మహిళలు నినాదాలు చేస్తూ గోకవరం పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల మహిళా సమైక్య మహిళలు అంగనవాడి సిబ్బంది డ్వాక్రా యానిమెట్లు ఆశా వర్కర్లు పలు మహిళా సంఘ ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# గోకవరంలో అసైన్డ్ భూములకు అర్హత కలిగిన దళిత, గిరిజనులు లేరా



**గోకవరం, జులై 28, (ప్రభాతవార్త):** పథకం ప్రకారం దళితుల్ని మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం. అసైన్డ్ చట్ట సవరణ వలన భూ కబ్జాదారులకే మేలు మండలంలో మిగిలిన సీలింగ్ భూములు ఎందుకు పంచడం లేదు తీవ్రంగా విమర్శించిన గునిపే భరత్. గత ప్రభుత్వాలు కూలి పని చేసుకుని జీవించే కటిక నిరుపేదలను రైతును చెయ్యాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అసైన్డ్ భూములు పంచి కూలివాడిని రైతుగా చేసింది. కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అసైన్డ్ చట్ట సవరణ వంకతో భూ కబ్జాదారులకు, బినామీదారులకు మేలు చేసింది. సీఎం మాటలు ఒట్టి బూటకమని దీనివలన దళితులకు కొత్తగా ఉపయోగపడేది ఏమీ లేదని భరత్ దుయ్యబట్టారు. గోకవరంలో అస్సైన్డ్ భూమికి అర్హత కలిగిన దళిత, గిరిజనులు ఒక్కరూ కూడా లేరా వీర్లంకపల్లిలో సర్వే నెంబరు : 637/2, 583/ఏ, 583/బిలో సుమారు 10 ఎకరాలు భూమిని ధనిక సామాజిక వర్గానికి మరియు స్థానికేతరులకు నిబంధనలు ఉల్లంఘించి పంచడం చూస్తూ ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వం దళిత, గిరిజనుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నట్లు ఖచ్చితంగా అర్థమవుతుంది. మండలంలో మిగిలిన అస్సైన్డ్ భూములు ఎందుకు పంచడం లేదు వైసీపీలో ఉన్న దళిత, గిరిజనుల్లారా ఇప్పుడైనా గ్రహించండి. మీరు ఎంత వెట్టి చాకిరీ చేసిన సరైన సమయంలో మనల్ని ఈ ప్రభుత్వం ఎక్కడ పెట్టాలో అక్కడే పెడుతుంది. ఇప్పుడైనా నా మీద కౌంటర్ వెతికే కంటే మీ ఆత్మ సాక్షితో నిజం గ్రహిస్తారని. పొరపాటున మళ్ళీ ఈ ప్రభుత్వం వస్తే మనకు కట్టు బానిస బ్రతుకులే తప్పు! స్వేచ్ఛ ఉండదనీ, బానిస బ్రతుకు కావాలో స్వేచ్ఛా వాయువులు కావాలో తేల్చుకోమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ కోరారు.

# మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు

(5వ పేజీ తరువాయి)

కార్యక్రమాలకు ఉపయోగపడే మారేడు తులసి జమ్మి సంపంగి మరియు ఔషధ మొక్కలను కమిషనర్‌తో పాటు రాష్ట్ర ఐఏఎస్ అధికారుల సతీమణుల సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ సతీ మణి స్వర్ణ శ్రీ విరివిగా నాటారు ఈ సందర్భంగా కమిషనర్ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ మొక్కలను విరివిగా పెం చుతూ పచ్చదనాన్ని పెంచడమే భవిష్యత్ తరాలకు అందించే మంచి ఆస్తిని పేర్కొన్నారు. మానవుడు తన జీవన మనుగడ కోసం పర్యా వరణాన్ని కాపాడే పచ్చదనాన్ని ఇచ్చే వృక్షాలను నిర్వీర్యం చేస్తున్నాడని తద్వారా మానవాళికి ఉపయోగపడే సహజ వనరులు అంతరించి పోతున్నాయన్నారు. మొక్కలు అంతరించిపోవడం ద్వారా కాలా అనుగుణంగా వాతావరణం లో మార్పులు రావడం లేదని, అంతేకాకుండా సముద్రమట్టం ఎత్తు పెరగడం హిమాలయాలు తరిగిపోవడం జీవ సంపద కనుమరుగవుతుందని తెలియజేశారు. కమిషనర్ సతీమణి మాట్లాడుతూ రాష్ట్ర ఐఏఎస్ సతీమణిల సంఘం ఆధ్వర్యంలో స్వామివారి నిత్య కైంకర్యాలకు ఉపయోగించే మారేడు మాచి సంపంగా ఒంటి మొక్కలను అవకాశం కల్పించినందుకు దేవ స్థానం అధికారులకు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కమిషనర్ సతి సమేతంగా సత్య దేవుని దర్శనార్థం అన్నవరం కొండపైకి విచ్చేశారు. వీరికి దేవస్థానం ఈవో ఎస్ ఆజాద్ మరియు చైర్మన్ ఐ వి రోహిత్‌ల ఆధ్వర్యంలో ఆలయ లాంఛనాలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం కమిషనర్‌కు వేద పండితులు వేద ఆశీస్సులు అందించారు. చైర్మన్ ఐ వి రోహిత్ కమిషనర్ దంపతులకు స్వామివారి జ్ఞాపికను ప్రసాదాన్ని అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## – ఘనంగా చెట్లు నాటే కార్యక్రమం



**పెదపూడి, జులై 28, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామం జగనన్న లేఅవుట్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెదపూడి మండల పరిషత్ అధ్యక్షురాలు కేత తులసి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి పోకల విజయభాస్కర్, సర్పంచ్ లంక మున్ని, వైయస్సార్ అనపర్తి నియోజకవర్గం పంచాయతీ విభాగం అధ్యక్షులు సబ్బేళ్ల మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు కడిమి శ్రీనివాస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి లయన్ మండ రాజారెడ్డి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటాలని పిలుపు నిచ్చారు.

# మంత్రి జోగిని జనసేన అడ్డుకునే యత్నం...అడ్డుకున్న పోలీసులు



**అమలాపురం టౌన్, జులై 28, (ప్రభాతవార్త):** మంత్రి జోగి రమేష్ పవన్ కళ్యాణ్‌ని సంభోదిస్తూ మాట్లాడిన తీరుపై జనసేన కార్యకర్తలు శుక్రవారం అమలాపురం ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యాక్రమానికి హాజరుకానున్న సందర్భంలో అమలాపురం వస్తున్న మంత్రి జోగి రమేష్‌ని అడ్డుకునేందుకు జనసేన కార్యకర్తలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ముందుగా లింగోలు పండు ఆధ్వర్యంలో గడియారం స్తంభం సెంటర్ లో జోగి రమేష్‌కు వ్యతిరేకంగా, పవన్ కళ్యాణ్ కు క్షమాపణ చెప్పాలని నినాదాలు హోరెత్తాయి, ఒక దశలో మంత్రి జోగి రమేష్ దిష్టిబొమ్మను దహనం కార్యక్రమంనకు పూనుకొనగా పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యి జనసేన కార్యకర్తలను, వీరమహిళలను అరెస్ట్ చేసి పోలిస్ స్టేషన్ తీసుకెళ్లారు. ఈ వార్త ఇతర జనసేన కార్యకర్తలకు అందటంతో పోలిస్ స్టేషన్ చేరుకుని జనసేన నాయకులను, వీర మహిళలను అక్రమంగా అరెస్టు చేశారని, వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి శెట్టిబత్తుల రాజబాబు తో నాయకులను, వీరమహిళలను, అరెస్టు చేసి కాట్రేనికొన పోలిస్ స్టేషన్ తరలించారు. ఇదిలా ఉండగా జనసేన నేతలు పితాని బాలకృష్ణ, బండారు శ్రీనివాస్, విషయం తెలుసుకుని, రాజోలు తదితర మండాలాలు నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు అమలాపురం పోలిస్ స్టేషన్‌కి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.

# మడుపల్లిలో దారుణం...వరద నీటిలోనే సిసి రోడ్డు నిర్మాణం

## చోద్యం చూస్తున్న ఇంజనీరింగ్ అధికారులు



**అయినవిల్లి, జులై 28, (ప్రభాతవార్త):** అంతా మనవారే కదా... అందులోనూ అధికార పార్టీకి చెందిన వారమే కదా... అందునా ఓపక్క జోరు వాన...మరో పక్క గోదావరి ఉగ్రరూపం... ఇక్కడికి ఎవరొస్తారులే అనుకున్నారో ఏమో.. ఇంకేముంది...పనులు ఎలా చేస్తే ఏంటి... అడిగేవారు లేరుకున్నారు ఆ బడా కాంట్రాక్టర్..బరి తెగించి మరీ వదర నీటిలోనే సిసి రోడ్డు నిర్మాణం చేపట్టిన దారుణం అయినవిల్లి మండలంలోని మడుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మడుపల్లి గ్రామంలో పుష్కర ఘాట్‌కు వెళ్ళే దారిలో జిల్లా పరిషత్ నుంచి రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఓ కాంట్రాక్టర్ ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి కావాల్సిన ముడి సరుకును గత 20 రోజుల క్రితమే సిద్ధంగా ఉంచినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుంచి కాలయాపన చేసిన ఆ బడా కాంట్రాక్టర్ గత రెండు రోజులుగా సిసి రోడ్డు నిర్మాణానికి పూనుకున్నారు. కాగా బుధవారం జోరు వానలోను, గురువారం ఓ పక్క గోదావరి ఆ రోడ్డు నిర్మాణం పైకి ఉధృతంగా ప్రవహిస్తున్నా పనులు మాత్రం ఆగలేదు. వరద వస్తుంటే నదీపాయ చెంతనే నిర్మాణం చేపట్టడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ రోడ్డు నిర్మాణం గోదావరి ఉధృతికి ఉంటే చాలనుకున్నారో లేక పది కాలాల పాటు ఉండాలనుకున్నారో తెలీదు గానీ ప్రస్తుతం జరుగుతున్న పనులు చూస్తే పంచాయతీ రాజ్ అధికారులకి ఏమాత్రం పట్టినట్లు కనిపించడం లేదు. ఇంత జరుగుతున్నా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారా.. లేదా..? చోద్యం చూస్తున్నారా అనేదీ ప్రశ్నార్ధకంగానే ఉంది. ప్రధాన రహదారికి కూత వేటు దూరంలో ఈ పరిస్థితి వస్తే మారుమూల ప్రాంతాల్లో ఇంకెలా ఉంటాయనే ఆందోళన తప్పడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేనందున కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వరదల్లో కూడా నిర్మాణం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు మేల్కొని సిసి రోడ్డు నిర్మాణం పటిష్టంగా నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇకపై ప్రతి నెల 3వ శుక్రవారం ఉద్యోగుల కోసం స్పందన : జేసీ తేజ్ భరత్

(5వ పేజీ తరువాయి)

అర్జీలను స్వీకరించామన్నారు. ప్రతి నెలా 3వ శుక్రవారం ఉద్యోగుల స్పందన నిర్వహిస్తామని తేజ్ భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అర్జీలు అందచేసిన ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగిందన్నారు.

**వచ్చిన కొన్ని అర్జీలు :-**

గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం తరపున కె.సూర్యనారాయణ తదితరులు జి వో 154 ప్రకారం సర్వీస్ క్రమబద్ధికరణ చెయ్యాలని, సీనియర్ సహాయకులుగా పదోన్నతులు, 6, 12 సం.ములు పూర్తి చేసి సర్వే ఎగ్జామ్స్ పాస్ కానీ వారికి సర్వీసు క్రమబద్దీకరణ, ప్రొబేషనరీ డిక్లేర్, ఇంక్రికెంట్లు తదితర అంశాలపై అర్జి అందచేశారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టేంట్‌గా పని చేస్తున్న ఏ.కృష్ణకుమారి డిప్యూటేషన్ కొరకు అర్జీ సమర్పించారు. రెవెన్యూ డిపార్టుమెంట్ కలెక్టరేట్ లో ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తున్న కె.ఆనంద్ కాకినాడ కలక్టరేట్ కు బదలీ కొరకు ధరఖాస్తు చేసుకున్నారు. విశ్రాంతి ఉద్యోగి వెల్ల సత్యనారాయణ, తమ అర్జీలో తాను బిక్కవోలు మండలం కొంకుదురులో పనిచేసి పదవీ విరమణ చేయడం జరిగిందని, నాకు రావలసిన గ్రాడ్యుటీ, మెడికల్ రియంబర్సుమెంట్ రాలేదని ఇప్పించవలసిందిగా ఆర్జీలో కోరారు. రాజమండ్రి శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకస్వాములకు, సీనియర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లుకు, అటెండర్లు, స్వీపర్లకు ప్రభుత్వ జీతములు కల్పించడంతో పాటు వారు పదవీ విరమణ చేసిన తదుపరి పెన్షన్ ఇప్పించాలని ఎండోమెంట్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న యం.పీ సుభాకర్ అర్జీలో కోరారు. విద్యా శాఖ, దేవాదాయ శాఖ, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు చెందిన ఉద్యోగులు అర్జీలు ఇవ్వడం జరిగింది.

# రాజాకు ఎటువంటి ప్రమేయం లేదు : ఏఎంసీ చైర్మన్ నక్కా



**కోరుకొండ, జులై 28, (ప్రభాతవార్త):** కోరుకొండ మండలం బూరుపూడి సమీపంలో ఉన్న ఆవభూముల విషయంలో రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు ఎటువంటి ప్రమేయం లేదని రాజానగరం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నక్కా రాంబాబు, కోరుకొండ మండల కన్వీనర్ అడపా కనకరాజులు అన్నారు. గాడాల సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆవ భూముల్లోఇళ్ల నిర్మాణాలు చేసి ఇచ్చిన తర్వాత ముంపుకు గురైతే అప్పుడు మాట్లాడాలి తప్పా జనసేన పార్టీ ఎప్పుడు గొడవలు రేకెత్తించే విధంగా ప్రయత్నాలు చేస్తారని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో జక్కంపూడి రాజాఎంత అభివృద్ధి పరిచాడో చూపిస్తామని, మీరేమి చేశారని చూపించగలరని ఇల్లు కడతాం కట్టి చూపిస్తాం లేదంటే దానికి ప్రత్యమ్న్యాయంగా వేరే స్థలాలు చూపెడతామని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలన్నప్పుడు 2014 నుండి ఎందుకు సేవ చేయలేదని ఎద్దేవా చేశారు. ఎప్పుడూవైసీపీవెళ్ళిపోతుందని అంటున్నావు కానీ 2024 ఎన్నికల్లో మీరా మేము అన్నది తేలిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో మీరు గాని గెలిచిన పక్షాన మేమంతా రాజకీయ సన్యాసం తీసుకుంటామని ఛాలెంజ్ విసిరారు. మండల కన్వీనర్ అడపా కనకరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ ఉనికి చాటుకోవడం కోసమే ఈ బురద ప్రయత్నాలన్నీ మా నాయకుడి పై వేస్తున్నారని, మా నాయకుడిని విమర్శించే స్థాయి వారికి లేదని 2021 సంవత్సరంలో భూములకు సంబంధించిన విషయం మొదట బయట పెట్టింది మా నాయకుడేనని అన్నారు. కోర్టుకెక్కిన ఈ ఆవ భూమి పై సరైన ఆధారాలు చూపని కారణంగా కోర్టు కోర్టు వేసిందని అయినా 500 ఎకరాలు ఒకే ప్రాంతంలో ఉండి 35 లక్షలు చొప్పున ఇప్పిస్తే ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని దానిని మీరు ఇప్పించగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు కడియాల పాపారావు, కో కన్వీనర్ గణేశుల పోసియ్య, జయకర్, గాడాల సొసైటీ చైర్పర్సన్ ఈలి మూర్తి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : మంత్రి జోగి రమేష్

**అయినవిల్లి, జులై 28, (ప్రభాతవార్త):** వరద ముంపు ప్రాంతంలో బాధితులను వైఎస్ఆర్ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని గృహ నిర్మాణ సంస్థ మంత్రి జోగి రమేష్ తెలిపారు. గోదావరి వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో ముంపు గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రవాణా సదుపాయాలు కొరకు పడవలు ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మంత్రి జోగి రమేష్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శుక్రవారం ఆయన అయినవిల్లి లంక , వీరవెల్లిపాలెం గ్రామాలలోని ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఇన్చార్జి మంత్రివర్యులు, రవాణా శాఖ మంత్రి పి విశ్వరూప్, స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబులతో కలసి భారీ వర్షాల వల్ల ముంపుకు గురైన రహదారులను పర్యటించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడుతూ ముంపు బాధితులకు పూర్తిస్థాయిలో ఆహారం, వసతి, మంచి నీళ్ళు, పిల్లలకు పాలు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మంత్రివర్యులు విశ్వరూప్ స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు సూచనల మేరకు వరద పరిస్థితిని సమీక్షించడానికి కోనసీమ జిల్లాకు రావడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ముంపు బాధితులకు ప్రభుత్వ యంత్రాంగం కల్పించిన పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందాలని బాధితులకు సూచించారు. విపత్తు ఉన్నప్పుడే ఏదైనా ఇబ్బంది ఉన్నప్పుడు అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులుగానీ క్షేత్రస్థాయిలోకి క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత మాపై ఉందని తెలిపారు. ఇంతకుముందు గత సంవత్సరంలో ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ క్షేత్రస్థాయిలో ఉండి అందరిని కూడా కంటికి రెప్పల ఏవిధంగైతే చూసుకున్నామో, దేవుని దయవల్ల ఆ పరిస్థితులు రావని స్పష్టం చేశారు. వైయస్సార్ ప్రభుత్వానికి దేవుని దయ ఉందని అన్నారు. ప్రజలంతా సురక్షతంగా ఉంటారని తెలిపారు. ఒకవేళ ఏదైనా చిన్న ఇబ్బంది కలిగినట్లయితే వారిని కంటికి రెప్పలా



చూసుకుంటామని తెలిపారు. కాజ్వే ప్రతిపాదనపై స్థానిక ఎమ్మెల్యే చిట్టిబాబు ఎప్పుటికప్పుడు సమీక్ష చేస్తున్నారని తెలిపారు. వైయస్సార్ ప్రభుత్వంలోనే కాజ్వే నిర్మాణాన్ని నిర్మించి తీరుతామని హామీ ఇచ్చారు. నిర్మించేది మేమే.. జగనన్న ప్రభుత్వంలోనే నిర్మాణం చేపడతాం అన్నారు. కోటిపల్లి – ముక్తేశ్వరం రేవుపై వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్ ఆమోదం తెలిపారని మంత్రి విశ్వరూపం తెలిపారు. కాకినాడ నుంచి అమలాపురంకి మధ్యలో కోటిపల్లి వంతెన ప్రాముఖ్యత కాబట్టి అయినవిల్లి లంక వద్ద కాజ్వే నిర్మాణం కూడా పూర్తవుతుందని తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అయినవిల్లి లంక ఎదురుబిడియం కాజ్ వేపై వరద నీరు ప్రవహించడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని స్థానికులు రవాణా మంత్రి పినిపే విశ్వరూప్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే తగిన ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి వరద నీరు ప్రవహించే దారిని మళ్లించే లాగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, దాసరి వీరాస్వామి, బొంతు రాజేం ద్రప్రసాద్, బయ్యా చినబాబు,వార లక్ష్మీనరసింహరామ్, గుమ్మడి ప్రసాద్, కుమ్మరి రమణ, కొత్తపేట ఆర్డీవో ముక్కంటి మండల స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పర్ కౌశిక్ పొంగుతోంది... పొలాల్లోకి వరద నీరు చేరుతోంది



**అమలాపురం రూరల్, జులై 28, (ప్రభాతవార్త):** గోదావరి ఉగ్ర రూపం దాల్చడంతో అమలాపురం రూరల్ మండలం మీదుగా సాగిన అప్పర్ కౌశిక్ డ్రైన్ పొంగుతోంది. దాంతో ఏటి గట్ల పైనుండి వరద నీరు పొర్లి పొలాల్లోకి చేరుతుంది. వరదల సమయంలో ప్రతీ సంవత్సరం ముంపునకు గురయ్యే బండారు లంక, ఇందుపల్లి, సాకుర్రు, గున్నేపల్లి అగ్రహారం, ఈదరపల్లి, నల్లమిల్లి గ్రామాల్లోకి వరద నీరు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బండారులంకలోని వల్లూరి వారి కాలనీ, ఇందుపల్లిలోని గరువు ప్రాంతాలు పూర్తిగా ముంపు బారిన పడతాయి. వరద నీరు ఇళ్లల్లోకి పూర్తిగా చేరిపోతుంది. ఇప్పుడు కూడా అవే పరిస్థితిలో కనిపిస్తున్నాయి. అధికారులకు ముందు చూపు లేకపోవడంతో ప్రతీ సంవత్సరం ఈ గ్రామాలు వరద ముంపునకు గురవుతున్నాయని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ఇందుపల్లి ఏవన్ కన్వెన్షన్ హాల్ వద్ద గల డ్రైన్ సమస్యకు పరిష్కారం చూపిస్తే ఈ గ్రామాలు వరదల సమయంలో గట్టెక్కేవి. కానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని అటు అధికారులు గాని సరైన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు వరద ముంపులో చిక్కుకుంటున్నారు. ఓటు బ్యాంకు కోసం ప్రజాప్రతినిధులు, సాయం పంపిణీ చేసేందుకు అధికారులు చేస్తున్న చదరంగంలో బండారులంక, ఇందుపల్లి, సాకూర్రు, గున్నేపల్లి అగ్రహారం, ఈదరపల్లి గ్రామాల ప్రజలు వరద ముంపులో నలిగి పోతున్నారు.

# ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు

**- అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు**

**- రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణ**



**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 28, (ప్రభాతవార్త):** ఎవరూ ఎక్కడకూ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రజలకు తమ గ్రామ,వార్డు సచివాలయం పరిధిలో ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని.. ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం, శలపాక గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రేషన్ కార్డులు, కుల, ఆదాయ, సీసీఆర్‌సీ కార్డులు తదితరాలకు సంబంధించి 1,003 మందికి సర్టిఫికెట్లు, పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కులం, మతం, వర్గం, పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హత ఒక్కటే ప్రాతిపదికగా, అత్యంత పారదర్శకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని.. ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలు, సేవలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయం పరిధిలో ఇంటింటా సర్వే చేసి తీసుకున్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించి జగనన్న సురక్ష శిబిరంలో కుల, ఆదాయ తదితర సర్టిఫికెట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, సీసీఆర్‌సీ కార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 99 శాతానికి పైగా లబ్ధిదారులకు పథకాలు సంతృప్తికర స్థాయిలో అందించడం జరిగిందని.. ఇంకా ఎవరైనా అర్హత ఉండి, పథకాలు అందకపోతే వారిని కూడా గుర్తించి, పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ.. గ్రామ ప్రజలకు వై.ఎస్.ఆర్.చేయూత, వై.ఎస్.ఆర్.ఆసరా, వై.ఎస్.ఆర్.కాపునేస్తం, జగనన్న అమ్మ ఒడి తదితర పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ వి.సుబ్బారావు, ఎంపీపీ ఎం.భారతి మురళి, ఎంపీటీసీ రమేష్, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపీడీవో రత్నరాజు, సర్పంచ్ పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# మా ఘోర పరాజయానికి కారణం అదే : షై హోప్



**బ్రిడ్జ్‌టౌన్:** పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఓపికగా బ్యాటింగ్ చేయకపోవడమే టీమిండియాతో తొలి వన్డేలో తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ షైహోప్ అన్నాడు. ఈ దారుణ ఓటమిపై మాట్లాడటానికి మాటలు రావడం లేదన్నాడు.

నిన్న జరిగిన తొలి వన్డేలో టీమిండియా 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ఆధిక్యంలో నిలిచింది. భారత స్పిన్నర్లు రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్ ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్ప కూలింది. విండీస్ బ్యాటర్లలో షై హోప్ మినహా అంతా విఫలమయ్యారు. భారత స్పిన్నర్లకు తోడుగా హార్దిక్ పాండ్యా, ముకేష్‌కుమర్, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్య చేధనకు దిగిన భారత్ 22.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 118 పరుగులుచేసి గెలుపొందింది. ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో రాణించాడు. స్వల్ప లక్ష్యం కావడంతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసింది.

ఈ ఘోర పరాజయంపై మ్యాచ్ అనంతరం స్పందించిన షై హోప్ ప్రపంచకప్ క్వాలిఫయర్స్ ప్రదర్శననే మళ్లీ పునరావృతం చేస్తూ చిత్తుగా ఓడిపోవడం తీవ్ర అసహనానికి గురి చేసిందన్నాడు.

ఈ ఓటమిపై ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. అసలు మాటలు రావడం లేదు. విజయం కోసం మేం ఆడలేదనేది వాస్తవం. ఇలాంటి పిచ్‌లపై పరుగులు చేయాలంటే కాస్త ఓపికగా ఆడాలి. కానీ మా బ్యాటింగ్‌లో అదే లోపించింది. ఉరుకులాట కొంపముంచింది. సీల్స్ అత్యుత్తమ పేసర్. తప్పకుండా భవిష్యత్తులో వెస్టిండీస్ క్రికెట్‌కు అతను ఆయుధంగా మారతాడు.

ఇక భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఈ తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని రెండో వన్డేల్లోనైనా కనీస పోటీనిచ్చే ప్రయత్నం చేస్తాం అని షైహోప్ చెప్పుకొచ్చాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే శనివారం జరగనుంది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లోను పేలవ ప్రదర్శన కనబరిచిన వెస్టిండీస్ తొలిసారి వన్డే ప్రపంచకప్ అర్హత సాధించలేకపోయింది.



# మూడు ఓవర్లలో 4 వికెట్లు

## జడేజా, కుల్‌దీప్ ద్వయం అరుదైన ఘనత

**న్యూఢిల్లీ:** వెస్లిండీస్‌తో తొలి వన్డేలో భారత్ భారీ విజయానికి కుల్‌జా ద్వయం అదిరిపోయే బౌలింగ్ ఓ కారణం. ఇద్దరూ కలిపి ఏడు వికెట్లు తీసి వన్డే సిరీస్ శుభారంభానికి కారణమయ్యారు. ఈ మ్యాచ్ తర్వాత కుల్‌దీప్, జడేజాల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. దానికి సంబంధించిన వీడియోను బిసిసిఐ షేర్ చేసింది. బంతి అందుకోగానే మూడు ఓవర్లు ముగించేలోపే నాలుగు వికెట్లు తీశావ్ ఏంటి సంగతి? అంటూ జడేజా ప్రశ్నలు వేశాడు. దానికి కుల్‌దీప్ గూగ్లీలాంటి సమాధానాలు కూడా ఇచ్చాడు. నా కంటే ముందు బౌలింగ్ చేసిన ఫాస్ట్ బౌలర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ముకేశ్‌కు తొలి మ్యాచ్ అయినా కూడా చక్కగా బౌలింగ్ చేశారు. ఇక నీ బౌలింగ్‌లో వరుస వికెట్లు తీశావు. నేను కూడా వికెట్లు తీయాలనే బౌలింగ్ చేశాను. అదృష్టం కొద్దీ మూడు ఓవర్లలోనే నాలుగు వికెట్లు పడ్డాయి. ఒక టీమ్‌కు బౌలింగ్ బృందం ఇలా ఉంటేనే బాగుంటుంది అని కుల్‌దీప్ తన వికెట్ల వేట వెనుక ఆలోచన చెప్పాడు. వెస్టిండీస్‌ను తక్కువ పరుగులకే ఆలౌట్ చేయాలనే ఉద్దేశంతోనే బౌలింగ్ చేశా. రెండో ఇన్నింగ్స్‌లో బంతి ఈ విధంగా బౌన్స్ అయితే పరుగులు చేయడం కష్టం అనిపించింది అని జడేజా తన ఆలోచనలను వివరించాడు. విరాట్ కోహ్లి అద్భుతమైన క్యాచ్ పట్టాడని, ఏ బౌలర్‌కైనా తన బౌలింగ్‌లో అలాంటి క్యాచ్ పడితే ఎంతో ఆనందంగా ఉంటుంది.

ఫీల్డర్ల నుంచి ఇలాంటి మద్దతు వస్తే ఖచ్చితంగా బౌలర్లు మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేస్తారు అని కోహ్లి క్యాచ్ గురించి జడేజా చెప్పాడు. ఆఖరిగా నీతో కలిసి వికెట్లు తీయడం చాలా ఆనందంగా ఉంది. మనిద్దరం కలిసి వికెట్లు పడగొడుతూనే ఉందాం అంటూ కుల్‌దీప్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. కుల్‌చా గురించి ఇన్నాళ్లు అందరూ మాట్లాడుకున్నారు. ఇప్పుడు ఈ మ్యాచ్‌తో కుల్‌దీప్, జడేజాను కలిపి కుల్‌జా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం



**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ సంస్థ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జులై 28నుంచి 30వరకు జరిగే పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కలో నిర్వహిస్తున్న ఈపోటీలను సదరన్ రీజియన్ 1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం ఒక చెస్ గేమ్ లాంటిదని ..ఎటువంటి కదలిక, ఆలోచన ఎక్కడికి దారితీస్తుందో తెలియదన్నారు. ఈసందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులను, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఛీఫ్ జనరల్ మేనేజర్ (అసెట్‌మెంట్) అలోక్‌కుమార్ శర్మ, ఛీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్టు) సంజయ్ కుమార్‌గుప్త, ఛీఫ్ జనరల్ మేనేజర్ (మానవ వనరులు ) పికె హరినారాయణన్‌లతోపాటు టోర్నమెంట్ ఛీఫ్ అర్బిట్రైటర్ ఆర్.చంద్రమౌళి రాష్ట్ర చెస్ అసోసియేషన్ పాల్గొన్నారు.కాగా ఈటోర్నమెంట్‌లో పురుషులు, మహిళలతో కూడిన పవర్‌గ్రిడ్‌లోని అన్ని ప్రాంతాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. 18జట్లు (11పురుషుల -4ఆటగాళ్లు, 7మహిళ జట్లు-ఇద్దరు ఆటగాళ్లు ) మొత్తం పురుషుల-మహిళల విభాగాల్లో వ్యక్తిగత మరియు జట్టు టైటిల్ కోసం పోరాడుతున్నారు. ఈమ్యాచ్‌లన్నింటిని హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ సమన్వయం చేస్తుంది.

# అబ్బెబ్బే నాకు అలాంటి బలహీనత లేదు

## బుకాయిస్తున్న బాబర్!

**కొలంబియా:** శ్రీలంకపై పాకిస్థాన్ టెస్టుసిరీస్ నెగ్గింది. యేడాదిగా టెస్టు విజయం లేని పాక్‌కు ఇది శుభవార్తే. అయితే ఆ టీం కెప్టెన్, స్టార్ ప్లేయర్ బాబర్ ఆజమ్ మాత్రం ఈ సిరీస్‌లో తేలిపోయాడు. ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియను బాబర్ ఏ మాత్రం ఎదుర్కోలేకపోయాడు. ఈ సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసిన బాబర్ కేవలం 25.33 సగటుతో 76 పరుగులే చేశాడు. ఈ మూడు సార్లు ప్రభాత్ బౌలింగ్‌లోనే బాబర్ అవుటయ్యాడు. దీంతో ప్రభాత్‌ను బాబర్ ఎదుర్కోలేడని విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని బాబర్ తేల్చి చెప్పాడు. గతేడాది నుంచి ఇప్పటివరకు ప్రభాత్ బౌలింగ్‌లో బాబర్ ఏకంగా ఆరుసార్లు అవుటయ్యాడు. దీంతో బాబర్ బలహీనతను ప్రభాత్ పట్టేశాడని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలు ఏ మాత్రం కరెక్ట్ కాదని బాబర్ అన్నాడు. ఒక మ్యాచ్‌లో ప్రభాత్ ఏకంగా 50 ఓవర్లు వేస్తే ఏదో ఒక టైంలో నేను పొరపాటు చేయడం సహజమే అని చెప్పాడు. తను శ్రీలంక బెస్ట్ బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్‌లో నేను చాలాసార్లు అవుటవడం నిజమే. అయితే దీనిపై నేను కూడా బాగా వర్క్ చేశా. చివరి ఇన్నింగ్స్‌లో పరుగులు కూడా చేశా అని బాబర్ అన్నాడు. అలాగే కేవలం తను మాత్రమే ప్రభాత్ బౌలింగ్‌లో కొంత తడబడ్డానని, మిగతా పాక్ బ్యాటర్లు మాత్రం చెలరేగారని గుర్తుచేశాడు. నేనొక్కడినే ప్రభాత్ బౌలింగ్‌లో అవుటయ్యా. కానీ మా బ్యాటర్లు అతన్ని చక్కగా ఎదుర్కోవడమే కాదు. బాగా డామినేట్ చేశారు కూడా. ఇది ఒక కెప్టెన్‌గా మంచి పాజిటివ్ విషయమే అని నవ్వేశాడు.

**వాణిజ్యం**

# చైనా కంపెనీ హాయర్ ఆఫీసుల్లో ఐటి సోదాలు!



**చైనా, జులై 28:** ఇటీవలి కాలంలో అనేక చైనా సంస్థలపై భారతదేశంలో ఆదాయపు పన్ను అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొన్నింటిలో పన్ను అవకతవకలను వారు గుర్తించారు. చైనాకు చెందిన గృహోపకరణాల తయారీ సంస్థ హాయర్ కార్యాయాలపై ఆదాయపు పన్ను శాఖ శుక్రవారం దాడులు నిర్వహించింది. ప్రధానంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, పుణెతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో కంపెనీకి చెందిన ప్రాంగ ణాల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కంపెనీ పెద్దఎత్తున పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు అనుమానాల నేపథ్యంలో దాడులు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఆదాయపు పన్ను శాఖ నిబం ధనలకు అను గుణం గా కంపెనీ ఆర్థిక రికార్డులు, లావాదేవీలు కొనసాగుతున్నాయా లేదా దానిపై పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబై, పుణె రెండు ప్రాంతాల్లోనూ ఏకకాలం లో సోదాలు ప్రారంభమయ్యాయి. ఇవి ఇతర ప్రాంగణాల్లో కూడా ప్రస్తు తం కొనసాగుతున్నాయి. ఈ దాడులపై ఇప్పటి వరకు కంపెనీ అధికారికం గా ఎలాంటి ప్రకటన చేయలేదు. గృహోపకరణాల మార్కెట్లో దేశంలో మంచి గుర్తింపును పొందిన హాయర్ ఇండియా చైనాకు చెందిన సంస్థ. ఇది ప్రపంచ వ్యాప్తంగా 14 యేళ్లుగా నంబర్‌వన్ బ్రాండ్‌గా కొనసాగుతోం ది. ఈ క్రమంలో దేశంలో హాయర్ ఇండియా కోల్ట్ చైన్ సొల్యూషన్స్, మెడికల్ ఫ్రీజర్స్, కమర్షియల్ ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ విభాగాలను కూడా పరిశీలిస్తోంది. అలాగే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ పై కూడా భారీగా పెట్టుబడిపెడుతోంది. ఇక్కడి అవసరాలకు అనుగు ణంగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నట్లు కంపెనీ ఏప్రిల్‌లో ప్రకటిం చిన విషయం విదితమే.

# రతన్‌టాటాకు 'ఉద్యోగ రత్న' అవార్డు



**ముంబై, జులై 28:** టాటా గ్రూపు అధినేత రతన్ టాటా దేశానికి అంది స్తున్న సేవల గురించి ప్రత్యే కంగా చెప్పా ల్సి న పనిలేదు. వివిధ కంపెనీలు నెలకొల్పి, లక్ష లాది మందికి ఉపాధి కల్పిస్తు న్నారు. ఆ సంస్థలు ఇండియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశ, విదేశాల్లో పలు అవార్డులు, రివార్డులు ఆయనకు దాసోహం అయ్యా యి. తాజాగా మరో అవార్డు ఆయన ఖాతాలో చేరింది. 'మహారాష్ట్ర భూషణ్' తరహాలో 'ఉద్యోగ రత్న' పేరిట మరో ప్రఖ్యాత అవార్డును ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు తొలి అవార్డును ఇస్తున్నట్లు వెల్లడించింది. పరిశ్రమల విభాగంలో దీనిని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. అయితే రతన్ టాటాకు తొలి అవర్డు ఇవ్వాలన్న నిర్ణయంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాహిత్యం, కళలు, సైన్స్ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహారాష్ట్ర భూషణ్ అవార్డును ప్రభుత్వం అందచేస్తోం ది. ఇదేక్రమంలో ఈ యేడాది నుంచి ఉద్యోగరత్నను కూడా ఇవ్వను న్నారు. ఏదేమైనా మొదటి అవార్డును సరైన లెజెండ్‌కు ఇవ్వడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో టాటా గ్రూప్ ఒకటి. అంచెలంచెలుగా దానిని అభివృద్ధి చేస్తూ, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో రతన్ టాటా ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పటికీ గ్రూప్ గౌరవ చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఎంతో సింపుల్ జీవన విధానంలో పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.

# ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా లాభం రూ.93 కోట్లు

**ముంబై, జులై 28:** ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరం ఫలితాలను విడుదల చేసింది. ఫలితాల తర్వాత కంపెనీ షేర్లలో భారీ ర్యాలీకి కారణమైంది. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నికర ఆదాయం యేడాది ప్రాతిపదికన 36 శాతం పెరగడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఇంట్రాడేలో స్టాక్ గరిష్టంగా రూ.689.15 మార్కును తాకింది. దీంతో కంపెనీపై బెట్టింగ్ పెట్టే ఇన్వెస్టర్ల సంఖ్య భారీగా పెరుగుతోంది. కంపెనీ త్రైమాసిక పనితీరు ఆదాయం 19 శాతం పెరిగి రూ.644 కోట్లకు చేరుకున్నట్లు కంపెనీ ప్రకటిం చింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా ఆదాయం కేవలం రూ.540 కోట్లుగా ఉంది. అలాగే ఈ యేడాది జూన్ త్రైమాసి కం నికర లాభం రూ.93 కోట్లు కాగా, గత యేడాది ఇదే కాలంలో నికర లాభాలు 69 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కొత్త డీల్స్ కుదుర్చుకోవడం ఆదాయాల పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ ఈ కంపెనీ షేర్లలో ఆరు నెలల కిందట పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు దాదాపు 58 శాతం రాబడిని పొందేవారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.